A-ccc-311

Vol. VII

Book-1

26th March, 1984.

(Monday)

6 Chaitra, 1906 S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

	Pages
Oral Answers to Questions	.. 1
Short Notice Questions and Answers	 33
Written Answers to Questions	 43
Business of the House	 52
Matter under Rule 329 –	 53
Re : Installation of Open Heart Surgery at Osmania General Hospital	
Callaing Attention Matter –	
Re : Damage of Second Crop in East, West and Godavari, Krishna and Guntur District due to Brown Hopper Pest (Domakatu)	
Papers Laid On The Table	 62
Paper Placed On The Table	 64
Annual Financial Statement (Budget) for 1984-85	 64
Demands for Grants.	
Police Administration	
Jails Administration	
Stationery and Printing Department	
Fire Services	
Treasury and Accounts Adminstration	
Pensions	
Loans to Government Servants and other Miscellaneous Loans	
Administration of Justice.	

Printed by The Director of Printing, Government of Andhra Pradesh, Hyderabad at Sri Venkateswara Printing Press on behalf of M/s. The Nellore ...

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker	:	Sri T. Satyanarayana
Deputy Speaker	:	Sri A. Bheem Reddy.
Penel of Chairman	:	1. Sri D Narayana Swamy. 2. Sri E. Vasudeva Rao. 3. Sri M. M. J. Thomas Chowdary 4. Kumari K. Prasuna 5. Sri Mandali Venkata Krishna Rao 6. Sri P. Ramachandra Reddy
Secretary	:	Sri E. Sadasiva Reddy
Deputy Speaker	:	Sri M. Viswanadham Sri C. Venkatesan
Assistant Secretary	:	1. Sri N. Pattabhi Rama Rao 2. Sri P. Satyanarayana Sastry 3. Sri P.V.K.L.N.V. Raghava Sarma 4. Sri K. V. N. Appa Rao 5. Sri V. V. Subrahmanyam 6. Sri V. V. Bhaskara Rao
Chief Reporter	:	Smt. M. V. S. Jayalakshmi

శ్రీ కల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- మూడు రోజులు సెలవులు రావడం వల్ల, వాళ్ళు ఊరికి వెళ్ళి తిరిగి రావడంలో [illegible] అయింది. అందుకని మిమ్మల్ని రెవెన్యూ మినిస్టరుగారి దగ్గరకి పంపించి [illegible] చెప్పించండి.

మిస్టరు డిప్యూటీ స్పీకర్ :- అటువంటి పరిస్థితి ఉంది. ఎందుకంటే ఇన్సూరెన్సు కోసం వెయిట్ చేయవలసి ఉంటుంది.

(ఇప్పుడే వ్యవసాయశాఖ మంత్రిగారు సభలో వ్యాఖ్యానించినారు కదండీ వీరి ప్రశ్న తీసుకుంటున్నాను).

INTRODUCTION OF CROP INSURANCE SCHEME IN THE STATE

243—

*3937- Q. Sarvasri Vasantha Nageswara Rao (Nandigama), N Raghava Reddy (Khammam), M. Rama Krishna Rao (Bhadrachalam), M. Omkar, M Yerraiah Reddy, Smt. M. Swarajyam (Thungathurthi), and Sri Koneru Nageswara Rao (Kothagudem) Will the Minister for Agriculture and Co-operation be pleased to State :

(a) whether it is a fact that Crop Insurance scheme is being introduced in the State ;

(b) if so, the steps taken by the Government : and ;

(c) the steps proposed to be taken to pay compensation to those whose crops get damaged on account of natural calamities ?

వ్యవసాయ, సహకార శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి)

ఎ. 1971 ఖరీపు పంటకాలం నుండి రాష్ట్రంలో యీ పథకం అమలులో ఉంది.

బి. ఈ క్రింది చర్యలు తీసుకోవడం జరిగింది.

1. భారతీయ సాధారణ బీమా సంస్థ సహకారంతో పంటల బీమా పథకం 1981 ఖరీపు కాలం నుండి ప్రవేశపెట్టడం జరిగింది. 25 తాలూకాలలోని వరి పంటకు 10 తాలూకాలలోని జొన్న పంటకు, 5 తాలూకాలలోని వేరుశెనగ పంటకు యీ పథకం వర్తించింది.

2. ఈ పథకం అమలు విషయంలో జరుగుతున్న పురోగతిని సమీక్షించేందుకు ఒక రాష్ట్ర స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయడమయింది.

3. 1981-82 రబీ పంటకాలంలో రూ. 20.00 లక్షల మొత్తం పాలసీలో నుండి రాష్ట్ర ప్రభుత్వం రూ. 10.00 లక్షలు మంజూరు చేసింది.

4. 1983 ఖరీఫు పంట కాలంలో 107 తాలూకాలోని పది పంటకు, 28 తాలూకాలోని కొన్ని పంటను, 33 తాలూకాలోని వేసిశనగ పంటకు ఎకరానికి 180 రూపాయలు మొత్తంలో ఒకవిస్తృత కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. 1983-84 రబీ పంట కాలంలో 37 తాలూకాలోని పది పంటను. 4 తాలూకాలోని కొన్ని పంటను 12 తాలూకాలోని వేసిశనగ పంటను 45 లక్షల 75 వేల రూపాయలు పాంసీ మొత్తానికి భీమా చేసారు.

5. 1983-1984 ఖరీఫ్ పంటకాలంలో అన్ని జిల్లాలు యీ పథకాన్ని పెట్టివచ్చేస్తూ 119 తాలూకాలోని ఎనిమిదిని 38 తాలూకాలోని జొన్న పంటను, 35 తాలూకాలోని వేసిశనగ పంటను 200 లక్షల రూపాయలు పాంసీ మొత్తానికి భీమా చేశాము. 1983-1984 రబీ కాలంలో 39 తాలూకాలోని పది పంటను, 29 తాలూకాలోని జొన్న పంటను, 13 తాలూకాలోని వేసిశనగ పంటలు యీ పథకాన్ని పెట్టివచేయడానికి నంకల్పించడమయింది.

6. ఇని కాలములో మూడు పంటలు అంటే 1983 ఖరీఫ్ కాలంలో పప్పుశి పంటకు 1983-84 రబీ కాలంలో పొగాకు, చెరకు పంటకు కూడా యీ పథకాన్ని పెట్టివచేయడమైనది. 6 తాలూకాలోని పప్పుశి పంట, 11 తాలూకాలోని వర్షపు మీ పొగాకు, 6 తాలూకాలోని నాటు పొగాకు, 15 తాలూకాలోని చెరకు పంటలు యీ పథకం క్రింద ఎంపికయ్యాయి.

ని. ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న పంటలతో పాటు యీ పథకం పెట్టివచే పంటలు వేసిన రైతులందరికి నష్టపరిహారం చెల్లించడానికి సాధారణ భీమా నంస్థ అంగీకరించింది. అయితే, భీమా చేసిన ప్రాంతాలలో నిర్ధారించిన పంట దిగుబడి హోయి యిచ్చిన పంట దిగుబడి కంటె తక్కువగా పంట వేసిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని నిర్ణయించడమయింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇప్పుడు మీరు 1983-84 లో దాదాపు అన్ని జిల్లాలు వర్తింప చేసినా చున్నారు. అసలు ఎకరం పంట పోతే యెంత నష్టపరిహారం కట్టిస్తారు? ఇప్పుడు ప్రభుత్వంగా కోస్టల్ యేరియాలో యీ నంవత్సరం నెల్లూరు ప్రాంతంలో పంటలు పోయినాయి. అన్ని జిల్లాలకు వర్తింప చేసినప్పుడు ఆ ప్రాంతాలకు భీమా చేయడం జరిగిందా? జరిగితే యెన్నికట్టించినారు? అట్లాగే యీ కరువు తుపాను తరహాగా వస్తున్నది కాబట్టి అన్ని పంటలకు యీ భీమా వర్తింప చేసే యేర్పాట్లు చేస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్ష, యీ పథకం అన్ని జిల్లాల్లో 119 తాలూకాల్లో ఉందని చెబుతున్నాము. అయితే తాలూకాలో కోఆపరేటివ్ అప్పులు లేకపోతే

కమర్షియల్ బ్యాంక్స్ నుంచి తీసుకున్నటువంటి అప్పులకు రిలీఫ్ చేసి గ్రూప్‌లు లాగా నిర్ణయం చేయడం జరిగింది. కాబట్టి అన్నప్పుడు ఆ రాలూచా మొత్తంగా పాలసీలో చేర్చినారా? లేదా? లేకపోతే కొన్ని సంఘాలే చేరినాయా అన్నటువంటి దానిని బట్టి అది వర్తిస్తుంది. తుఫాను కాని లేక మెటువంటి యితరత్రాకెలామిటీస్ వల్ల దెబ్బతిన్నా దీనికి ఒక క్లాజులు ఉంది. ఒక గ్యారెంటెడ్ యీల్డ్ అనే దానికంటె అనే దానికంటె తక్కువ వచ్చిపోతే తప్ప, యివ్వను అనేది, అది కేవలం తుఫాను సబ్జెక్టులకు యితర ఏధాలయిన సబ్జెక్టులకు, యే విధమైన పరిస్థితులల్లో చెబ్బరిన్నా గ్యారంటీ కంటె తక్కువ అయిలేనే దానిని బట్టి నష్టపరిహారం యిస్తాము తప్ప తుఫాను వచ్చినంత మాత్రాన యివ్వడం అనేది జరగదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— నేను అడిగింది ఒకటి? మీరు చెప్పింది యింకొకటి. ఒక ఎకరాకు యెంత నష్టపరిహారం చెల్లిస్తున్నాడు? ఎంత పంట తగ్గిరే చెల్లిస్తారనేది చెబుతారా? ఈ పోయిన సంవత్సరం వర్షం చేసిన దానిలో యిప్పుడు వచ్చిన తుఫానులో అటువంటి నష్టాలు యేమి జరగలేదా? ప్రభుత్వం నిర్ణయించిన పరిమితం కన్నా ఎక్కువ నష్టాలు జరగలేదా?

శ్రీ కె. జానారెడ్డి:— ఇది ఎక్స్‌ప్లెయిన్ చేయడానికి ఒక గంటపైము పడుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— దాని నిబంధనలు యేవైతే ఉన్నాయో, దాని ప్రకారం ఎకరానికి యెంత ప్రీమియం కట్టాలి? యెంత నష్టపరిహారం యిస్తాము? ఎంత పంట కంటె "తక్కువ" అనేది ఆవివరాలు సభకు సబ్మిట్ చేయండి.

శ్రీ కె. జానారెడ్డి :— ఈ బుక్‌లెట్స్ ప్రతివక్ష నాయకులు ఒక్కొక్కరికి ఒకటి చొప్పున సబ్మిట్ చేస్తాము.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) :— ఒక్కొక్క ప్రతిపక్ష నాయకుడు యిస్తే ఎట్లా? మేము 220 మంది సభ్యులము ఉన్నాము. ఇవి చాలా ముఖ్యమైనది. మేమున్నతులందరికి తెలియజేయడానికి ఉంటుంది.

శ్రీ కె. జానారెడ్డి :— సాధ్యమైనన్ని పుస్తకాలు ప్రింట్‌చేయించడానికి లేక మా దగ్గర ఉంటే సబ్మిట్ చేస్తాము. కావి యించుమించు.....

శ్రీ పి. చంద్రశేఖర్ :— 300 పుస్తకములు ప్రింట్ చేయించి అందరికి ఒక్కొక్కటి యివ్వండి. ప్రతి తాలూకాలో రైతులకు చెప్పుతుంటాము.

శ్రీ కె. జానారెడ్డి :— ఇప్పుడు మాదగ్గర పుస్తకాలు ఎవైలబుల్‌గా ఉంటే యిస్తాము. కావి లేకపోతే సమయం తీసుకొని.....

శ్రీ ఎన్. రామిరెడ్డి :— అంతవరకు ప్రీమియం యెంత అనే ఆ వివరాలు యినా చెప్పవచ్చును కదా. ఎకరానికి పరిహారం యెంత? వేసుకునగకు యెంత? ఆ నష్టపరిహారం యెంత?

శ్రీ కె. జానారెడ్డి :— ప్రీమియం ఒక్కొక్కరికి కాలానికు ఒక రకంగా ఉంటుంది. ఒక్కొక్క పంటకు ఒక రకంగా ఉంటుంది.....

శ్రీ ఎన్. రామిరెడ్డి :— పంట వారీగా చెప్పండి. మూడు పంటలకు ప్రీమియం చెప్పింది కొన్న, వేసుకునగ, పరి.

శ్రీ కె. జానారెడ్డి :— తాలూకా తాలూకాకు తేడా ఉంటుంది. అందువల్ల యింత అని చెప్పడానికి వీలుకాదు. కావాలంటే చెబుతాను. ఉదాహరణకు దీనిలో యిరిగేటెడ్ ల్యాండు అయితే రూ 10 వేలు, క్రాప్ లోనుమీద 150 పర్సెంటు దీనిలో తక్కువ అయితే క్రాపు లోను మొత్తమును పుచ్చుకొన్న దాని మీద 5 వేలకు మించకుండా, లేక 150 పర్సెంటుకు మించకుండా, దానిలో ఏది తక్కువ అనేది జనరల్ సిద్ధాంతము. ఒక్కొక్కసారి ఇండివిడ్యువల్‌గా ఫయినాన్సును బట్టి కూడా ఆలోచించడానికి వీలుంది. అది ఎప్పుడూ రాదు. ఇది కేవలము అప్పులు తీసుకొన్న వారి దగ్గరే లింకప్ అవుతుంది. ఇండివిడ్యువల్‌గా ఇది చేయడానికి వీలులేదు; ఇప్పుడున్న పరిస్థితులలో గౌరవ సభ్యులు తెలుసుకోవలెను. కోపరేటివ్ ఫేవర్‌లోనే ఈ వైఫ్ ఇన్సూరెన్స్ చేయడం జరుగుతుంది. ఈ ప్రీమియం వసూలు చేయడం జరుగుతుంది. కోపరేటివ్స్ ద్వారానే ఈ ప్రీమియం యొక్క నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుంది తప్ప, ఇండివిడ్యువల్‌గా చేయడానికి వీలు లేదు. రు. 400 లు ఎకరాపు క్రాప్ లోను ఇస్తారని నిర్ణయం చేసుకొన్నపుడు, ఇది సుమారు 12 1/2 పర్సెంట్ చొప్పున పడ్డీ వేస్తే రు. 432 లు అవుతుందని అనుకొంటే, దానికి 110 పర్సెంటు ఎక్కువ యివ్వడానికి వీలులేదు. రు. 442 వరకు అప్పుయివ్వవచ్చు. ప్రీమియం 4.25 పర్సెంటు వుంటుంది. దీనిని గురించి చెప్పాలంటే చాలా ఇన్‌ఫర్మేషన్ వుంది.

శ్రీ ఎం. ఓంకార్ :— వివరంగా ఆ నోటును టేబుల్ మీద పెట్టండి. అన్ని పార్టీల నాయకులకు యివ్వండి. తరువాత మిగతా మెంబర్లకు యివ్వండి.

శ్రీ కె. జానారెడ్డి :— మొదట అన్నిపార్టీల నాయకులకు సర్కులేట్ చేసి, మిగతా వారికి తర్వాత ఇస్తాను.

శ్రీ ఎం. ఓంకార్ :— ఎక్స్‌పర్టుమెంటల్‌గా ప్రవేశపెట్టిన ఈ స్కీము అంచనా వేయడానికి ఒక కమిటీని వేశారు అన్నారు. ఆ కమిటీని ఎప్పుడు వేశారు? సభ్యులు ఎవరు? ఏ పైలట్ ఏరియాలో మీరు రిపోర్టు యిచ్చారు? రిపోర్టు యిచ్చారా లేదా?

యివ్వరపోతే ఎప్పుడు ఇస్తారు? ఇంతవరకు ఎవరయినా నష్టపరిహారం క్లెయిం చేసారా? వాళ్ళ సంఖ్యఎంత? ఎప్పటికి ఈ స్కీమునురాష్ట్రానికి మొత్తానికి వ్యాపింప జేస్తారు? 1981 నుండి 84 వరకు యిచ్చిన తాలూకా సంఖ్య చెప్పాలి. ఆ ఇన్‌పర్మేషన్ టేబుల్ మీద పెడతారా?

శ్రీ కె. జానారెడ్డి :— ఇంతకు ముందే ఒక కమిటీ ఏర్పాటై, వారిచ్చిన రిపోర్టు ఆధారంగానే ఈ మొత్తంటికీ స్కీము చేపట్టడం జరిగింది. కమిటీ మొదట్లో విషయం ప్రస్తుతం నా దగ్గర లేదు. చెబునే ఆ ఇన్‌ఫర్మేషన్‌లో మాకు ఈ విషయాలు ఎంతవరకు తెలియజేస్తాను. ఇప్పటి వరకు ఫరిచిన నష్టపరిహారము యివ్వడం జరిగింది. అది కొన్ని జిల్లాల్లో మాత్రం అమలుపరుచుకుంది. 1983-84లో రాష్ట్రము మొత్తము మీద రు. 61 వేలు మాత్రమే ఇప్పటి వరకు యిచ్చాము. ఇప్పుడానికి ఎచ్చింది అంతే. ఇంకా వస్తాయి. ఎంత అవుతుందో తెలియదు? 1982-83లో రు. 32 లక్షలకు పైన ఇన్సూరెన్సు వసూలు అంటే చాలా పెద్ద లిస్టుపుంది. అది కూడా కావాలంటే పంపిస్తాను. ఎప్పటి వరకు రాష్ట్రాన్ని వికంతకు విస్తరింపజేస్తారు అని అడిగారు. లైఫ్ ఇన్సూరెన్స్ ఆక్ట్ అనేది కేంద్ర ప్రభుత్వ ఆధీనములో వుంటుంది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వాలు లైఫ్ ఇన్సూరెన్స్ చేయటానికి వీలులేదు. పార్లమెంటు ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఇన్సూరెన్స్ చేయాల్సినపుడు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా ద్వారా వారి యొక్క సహకారముతో కేంద్ర ప్రభుత్వము వారికిచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ తోటి, రాష్ట్ర ప్రభుత్వము వాలంటరీగా ఈ స్కీమును నడుపుతున్నది. రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యతతోగాని నిర్వహించే దానికి కావలసిన చట్టము గాని లేనటు వంటి పరిస్థితి ఈ రోజు నడుస్తున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— దీనిపై మంత్రి గారికే స్పష్టతలేదు. మాకులేదు. రైతులకు అంతకంటే తెలియదు. రైతుల నుండి తీసుకొనడమే తప్ప, ఇచ్చింది లేదనేది వారి వివరాలను బట్టి తెలుస్తునేవున్నది. మొత్తము సమాచారము సభ ముందు పెడతారా?

శ్రీ కె. జానారెడ్డి :— ఈ విషయంలో స్పష్టత లేదనేది కాదు. ఇపుడు నడుస్తున్న పథకము కేవలం పైలెట్ పథకంగా, వాలంటరీగా రాష్ట్ర ప్రభుత్వానికి చట్ట బద్ధమైన హక్కులేనటువంటి పథకము నడుస్తున్నది. ఇది కూడా కొన్ని కో-పరేటివ్ సంస్థలను లింకప్‌చేసి, కోపరేటివ్స్ మొత్తము తాలూకాలను తీసుకొని, నడుస్తున్న స్కీము. అందులో గ్యారెంటీగా యిచ్చిన ఈక్విటీ ప్రకారం, ఆ తాలూకా మొత్తములో ఆ ఈర్ద్ పడిపోతే, అప్పుడు రైతులందరకు వస్తుంది సబ్సిడీ. ఒక్కొక్క రైతుకు ఇండివిడ్యువల్‌గా వచ్చే సమస్యే లేనేలేదు. తాలూకా మొత్తము మీద అందరికి వర్తిస్తుంది. లేకపోతే ఆ తాలూకాలో ఎవరికి రాదు.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి :— ప్రీమియమ్ ఎంత కట్టాలి?

శ్రీ కె. జానారెడ్డి :— రెండు మూడు గంటలు పడుతుంది చెప్పాలంటే ఒక్కొక్క సంఘము అంటే ఒక్కొక్క సొసైటి అన్నమాట మొత్తములో పున్న టువంటి సొసైటీలద్వారా లోను 20 మందికో 30 మందికో 40 మందికో డబ్బు పట్టనిప్పాడి. రూ ఇన్స్యూరెన్స్ తరపున ఒక సభ్యుడు వుంటూ, కోవరేటివ్ సెంట్రల్ బ్యాంక్ వారి ఆఫీసులో అది కట్టుకోవచ్చుతుంది. ఆ విధంగా 30 మంది లేక 40 మంది ద్వారా చెల్లించాలి. జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీకి వంపితే అక్కడ సమస్య వస్తుంది. అందుకే ఈ సమస్య రావడం జరుగుతున్నది.

Sri K. Venkateswara Rao (Kollapur) :– Sir, the Hon'ble Minister has landed himself into confusion and he is trying to compound the confusion by beating about the bush.

మొత్తము పద్ధతి సరిగ్గాలేదు. అసంపూర్ణమైన వారి ఆన్సరుతో పుమ్మీను దాచి పెట్టడం కాదుకదా. దయచేసి దీన్ని పోస్టపోన్ చేసి, మరొకసారి మాట్లాడేదానికి అవకాశమివ్వండి.

శ్రీ కె. జానారెడ్డి :— వాటికి రావలసిన ప్రశ్నలకు సభలో జవాబు చెప్పగలుగుతాము గాని, ఆ స్కీము యొక్క మొత్తము పథకము వివరణ కావాలంటే కష్టము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఎంత ప్రీమియం చెల్లించారంటే జవాబులేదు ఎంత నష్టపరిహారం చెల్లించారంటే సమాధానం లేదు. సభ్యులు ఎవరెవరంటే సమాధానం లేదు. ఏ ఏ పైర్లకు ఇచ్చారంటే చెప్పలేదు?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— డీటెయిల్డ్ సమాచారమును టేబుల్ మీద పెడతానని అన్నారు కదా.

శ్రీ వి. నాగేశ్వరరావు :— సమాధానం చెప్పేటప్పుడు నేను ఇక్కడ లేక పోవడం నా దౌర్భాగ్యం. తరువాత గౌరవ సభ్యుల ద్వారా ఆ వివరాలు తెలుసుకొంటాను. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన వారికి లేదా ఇసుక మేటలు వేసిన రైతులకు, 5 ఎకరాలున్న రైతుకు సబ్సిడీ యిచ్చే పరిస్థితి వుంది ఇపుడు. అది 10 ఎకరాల వరకు విస్తరింప చేసే అవకాశముందా? ఇన్స్యూరెన్స్ పంటల ప్రీమియం పథకము నామ మాత్రంగా పున్న పంటలకు వర్తిస్తుంది. సబ్సిడీ, విత్తనాలు యిచ్చే వ్యవహారములో ఆల్టర్నేట్‌గా వ్యవసాయ శాఖ యివ్వడానికి ఏవయినా కార్యక్రమాలు చేపట్టినదా?

శ్రీ కె. జానారెడ్డి :— ఖరీఫ్ 1981 లో 66,000, 1981-82లో 1,47,000 రూపాయలు ఖరీఫ్ 1982 లో 3,74,000 రూపాయలు 1982–83 లో 13,000 రూపాయలు యీ విధంగా యివ్వటివరకూ నష్టపరిహారం క్రింద చెల్లించడంజరిగింది. ఇండివిడ్యువల్‌గా రైతులకు ఎంత నష్టపరిహారం సంవత్సరం వారీగా చెల్లించినది తదుపరి సమా

చారం అవలంబిస్తాను. ఈ సమ్మతి అనేది చిన్న కైదులను, ఎఫ్ఐఆర్ కైదులను మాత్రమే ఉంటుంది.

RECOVERY OF AMOUNT MISUSED BY CERTAIN MEMBERS OF MANAGING COMMITTEE OF A.P. SECT. STAFF COOP. SOCIETY LTD.

244—

*3849 Q.-Sri M. Omkar :-Will the Minister for Agriculture and Cooperation be pleased to refer to the reply given for LAQ. No. 8959 on 15-2-1983 and to state :

(a) the action taken so far to recover the amount (some lakhs) misused by certain members of the then Manging Committee of A.P.Secretariat Staff Coop. Society Limited as assured by the Minister (Cooperation) on that day ;

(b) whether it is a fact that former Deputy Registrar, City Circle, Hyderabad dropped surcharge proceedings for about Rs. 3.67 lakhs in respect of A P. Secretariat Staff Coop Society ;

(b) whether it is also a fact that the said Deputy Registrar-held that penal interest payable by the above society to Government on delayed payment is not a loss to the society ; and

(d) if so, the steps taken to recover the loss caused to the general members of the society on account of irregularities committed by the management ?

ఎ) శ్రీ కె. జానారెడ్డి :— హైదరాబాదు సిటీ సర్కిల్ డిప్యూటీ రిజిస్ట్రారు ఇచ్చిన 24-6-81 తేది ఆర్ సి. నెం. 5335/80. బి సర్చార్జి ప్రొసీడింగులను, వాటికి ఇచ్చిన సమాధానాలను పరిశీలించిన అనంతరం విచారణ నివేదికలో లోపాలు పున్నకారణంగా ఆయన వాటిని రద్దు చేశారు.

హైదరాబాదు (అర్బన్)జిల్లా సహకార అధికారి 3-9-82వ తేదీన నెం. ఆర్ సి. 5594/78. బి లో సంఘ కార్యకలాపాలమీద కొత్తగా విచారణకు పుత్తడుపు చేశారు. ఆ విచారణ జరుగుతున్నది.

బి) అవునండీ

సి) అవునండీ

డి) 1964లో 7వ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51 వ విభాగం క్రింద కొత్తగా ఉత్తర్వు చేసిన విచారణ పూర్తి కావస్తున్నది. విచారణ నివేదిక అందిన్మీదట అవసరమైన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీఎం. ఓంకార్ :- ఏదైనా విషయము మీద్ సూచనా మాత్రంగా యిక్కడ చెబితే

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— హౌసులో అడిగేవి హౌసులోనే రిప్లయి రావాలి.

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, నా వద్ద వేరుంటే చెప్పడానికి ఏమీ అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— వివరాలు లేకపోతే క్వశ్చన్ పోస్టుపోన్ చేయండి.

9-00 a m

శ్రీ కె. జానారెడ్డి :— పోస్టుపోన్ చేయమంటారా? కావలసిన వివరాలు చెబుతాను, 2-1-1984 ఎంప్లాయీస్ ఆఫీసుగా డి. సి. ఓ. ను వేయడం జరిగింది. 24-3-1984న ఇంటికి రిపోర్టు వచ్చింది. సుమారు రు. 3,20,000 కు పైగా వివిధ రకాలుగా అనుకువకడు ఉన్నాయని రిపోర్టు వచ్చింది. పూర్తి రిపోర్టు మరొక వారం, పది రోజులలో రావచ్చును. రాగానే చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— 24-3-1984 అంటే నిన్నకాక మొన్న అంత సుమారు రంగారావు అనే అతనిని వేశారు. వీరు 36 మంది మీద కేసులున్నాయన్నారు, వారందరి పేర్లు చేయాలని చెప్పారు. రంగారావు గారిని బదిలీ చేసిన తరువాత సూర్యనారాయణ అనే అతనిని ఎంక్వయిరీకి వేశారు. రంగారావు గారు చేసిన నిర్ణయాన్ని వీరు రద్దు చేశారు. ఈ సంగతి వాస్తవం కాదా? అయితే ఎందుకు ఆ రకంగా చేయవలసి వచ్చింది? రద్దు చేసిన తరువాత ఇప్పటున్న ఎంక్వయిరీలో మళ్ళీ తప్పుందని తేల్చారు. అప్పుడు ఎందుకు తప్పు చేసి? దీనికి కారణమేమిటి? రద్దు చేసిన వారిపై చర్య తీసుకున్నారా?

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, 26-4-1981 న సర్వాయి నోటీసులు ఇవ్వడం జరిగింది. 15-4-1981 న ఎంక్వయిరీ ఆఫీసరు ఎంక్వయిరీ రిపోర్టు ఇచ్చారు. అది మొదటి సారి. సర్వాయి నోటీసులకు ఎక్స్‌ప్లనేషన్ వచ్చిన తరువాత అప్పటి ఆఫీసరు ఇది నామరూ బిల్డింగ్ కావని రద్దు చేసి తిరిగి విచారణకు వేశారు. అప్పటి నుంచి విచారణ జరగకుండా, అధికారులు మారిపోవడమూ, రిటైర్ కావడం వల్ల, 21-1-1984న నేను గతంలో అసెంబ్లీలో ప్రశ్న వచ్చినందున ఆలోచించి, తక్షణమే ఎంక్వయిరీ ఆర్డరు వేశాను. మూడు నెల్లలో రిపోర్టు వచ్చింది. ఈ ప్రశ్న వచ్చిన సందర్భంలో ఏమి జరిగిందో తెలుసుకోవడానికి 24-3-1984న రిపోర్టు తెప్పించాను. వారం, పది రోజులలో రిపోర్టు పూర్తిగా వస్తుంది. 1981-82 లో ఆఫీసరును ఎందుకు మార్చారు? ఏ విధంగా రద్దు చేశారు? మళ్ళీ విచారణకు ఎందుకు పూనుకున్నారు? ఈ విషయాన్నిటి మీద సభ్యులకు అనుమానాలుంటే, ప్రశ్నోత్తరాలు కోల్యాప్స్ అయినవనుకుంటే, నెగిటివ్‌గా కంప్లయింట్ రూపంగా ఇస్తే, ఆ విచారణ చేయిస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్ష, మంత్రి గారు చెప్పిన దాంట్లో నా ప్రశ్నకు జవాబు రాలేదు. ఎంక్వయిరీ ఎప్పుడు వేశారు? ఈ ప్రశ్న ఇచ్చిన తరువాత ఎంక్వయిరీ ఆఫీసరును వేశారు. నేను అడిగేది అంతకు ముందు జరిగిన ఎంక్వయిరీ ఏమయింది? రద్దు చేసిన పెద్దలు ఎవరు? మా దృష్టికి వచ్చిన కొద్ది విషయాలకు కూడా సరైన సమాధానం రాకపోతే ఎట్లా? మంత్రి గారిని ఎపిలాలు లేదు రప్పించండి.

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్ష, అధికారం పేర్లు కావాలంటే సప్లిమెంటరీ పంపుతాము. దాని సమాధానం సరిగ్గా రాలేదనడం కాదు. మీరు గమనించండి. 15-9-1980 న ప్రభుత్వ దృష్టికి ఈ విషయం వచ్చింది. వెంటనే 17-9-1980 న విచారణకు వేశారు. 5-4-1981 న రిపోర్టు సబ్మిట్ చేశారు. రూ 3, 67, 186 వైనా వివిధ రకాలుగా అవకతవకలు జరిగాయి. దాని పైన 26-4-1981 న అప్పటి అధికారి పేరు ఏదైనా, సర్చార్జి నోటీసు ఇస్యూ చేసి ఎక్స్‌ప్లనేషన్ కోరిన తరువాత సరిగ్గా లేదని రద్దు చేశారు. మళ్లీ విచారణకు వేశారు. అప్పటినుండి, విచారణ సరిగ్గా జరగలేదు. 2-1-1984 న మళ్లీ విచారణకు అధికారిని వేయడం జరిగింది. విచారణ కొనసాగుతోంది. పేర్లు కావాలంటే సప్లిమెంటరీ అందచేయడం జరుగుతుంది. ఇంత కంటే సమాధానం ఏమిటి?

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్ష, ఇంత చిన్న విషయంపై ఇంత చర్చ జరుగడం నాకు బాధగా వుంది. మంత్రిగారు ఆఫీసర్ల పేరు చెప్పడంలేదు. దానీ చెప్పడం అవసరం. దీనికి సూర్యనారాయణ అనే డిప్యూటీ రిజిస్ట్రార్ కారణమని. వారే రద్దు చేయడం కూడా జరిగింది. ఆయన ఎటువంటి ఎక్స్‌ట్రీ లాంటి, ఇది జరిగిన తరువాత, వచ్చిన కంప్లయింట్స్ మీద విచారించి, రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్, శ్రీ అరోరా గారు ఈ సూర్యనారాయణని 14 నెలలు సస్పెన్షన్‌లో ఉంచారు. రంగాచారి గారు చేసిన నిర్ణయాన్ని రద్దు చేసింది ఈ సూర్యనారాయణే. పేరు ఎందుకు అని మంత్రి గారు అనడం ఏమిటి? దయచేసి ప్రశ్నను వాయిదా వేయమనండి. తరువాత వివరాలు చెప్పమనండి.

శ్రీ కె. జానారెడ్డి :— పేరు వారే చెప్పాము కదా? వాయిదా ఎందుకు?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— మేము చెప్పిన దానితో మంత్రిగారు ఒప్పుకున్నట్లేనా?

శ్రీ కె. జానారెడ్డి :— పేర్లు నాచగ్గర లేక చెప్పలేదు. వివరాలన్నీ లేదీల వారీగా చెప్పాను. చెప్పకూడదనేది వారి ఉద్దేశం కాదు. కావాలని దాచిపెట్టే అవసరం ప్రభుత్వానికి లేదు. పేర్లు కావాలంటే పంపుతాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— డేట్స్‌తో మాకు పని లేదు. సూర్యనారాయణ లనే వ్యక్తి దీనికి బాధ్యుడని చెపుతున్నాము.

(ఇంటర్వప్షన్స్)

శ్రీ ఎం. ఓంకార్ :— పాయింట్ చేయండి. సమయం కలసివస్తుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, సూర్యనారాయణమీద ఏమి చర్య తీసుకున్నారు.

శ్రీ కె. జానారెడ్డి :— సూర్యనారాయణ విషయంలో ప్రభుత్వం ఎమి చర్య తీసుకుందనేది క్రొత్తగా వచ్చిన ప్రశ్న. దానిని నేను పరిశీలించి, అతనికి దీనితో ఎంత వరకూ సంబంధం ఉందో విచారించగలను. కేసుకు సంబంధించినంత వరకూ తిరిగి విచారణ జరుగుతోందని చెప్పాను. మిగిలిన విషయాలు తిరిగి పరిశీలన చేయిస్తాను.

శ్రీ ఎం. ఓంకార్ :— పాయింట్ చేయకపోయినా, అన్ని విచారించి చెప్పవలసింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఈ ప్రశ్న సభలో రెండుసార్లు వచ్చింది. ఒకసారి 1983లో మరొక సారి 1984లో వచ్చింది. పోయిన ఫిబ్రవరి నుండి ఇప్పటి వరకూ సమాధానం చెపుతూనే ఉన్నారు. అయినా సక్రమంగా జవాబు లేదు. ప్రశ్నలోనే క్లియర్‌గా ఉంది. ఫలానా అయిన ఇంకా కన్‌ఫర్మ్ చేసినట్లు రద్దు చేసారా అని అడగడం జరిగింది. 15-2-1984 నాటి నెం. 8059 ప్రశ్నకు ఇచ్చిన సమాధానం దృష్టిలో ఉంచుకుని తెలియజేసినవి ఏమీ ఉంది. వాటిని విచారించకుండా, ఆయన మీద చర్య తీసుకోకుండా, పేర్లు ఇవ్వము లేదు. తరువాత పంపుతాను అనడం ఏమిటి? ఏ అధికారి అయితే కుమ్మక్కు అయినాడో ఆయనే రద్దు చేశాడంటే మంత్రిగారు పరిశీలించి ఉండవలసింది కదా? ఏమీ పరిశీలించకుండా ఇచ్చిన సమాధానం మంత్రిగారు యథాతథంగా చదవడమేమిటి?

శ్రీ కె. జానారెడ్డి :— నేను కన్‌ఫ్యూజ్ అవుతున్నానో, వారు అవుతున్నారో. ఏమైనా కేసును మళ్ళీ బయటకు తీయడం జరిగింది. రు. 3,20,000 పైగా రకరకాలుగా అవకతవకలు జరిగాయి. 24-3-1984 న ఇంటికి రిపోర్టు వచ్చింది. వారం, పది రోజులలో పైనల్ రిపోర్టు వస్తుంది. రాగానే మేనేజింగు కమిటీకి సంబంధించినంత వరకూ బాధ్యులైన వారి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఒక ప్రశ్నకే 40 నిముషాలు పడితే ఏట్లా? 9-30 కాగానే మిగతా ప్రశ్నలకు జవాబులు టేబుల్ మీద పెట్టండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఎప్పటిని ఆదేశించకపోతే మంత్రిగారిని వరైన జవాబు చెప్పమనిఆదేశించండి. వారు సమాధానం సరిగ్గా ఇవ్వకపోతే శిక్ష మాకా?

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్ష, అప్పుడు తీర్పులో విజిస్టార్ని ఎంక్వయిరీ రద్దు చేసిన మాట నిజమే. తిరిగి విచారణ జరుగుతోంది. చర్య తీసుకుంటాము. ఎందుకు ఆ రకంగా ఆయన రద్దు చేశాడో, ఆయన కొట్టాడో అయిన సంగతి వాస్తవమా అనేది పరిశీలిస్తాను. ఎందుకు ఆయన రద్దు చేశారంటే—

The Enquiry officer failed to adhere to the mandatory requirements of Sec. 51 of the A. P. Cooperative Societies Act besides violating the principles of natural justice."

అని అతని మీద వ్రాస్తే

The Enquiry officer has only made suggestions and observations but did not make specific conclusions with material evidence and failed to establish the effects of misutilisation of fuud of the society against the delinquents. However, in view of the suggestion of the Deputy Registrar, City Circle, Hyderabad a fresh enquiry was ordered by the. ....

Mr. DEPUTY SPEAKER :— Please read the answer for the next question.

ACQUIRING OF LANDS BY COOPERATINE AGRICULTURAL DEVELOPMENT BANKS FROM THE FARMERS OF KURNOOL DIST. FOR THE RECOVERY- OF DUES

245—

2582 (O) Q.- Sri D Munu Swamy (Kodumur) :- Will the Minister for Agriculture and Cooperation be Pleased to state :

(a) No. of Farmers in Kurnool District parting with thier Agricultural lands because of their inability to pay dues to the Bank;

(b) what is the actual acreage of such land acquired by the Cooperative Agricultural Development Banks in view of the dues from the defaulters ;

(c) whether S. C and B. C. Finance Corporations have come forwared to purchase such lands ; and

(d) if so, how much of land was purchased so far ?

శ్రీ కె. జానారెడ్డి :—

(ఎ) 40 మంది రైతులు తమ వ్యవసాయ భూములను వదులుకున్నారు.

(బి) సహకార వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు 417.79 ఎకరాల భూమిని సేకరించింది.

(సి) అవునండీ.

(డి) షెడ్యూల్ కులాల వెనుకబడిన తరగతుల సంస్థ కొనుగోళ్ళను ఇంకా ఖరారు చేయలేదు.

(b) from which year the food of the present value is being supplied ;

(c) the value of the food supplied previously ;

(d) whether the food being supplied to the patient by the Government is nutritious ;

(e) if so, the particulars of the food being supplied to the patients ;

(f) whether it has come to the notice of the Government that the food being given to the patient is inadequate ; and

(g) if so, the steps taken?

శ్రీ ఎన్. రాముమునిరెడ్డి :—

ఎ, బి, సి) వివరాలను సభాపటలంలో ఉంచడమయింది.

(డి) అవునండీ.

(ఇ) వైద్య అధికారులు నిర్ణయించిన విధంగా రోగులకు ఆహారాన్ని సరఫరా చేయడం జరుగుతున్నది. ఆ ఆహారంలో (1) భారతీయుల మామూలు శాఖాహారం, మాంసాహారం (2) పాలు, రొట్టె (3) ప్రత్యేక ఆహారం (4) శిశు ఆహారం. ఉంటాయి:

ఎఫ్, జి) లేదండీ.

PAPER PLACED ON THE TABLE OE THE HOUSE

Value of food supplied daily to the patients.

	Description of the Hospital	Prior to 1-1-84 Rs.	From 1-1-1984 Rs.
1.	Teaching Hospitals	3-50	5-00
2.	District Head quarters Hospitals including City Hospitals	3-50	5 00
3.	Taluk Hospitals	3-00	4-50
4.	Primary Health Centres (Upgraded)	3-00	4-50
5.	T. B. Hospitals	5-00	7 00
6.	Mental Hospitals	5-00	7 00

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— అధ్యక్ష, రోగులకు అందించే ఆహారం

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్ష, అప్పటి కేర్‌టేకర్ రిజిస్ట్రార్ ఎంక్వయిరీ రద్దు చేసిన మాట నిజమే. తిరిగి విచారణ జరుగుతోంది. చూస్తూ ఉండాలి. ఎందుకు ఆ రకంగా ఆయన రద్దు చేశాడో, ఆయనకు కొన్నాళ్ళకు అయిన సంగతి వాస్తవమా అనేది విచారిస్తాను. ఎందుకు ఆయన రద్దు చేశాడంటే—

The Enquiry officer failed to adhere to the mandatory requirements of Sec 51 of the A P Cooperative Societies Act he idea violating the principles of natural justice."

అని అతని మీద వ్రాస్తే

The Enquiry officer has only made suggestions and observations but did not make specific conclusions with material evidence and failed to establish the effects of misutilisation of fund of the society against the delinquents However, in view of the suggestion of the Deputy Registrar, City Circle, Hyderabad a fresh enquiry was ordered by the . . .

Mr DEPUTY SPEAKER :— Please read the answer for the next question.

ACQUIRING OF LANDS BY COOPERATINE AGRICULTURAL DEVELOPMENT BANKS FROM THE FARMERS OF KURNOOL DIST. FOR THE RECOVERY OF DUES

245—

2582 (O) Q.- Sri D Munu Swamy (Kodumur) :- Will the Minister for Agriculture and Cooperation be Pleased to state :

(a) No. of Farmers in Kurnool District parting with thier Agricultural lands because of their inability to pay dues to the Bank;

(b) what is the actual acreage of such land acquired by the Cooperative Agricultural Development Banks in view of the dues from the defaulters ;

(c) whether S.C and B.C Finance Corporations have come forwared to purchase such lands ; and

(d) if so, how much of land was purchased so far ?

శ్రీ కె. జానారెడ్డి :—

(ఎ) 40 మంది రైతులు తమ వ్యవసాయ భూములను పదులుకున్నారు.

(బి) సహకార వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు 417.79 ఎకరాల భూమిని సేకరించింది.

(సి) ఆవునండీ.

(డి) షెడ్యూలు కులాల వెనకబడిన తరగతుల సంస్థ కొనుగోళ్ళను ఇంకా ఖరారు చేయలేదు.

(b) from which year the food of the present value is being supplied ;

(c) the value of the food supplied previously ;

(d) whether the food being supplied to the patient by the Government is nutritious ;

(e) if so, the particulars of the food being supplied to the patients ;

(f) whether it has come to the notice of the Government that the food being given to the patient is inadequate ; and

(g) if so, the steps taken?

శ్రీ ఎన్. రామమునిరెడ్డి :—

ఎ, బి, సి) వివరాలను సభాపటలంలో ఉంచడమయింది.

(డి) అవునండీ.

(ఇ) వైద్య అధికారులు నిర్ణయించిన విధంగా రోగులకు ఆహారాన్ని సరఫరా చేయడం జరుగుతున్నది. ఆ ఆహారంలో (1) భారతీయ మామూలు శాఖాహారం, మాంసాహారం (2) పాలు, రొట్టె (3) ప్రత్యేక ఆహారం (4) శిశు ఆహారం, ఉంటాయి:

ఎఫ్, జి) లేదండీ.

PAPER PLACED ON THE TABLE OE THE HOUSE

Value of food supplied daily to the patients.

	Description of the Hospital	Prior to 1-1-84	From 1-1-1984
		Rs.	Rs.
1.	Teaching Hospitals	3-50	5-00
2.	District Head quarters Hospitals including City Hospitals	3-50	5 00
3.	Taluk Hospitals	3-00	4-50
4.	Primary Health Centres (Upgraded)	3-00	4-50
5.	T. B. Hospitals	5-00	7 00
6.	Mental Hospitals	5-00	7 00

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— అధ్యక్ష, రోగులకు అందించే ఆహారం

సరిపోవడం లేదనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం వసతి మేరకు హాస్పటల్స్‌లో సక్రమంగా ఆహార పదార్థాలు అందడం లేదు.

There is large-scale misumse taking place. What are the steps taken by the Government to inviestigate and cheek and take action on this? Is there any special agency? What is the supervising agency on this?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— అధ్యక్షా, అక్కడక్కడ కొన్ని పిటిషన్స్ వచ్చిన మాట వాస్తవమే. కొంత వరకూ ఎంక్వయిరీ చేయడం కూడా జరుగుతోంది. ఆ రిపోర్టు వచ్చిన తరువాత అవకతవకలుంటే, బాధ్యులపై చర్య తీసుకోవడం జరుగుతుంది. 1-1-1984 నుంచి ఆహారపు రేట్లు పెంచడం జరిగింది?

శ్రీ జి. వెంకటస్వామినాయుడు :— అధ్యక్షా, రోగులు తీసుకునే భోజనం రెండు పూటలా ఇస్తున్నారా, ఒక్క పూటే ఇస్తున్నారా? గవర్నమెంటు హాస్పిటల్స్‌లో, రోగి రోజు తీసుకునే ఆహారం రుచి, శుచి, లేక అనారోగ్యానికి గురి అవుతున్న కారణంగా దీనిని గురించి ప్రభుత్వం ఏమైనా ఆరా తీస్తున్నదా? హాస్పిటల్‌లో ఆహార పదార్థాలు సప్లయిచేసే కంట్రాక్టర్ల తక్కువ రకము అహార పదార్థాలు సప్లయి చేస్తున్న విషయం వాస్తవమేనా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి : అధ్యక్షా, వాటిని గురించి నేను చాలా చోట్ల తనిఖీ చేయడం జరిగింది. అయితే చాలా చోట్ల అవి బాగానే వున్నాయి. కంప్లెయింట్స్ వచ్చిన చోట విచారణ జరిపి వారిమీద యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. అయితే రెండు పూటలా మధ్యాహ్నం, సాయంత్రం ఆహారం ఇవ్వడం జరుగుతూవుంది. ఇంకా కొన్ని చోట్ల రోగి పరిస్థితినిబట్టి బెర్రిడ్డు, పాలు ఇవ్వాలా లేక గ్రుడ్డు, పాలు ఇవ్వాలా ఏ విధమైన ఆహారం యివ్వాలో నిర్ణయించిన తరువాత వారికి ఆహార పదార్థాలు యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. రాజశేఖర్ (కంకిపాడు) :— అధ్యక్షా, ఇప్పుడు మన మంత్రిగారు తనిఖీ చేసినప్పుడు ఆహారం బాగానే వుందన్నారు. మరి మంత్రిగారు హాస్పటల్‌కు తనిఖీకి వస్తున్నారని తెలిసినప్పుడు రోగికి చాలా శుభ్రంగా, శుచిగా ఆహారం పెట్టడం జరుగుతూవుంది. విజయవాడ గవర్నమెంటు హాస్పిటల్‌లో కరప్షన్‌తో రోగికి సరైన ఆహారం యివ్వకుండా, ఒక గిన్నెడు పాయసిచ్చి మీకు ఆహారం ఇస్తున్నాం అనే దృష్టితో చూస్తున్నారు. దానిమీద ఎంక్వయిరీ చేసే విధానం ఏమైనా వుందా? అంతకుముందు మంత్రిగారితో గవర్నమెంటు హాస్పటల్స్‌లో చాలా కరప్షన్ జరుగుతూ వున్నదని, విచారణ చేయించమన్నాము. ఒకసారి వచ్చి సర్వే చేస్తా

శ్రీ ఎ. జి కృష్ణ :— అయిదు నిమిషాల ముందరే అక్కడక్కడా కంప్లంట్స్ వచ్చాయన్నారు. ఎక్కడెక్కడ నుండి వచ్చాయని అడుగుతున్నాను. వాటిగురించి వివరాలు లేవన్నది సరైన సమాధానమా అధ్యక్షా.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— జనరల్‌గా వచ్చిన కంప్లయింట్స్ అక్కడక్కడా..

శ్రీ ఎస్. ఇందర్‌సేనారెడ్డి :— హైదరాబాద్‌లో ఉన్న హాస్పిటల్స్‌లో నన్ను మెంబరుగా యాక్సప్ట్ చేయమని చెబుతున్నాను. సంవత్సరం క్రితం యాక్సప్ట్ చేయమని లెటర్ పంపించినాము. ఇంతవరకు యాక్సప్ట్ చేసినారా, లేదా? మీటింగ్ పున్నదా, లేదా తెలియదు. ఇక్కడేపున్న హాస్పిటల్‌లో ఒకరకమైన పరిస్థితి పుంది. ఎం. ఎస్. ఎ. లు హాస్పిటల్‌కు వెళ్ళితే కూడా కేర్ చేసే పరిస్థితిలో లేదు. ఎందుకంటేరీసెంట్‌గా 10-3-1984 న నా కొడుకును హాస్పిటల్‌కు తీసుకువెళ్లితే అర్ధగంట సేపు నిలబెట్టాడు, తప్ప ట్రీట్‌మెంట్ ఇవ్వలేదు. వాళ్లు పడుకునే రూములోనుండి బైటకు రాలేదు. క్యాజువాలిటీ అంటే వెళ్లగానే వెంటనే అయినపుషాలో ట్రీట్‌మెంట్ ఇవ్వవలసింది, అర్ధగంట అయినా రాలేదు. కాబట్టి ఈకమిటీని ఎప్పుడు వేస్తారు. దానిని సక్రమంగా నడవడానికి, చూడడానికి, ఈ కమిటీ రెగ్యులర్‌గా రోగులను కలవడానికి, ఏమైనా ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తారా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— త్వరలో ఆ కమిటీలను ఏర్పాటు చేస్తామని చెబుతున్నాను.

SCARCITY OF DRINKING WATER IN VISAKHAPATNAM CITY

248 —

*4198-Q.-Smt. G. Madhavi (Visakhapatnam) :— Will the Minister for Law & Municipalities be pleased to state :

(a) the steps taken by the Government to meet the water scarcity in the city of Visakhapatnam which is developing day by day ;

(b) whether there is any proposal with the Government to supply water to all the people in Visakhapatnam city by releasing water for one hour more at every point in Visakhapatnam City ;

(c) the steps being taken or proposed to be taken by the Government thereon ; and

(d) if not, the reasons therefor ?

న్యాయ, మునిసిపల్, పరిపాలన శాఖ మంత్రి శ్రీ వై. రామకృష్ణుడు :—

ఎ) ఈ కింది తెలియజేసిన చర్యలు తీసుకోవడమయింది.

1. పుల్లివీరు బ్యూరో వుకం 2-9-1983 తేదీ నుండి పనిచేయడం ప్రారం భించింది. అందుమూలంగా 20 లక్షల గ్యాలన్ల నీరు అదనంగా వదలడానికి వీలు కలిగింది.

2. పాడై పోయిన 60 బోరింగు బావులను సరిచేసి ఉపయోగంలోకి చేపడం జరిగింది.

3. నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న ప్రాంతాలలోను, నీటి సరఫరా జరగని ప్రాంతాలలోను వారి అవసరాలు తీర్చడానికి కొత్తగా 75 బోరింగు బావులను వేయడం జరిగింది.

బి) లేదండీ.

సి) నగరంలోని వివిధ ప్రాంతాలలో కొత్తగా 182 బోరింగు బావులను వేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

డి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీపతి. జి. మాధవి :— అధ్యక్షా, విశాఖ పట్టణం సిటీలో ఆరు లక్షల జనాభా కు 2 వందల 40 లక్షల గ్యాలన్స్ నీరు అవసరం అన్న విషయం వాస్తవమేనా? ఇన్ని గ్యాలన్ల నీరు అవసరం వుంటే కార్పొరేషన్ వారు ఎంత నీరు సరఫరా చేస్తు న్నారు? వాటర్ టాక్స్ కలక్ట్ చేస్తున్నప్పుకు ప్రజలకు తగినంత నీటిని సరఫరా చేయనప్పుడు టాక్స్ కలెక్ట్ చేయడం మాని వేస్తున్నారా? అలాగే ఈ నీరు కొన్ని ప్రాంతాలలో రెండుగంటలకో, మూడుగంటలకో వదులుతూ వుండడం వలన ప్రజలు అసౌకర్యానికి గురి అవుతున్న విషయం వాస్తవమేనా

-30 a m శ్రీ వై. రాజకృష్ణుడు :— మొత్తము విశాఖపట్నం సిటీకి దాదాపు 2.40 గాలన్ల నీటి సరఫరాకావాలి. డొమాస్టిక్ సప్లయికి 0.92 కోట్ల గాలన్లు యిస్తున్నారు. పరిశ్రమలకు 0.85 కోట్ల గాలన్లు సప్లయి చేస్తున్నాము. ప్రస్తుతం డిమాండ్ కంటె సప్లయి చాలా తక్కువ వుంది. 40 శాతం వరకే సప్లయి చేస్తున్నారు. అదనపు సోర్సెస్ కల్పించాలని ప్రయత్నం చేస్తున్నాం. పంచినీటి సరఫరా గాని, మిగతా సివిక్ ఎమినిటీస్ గాని కార్పొరేషన్ చేయవలసిన ఆవసరం వుంది. కొన్ని పెద్ద పెద్ద పైలట్ ప్రాజక్టులు, ఇటువంటి ఆగ్మెంటేషన్ స్కీములు తీసుకున్నపుడు ప్రభు త్వం కొంత ఆర్థిక సహాయం కార్పొరేషన్‌కు యిస్తుంది. పైపింగ్స్ విషయం గౌరవ సభ్యురాలు మెన్షన్‌చేశారు. ఆ పైపింగ్స్ ప్రకారమే వాటర్ రిలీజ్ చేయ డం జరుగుతున్నది. సప్లయి సోర్సెస్ తక్కువగా వున్నందువల్ల కొంత యిబ్బందిగా వున్నది. ఈ ఇబ్బందిని తీర్చాలని పైలట్ ప్రాజక్టులు చేత అప్ చేయడం జరుగు తోంది.

(b) if not, whether the Govt are considering to give pattas for the landless poor, and

(c) if so, when it will be given?

రెవెన్యూ శాఖమంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ :—

ఎ) అవునండి.

బి) ఈ ప్రశ్నకు తావులేదు.

సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎ. జి. కృష్ణ :— ఈ సర్వే నెంబరులో 50 ఎకరాల భూమిని పట్టాలు ఇచ్చిన వ్యక్తుల పేర్లు ఏమిటి? గోవిందు, ఆయన సోదరులను కలిసి 50 ఏకరాల భూమి పట్టా ఇచ్చారు. వారికి భూమిపున్న తరువాత ఎంతో పట్టాలు ఇచ్చారు. అక్కడపున్న ప్రజలు దాన్ని ఫిర్యాదు చేసిన తరువాత పట్టాలు కాన్సిల్ చేయాలన్నప్పుడు గోవిందు సరెండర్ చేశారు కాని ఆయన సోదరుడు సరెండర్ చేయలేదు.దానిని సరెండర్ చేసిన తరువాత మంత్రిగారి ప్రభావంవల్ల ఆర్. డి. ఓ. జాయింట్ కలెక్టరుపై పెర్షర్ తీసుకువచ్చి పట్టా ఇవ్వడం జరిగింది. అది వాస్తవమా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఎవరికి భూమి ఇవ్వబడిందో అది వారి స్వాధీనంలోవుంది. వారు అనుభవిస్తున్నారు.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— మంత్రిగారు కూర్చొని తెలిసి మాట్లాడుతున్నారో లేక తెలియక మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడంలేదు. యాక్చువల్‌గా గోవింద, ఆయన సోదరులకు పట్టాలు ఇచ్చాము. వాటి భూస్వాములు. గ్రామస్థులు ఫిర్యాదు చేయడంవల్ల పట్టాలు కాన్సిల్ అయినవి. తరువాత మంత్రిగారు అర్. డి. ఓ.పై పెర్షర్ తీసుకువచ్చి పట్టా ఇప్పించారు. పోలీసు ప్రొటెక్షన్ ఇచ్చి భూమి దున్నిస్తున్నారు. పట్టాలు కాన్సిల్‌చేసి పేదవారికి, హరిజనులకు ఇస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— గౌరవసభ్యులు వద్ద సరైన ఇన్ఫర్మేషన్ లేదు. నాకు కలెక్టరు ఇచ్చిన ఇన్ఫర్మేషన్ ప్రకారం 56 ఎకరాల 18 కుంటలు పదిమంది హరిజనులకు, ఒక ముస్లింకు కౌపుకు, ముగ్గురు బంజారా జాతి వారికి, ముగ్గురు వడ్డెవారికి, 21 గొండవారికి, 9 మంది గొల్లలకి, 3 తెలగలకు, ఒక ముదిరాజుకి, ఒక చాకలికి ఇచ్చాము. వారందరూ అనుభవిస్తున్నారు.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— పట్టాఇచ్చి, తరువాత కాన్సిల్‌చేసిన ఆ తరువాత పట్టా ఇచ్చిన మాట వాస్తవమా కాదా? ఎవరికి పట్టాలు ఇచ్చారు, ఎవరికి కాన్సిల్ చేశారు? ఎవరికి పట్టా ఇచ్చారు?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇట్‌ఈజ్ ఎ హైలీ ఇర్రెలివెంట్. రూ ఫామిలీ పట్టాలు ఇచ్చారా అంటే ఇచ్చామని చెప్పాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— రూల్స్‌కు వ్యతిరేకంగా పట్టాలు ఇచ్చారా అని వాళ్ళు అడుగుతున్నారు. అట్లా ఏమైనా జరిగిందా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— పలానా వారికి భూమి పంపిణీ చేశారా, పట్టాలు ఇచ్చారా అంటే ఫలానా వారికి పట్టాలు ఇచ్చాము అని చెప్పాను. వాళ్ళు అడిగిన ప్రశ్న దీనికి సంబంధం లేదు.

శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డి :— పట్టాలు ఇచ్చిన వారిలో భూస్వాములు ఉన్నారా? వారికి కాన్సిల్ చేశారా అంటే కాన్సిల్ చేయలేదని మంత్రిగారు చెప్పారు.

Let the Speaker note it. You kindly take action against the Minister, Sir. I am prepared for an enquiry in this matter.

మంత్రిగారు ఇంపర్‌ఫియర్ అయితే అయ్యి ఉండవచ్చు అని చెప్పగలరా?

Sri N Venkataratnam :- Sir, Point of Order, It is by-passing of Rule 305, Sir.

Here is a clear allegation against the Minister.

ఎవరిమీద ఎలిగేషన్ చేసినప్పటికి స్పీకర్‌గారి పర్మిషన్ తీసుకొని చేయాలి.

It is a clear allegation. It cannot go into records.

(INTERRUPTIONS)

పట్టాలు కాన్సిల్‌చేస్తే మంత్రిగారు ఇన్ఫ్లూయన్స్ ఉపయోగించి ఆర్. డి. ఓ. చేత స్టే ఇప్పించిన మాట వాస్తవమా అని ప్రశ్నించారు.

(INTERRUPTIONS)

Sri M. VENKAIAH NAIDU :- Mr. Venkataratnam, is a senior Member, Sir. Here, Sir, number of allegations are made in this House and replied too. In this particular case, I do not have any knowledge. Mr. Govardhana Reddy made certain allegations against the Hon'ble Minister and the Hon'ble Minister is here in the House and he is having every right to accept or refute the allegation. We cannot prevent any Member from making any allegation -or giving some information to the House in the name of the Rules. We cannot prevent the Minister also to give the information to the House.

Sri S. JAIPAL REDDY :- I do not know how Mr. N. Venkataratnam is interpreting the Rule 305. Rule 305 refers to such persons who are absent in the House, and the Minister is there to answer. Here, no allegation is made but only a question is put with an implied allegation. The Minister is perfectly here to reject the allegation.

Sri N. VENKATARATNAM :- Sir, RULE-305, reads as follows.

"No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned.

Provided that the Speaker may at any time prohibit any member from making such allegation if he is of the opinion that such allegtion is derogatory to the dignity of the House or that no public interest is served by making such allegation."

So, we are governed by certain rules. The rule is very clear and we have to follow the Rules. No member can make an allegation against the Minister without intimation to the Speaker or the Minister and since it is an allegation by the Member, it cannot be allowed. When once it is allowed, it must be expunged from the records. I request the Hon'ble Deputy Speaker a clear ruling on this, because it has often been coming up. I want a clear ruling from the Chair.

శ్రీ ఏ. మహేంద్రనాథ్ :— గౌరవసభ్యుడు చేసిన ఆరోపణ సత్యదూర మైనది. దానిలో ఏ మాత్రం నిజంలేదు. నేను పంపిన చేసింది సర్వే నెంబరు 407.....

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— పదం దూషణ ప్రకారంగానే పోవాలన్నారు వెంకటరత్నం గారు. దూషణ గురించి అంత గట్టిగా పెర్సిస్ చేస్తే క్వశ్చన్ అవరులో

there cannot be a point of order.

He is just coming to the rescue of Hon'ble Minister.

When certain allegations are made in the House against corrupt officials about their alleged corruption, since they will not be in the House, there will be no body to defend them.

నేను అనేది సభలో లేవటువంటి వారిని రక్షించడానికి సిద్ధపడరు. సభలోనే వుండి చెప్పుకుండి, కండ్లు వుండి నోరు వుండి చెప్పడానికి అవకాశం వుండే వ్యక్తులకు మీరు ఎందుకు అడ్డం వస్తున్నారు.

The Minister is capable and he can give reply and he is capable of replying to any question.
పనం హౌస్‌లో యిలాంటి కొత్త పద్ధతులు తీసుకురాకూడదు. వెంకటరత్నం గారు ఒకసారి అని చెప్పారు. ఒకసారి కాదు అనేక పర్యాయాలు ఎన్నో విషయాల మీద తీవ్రాతి తీవ్రమైన ఆరోపణలు చేయబడినవి. నిన్న గాక మొన్న అసెంబ్లీలో రాజశేఖర రెడ్డిగారి విషయం చర్చకు వచ్చింది. అది రిలవెంటా యిర్రెలవెంటా అనేది ప్రక్కకు పెట్టినా రాజశేఖర రెడ్డిగారు సమాధానం చెప్పుకున్నారు.

because, some thing was said about his brothers.
లేదనుకోండి.

Supposing, Mr. Rajasekhara Reddy is not here.
Then, what will happen?
లేకపోతే వారిని వదలి వేస్తాం. మీరు టూరు చదివి వినిపించారు. ఎగెనెస్ట్ ఎనీ పర్సన్ అని వుంది. అంటే ఆంధ్రప్రదేశ్‌లో వుండే ఎవరి మీద కూడ యీ అసెంబ్లీలో మాట్లాడడానికి లేదు. ఆరోపణలు చేయడానికి లేదు. హౌస్ క్లోజ్ చేసుకొని యింటికి పోవడం మేలు.

That is what going to happen.

శ్రీ పి. గోవర్ధన రెడ్డి :— నేను మినిస్టరు గారిని ప్రత్యేకంగా చార్జ్ చేయలేదు. ఈ క్వశ్చన్‌కు సంబంధించిన ఉప ప్రశ్న.

It should go into records. Tomorrow, I should move a privilege against the Minister.
ఆ సర్వే నెంబరులో ఎవరికి క్యాన్సిల్ కాలేదు. ఆర్ డి ఓ స్టే యివ్వలేదు, స్టే యిచ్చినతనికి పోలీసు పొటెక్షను యిచ్చి ఆ భూమిని దున్నిస్తలేరని మంత్రిగారు చెబుతున్నారు. మంత్రిగారు చెప్పింది కరక్ట్ అయితే యిటీజ్ ఆర్ రైట్. కరక్ట్ కాకపోతే

you have to admit the privilege motion against this Minister and the House should take action against the Minister.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— గౌరవసభ్యులు ఎక్కడి నుండి మాట్లాడుతున్నారో ఏమో ఆ యిన్ఫర్మేషను నాకు తెలియదు. నాకు వచ్చిన ప్రశ్నలో సర్వే నెంబరు 407 లో అక్కడున్న వారికి పట్టా యిచ్చారా లేదా అని అడిగారు, పట్టాఇచ్చారు, ఫలానా వారికి అనిచెప్పాను. అది గాకుండా వారు యింకేమైన ప్రశ్నిస్తే అది యిర్రెలవెంటు. వేరే ప్రశ్న వేస్తే చెబుతాను.

మిస్టరు డిప్యూటి స్పీకర్ :— పట్టా యిచ్చిన తరువాత వారి పొసెషనులోనే ఉందా?

వారి క్వశ్చన్ ఏదుంటే, యిల్లీగల్ ఎవైనే మెంటు జరిగినట్లు ప్ల ఆపట్టాను కాన్సరే షను చేయాలన్నపుడు ఆర్. డి. ఓ. కు చెప్పి మీరు ఏ చైనా స్టే యిప్పించారా అనేది.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— కలక్టరుగారు నాకు అందజేసిన ఇన్ఫర్మేషను ప్రకారము యీ భూమి మీద ఎవరికైతే వస్తా యిచ్చారో వారి స్వాధీనములోనే వుంది, వారే అనుభవిస్తున్నారనేది యిన్ఫర్మేషను.

శ్రీ పి. గోవర్ధన రెడ్డి :— నేను అడిగిన యిన్ఫర్మేషను

let him varify and take immediate action Let this question de postponed.
ఎన్నో క్వశ్చన్స్ పోస్టపోన్ చేశాము. కాబట్టి యిది పెద్ద విషయం కాదు. రేపు మార్నింగ్ కలిపోను చేసి కుర్చీతో మాట్లాడితే he can give the correct information.
కుర్చీ పాకే చేసిన యిన్ఫర్మేషను చెబుతున్నాను అన్నారు. అది నా నియోజక వర్గానికి సంబంధించిన విషయం, ఆ వ్యవహారం నాకు సంబంధం వుంది. నాకు తెలుసు కాబట్టి అథెంటిగా చెబుతున్నాను. మంత్రిగారి వద్ద యిన్ఫర్మేషను వేరే ప్రశ్న వేయండి అంటున్నారు. ప్రతి ఉపప్రశ్న కూడ వ్రాయాలంటే ఒక్కో ప్రశ్న క్రింద 20 ఉపప్రశ్నను వ్రాసి పంపించాలి. అధ్యక్ష, తమరు మాకు ప్రొటెక్షను యివ్వాలి.

He must answer my question. It is a relent supplementary. కుర్చీగారు యిలాకంటే ఎక్కువ యిన్ఫర్మేషను అంటున్నారు: నేను అడిగింది ఉప ప్రశ్న కదా? కాదంటే తోసిపుచ్చండి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— మీరు ప్రశ్న వేసినంతవరకు వారు జవాబు తెప్పించుకున్నారు. ఏమైనా యిల్లీగల్ ఎవైనే మెంటు జరిగిందా అంటే దానికి వారు అన్సరు తెప్పించుకుంటారు.

శ్రీ పి. గోవర్ధన రెడ్డి :— వారు యీ ఉప ప్రశ్న వస్తుంది అని ఎక్స్పెక్ట్ చేయాలి.

If he canot expect that supplementary, he is not fit to be a Minister,

We are having a right to put a supplementary.
అది మా హక్కు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— వారు చేసే ఆరోపణలకు ఎలాంటి ఆధారాల

లేదని పునవి చేస్తున్నారు. వాు ఆడిగినటువంటి ప్రశ్న హైరీ యిర్రెలవెంటు. దీనికి సంబంధం లేదు. వేరే ప్రశ్న వేయవనండి.

శ్రీ బి. సుబ్బయ్య :— ఒకసారి ల్యాండ్ ఎసైన్‌మెంటు చేసిన తరువాత కూడ దానిమీద ఏమైన కంప్లేటు వస్తే యిల్లీగల్ ఎసైన్‌మెంటు చేశారని, ల్యాండ్ ఎసైన్‌మెంటు కమిటీ భావిస్తే దానిని క్యాన్సల్ చేయడానికి రికమండు చేసే హక్కు ఆ కమిటీకి వుంది. ఈ విషయంలో ల్యాండ్ ఎసైన్‌మెంటు కమిటీ ఇల్లీగల్ ఎసైన్‌మెంటు చేశారనే వుద్దేశముతో రికమండు చేయడం జరిగింది. దానిమీద ఆ భూస్వామి ఆర్. డి.ఓ. వద్దకు వెళ్ళి స్టే తీసుకోవడం జరిగింది. అందుకని యిక్కడి నుండి ఒక ఐ. ఎ. ఎస్. అధికారిని పంపించి పూర్తిగా ఎంక్వయిరీ చేయించి చర్య తీసుకుంటారా? పోలీసు ప్రొటక్షన్ తో అక్కడ వుండే హరిజనులమీద కేసులు పెడుతున్నారు. దీనిని క్యాన్సల్ చేయకుండా ఆపడం అంటే ప్రభుత్వం ల్యాండు లార్డ్స్ కొమ్ముకాస్తున్నట్లువుంది. ఇప్పటికైనా దీనిమీద సమగ్రమైన దర్యాప్తు జరిపించడానికి ఒక ఐ. ఎ. ఎస్. ఆఫీసరును పంపిస్తారా? ల్యాండులెస్ పూర్‌సఫర్ అవుతున్నారు. క్యాన్సల్ చేయడానికి రికమండు చేయబడి వుంది. దానిమీద ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అది సెపరేట్ క్వశ్చన్.

10-00 a.m శ్రీ పి. గోవర్ధనండ్డి :— ఇచ్చటి నుంచి అడిగిన ప్రశ్నలకు దీనిలో ఉన్న వాటికే జవాబు యివ్వబడుతుంది. సప్లిమెంటరీస్‌కు జవాబులు యివ్వబడవు అని చెప్పండి. అటువంటప్పుడు యీ హాఫున్ యెందుకు? యిచంతా యెందుకు? మంత్రిగారు యీ కులం, ఆ కులం చదువుతున్నారు. రెడ్లు, వెలమలు, కమ్మవారు తప్ప భూస్వాములు యెవరూలేరా? మంత్రిగారు యీ పేర్లు చదవడం కాదు. దీనిలో 5 ఎకరములు కంటె యెక్కువ భూమి ఉన్నవారికి భూమి యివ్వబడదనేది. there is rule. 5 ఎకరములు కంటె యెక్కువ ఉన్నవాు చాలామంది ఉన్నారు. they heve giver to bodies. Bodies have been cencelled. మీరు అర్.డ.ఓ.కు చెప్పి అతని మీద ప్రెషరైజ్ చేసి స్టే యిప్పించినారు. మీకు జ్ఞాపకం లేకపోవచ్చును.

The entire matter has to be proved.

FIRE ACCIDENT IN GUNTUR

* 250—

3673 Q—Sri Nissankararao Venkataratham :-Will the Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that there was a fire accident in Guntur on 4-11-83 in which 7 people died;

(b) whether the place of accidont is very near to Lalapet Police Station and it is duo to allowing unlicensed cracker shops, and

(c) the action taken against any one in this regard and if not, the reasons therefor?

(శ్రీ పి. మహేంద్రనాథ్)

ఎ. అవును.

బి. ఆ ప్రమాదం జరిగిన స్థలం లాలాపేట పోలీసు స్టేషను నుండి 35 గజముల దూరం ఉంది.

సి. పోలీసు ఆ కేసు నమోదు చేసింది. మెజిస్టీరియల్ దర్యాప్తుకు కూడా ఉత్తర్వులు యివ్వబడినాయి. గుంటూరు సబ్ డివిజినల్ మెజిస్ట్రేట్ విచారణ జరుపుతున్నారు

శ్రీ ఎన్. వెంకటరత్నం :— మినిష్టరుగారు మేము వేసిన ప్రశ్నకే జవాబు చెబుతున్నారు. ఈ ప్రశ్నలో ఆదుకాణాలకు అక్కడ అనుమతించడంవల్ల ప్రమాదం సంభవించిందనేది ప్రశ్న. కాని అక్కడకు, యిక్కడకు యెంత దూరం అనెది ముఖ్యం కాదు. ఈ దీపావళి మందులు దుకాణాలు పెట్టుకోవడానికి ఊరికి చివర, సర్కిమాదంలేని చోట పోలీసు డిపార్టుమెంటు నుంచి పైర్ డిపార్టుమెంటునుంచి నుంచి పర్మిషను తీసుకున్న తర్వాత ఎలా చేయడం జరుగుతుంది. కాని యిది లాలాపేటలో పోలీసుస్టేషను పక్కనే యీ దీపావళి మందులు అమ్ముతున్నారు. దీనికి యెట్లా అనుమతి యిచ్చినారు? ఎవరు అనుమతి యిచ్చినారు? వారిపైన యేమి చర్యతీసుకున్నారని అంటే కేసు నమోదు చేసి ఎస్.డి.ఎం.గారు విచారణచేస్తున్నారు అన్నాడు. కేసు యెవరి మీద నమోదు చేసినారు? ఇందులో పాయింట్ యేమిటంటే పోలీసు స్టేషను పక్కనే యీ క్రేకర్స్ అమ్మడానికి యెట్లా అనుమతి యిచ్చినారు? యెవరూ అనుమతించకపోతే పోలీసుస్టేషను పక్క వీటిని యెందుకు అమ్ముతారు? దీనికి బాధ్యులు యెవరు? ఇందులో ఏడుగురు చచ్చిపోయినారు. ఈ లాలాపేట పోలీసుస్టేషనుకు యిన్‌చార్జి, దిహేడ్ యీజ్ది యిన్స్‌పెక్టరు, యీయనకు తెలియకుండా యీ దుకాణం పెట్టడానికి వీలులేదు. ఈయన మీద యేమైనా చర్య తీసుకున్నారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, ఇది హోమ్ డిపార్టుమెంటుకు సంబంధించిన సమాచారం. పొరబాటున యిది రెవెన్యూ డిపార్టుమెంటుకు పంపించినారు. కాబట్టి అధ్యక్షులవారు దీనిని హోమ్ డిపార్టుమెంటుకు రిఫర్ చేస్తే వారికి తగిన సమాచారం అందించడానికి వీలవుంది.

Mr. Deputy Speeker :- The question is postponed.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—.....వ్యవసాయ మినిష్టరుగారు లేనట్లున్నారు ఎస్. ఎన్. క్యు 250—ఎ తర్వాత తీసుకుందాము.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— వ్యవసాయ మినిష్టరుగారు ముఖ్యమంత్రి గారితో డిస్కషన్‌లో ఉన్నారు. ఇప్పుడే వస్తారు.

Sri M. Venkiah Naidu :- It is very bed to have discussions when the House is in Session. What exeetly are the reesons for his absence? His duty to the House is ihe primary one.

Mr. Deputy Speaker :- It is a policy decision.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— పాలసి నిర్ణయాలు హౌస్ జరిగేటప్పుడు డిస్కషన్ చేసేది, మిగిలిన టైములో యేమి చేస్తాడు? మినిష్టరుగారు యెందుకు ఆలస్యం అయిందో ఎక్స్‌ప్లెయిన్ చేయాలి.

Sri S. Jaipal Reddy ;- The Minister should say what he is discussing and how it was more importent than answering the question.

శ్రీ కె. జానారెడ్డి :— ఇవి తెలియపరచిన వెంటనే వస్తూనే ఉన్నాను. నాకు మీటింగు ఉందని యిదివరకే మనవి చేసినాను.

Sri M. Venkaiah Neidu :- How can there be meeting?

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్ష, నేను నెగ్లెక్ట్ చేయడం కాని లేక తప్పించుకోవడం అనే పరిస్థితి యెక్కడ వచ్చింది? నేను వెళుతున్నప్పుడు రిక్వెస్ట్ చేసినాను. అక్కడ రాయలసీమ వాటర్ మీద డిస్కషన్ వస్తున్నది కనుక నేనక్కడ ఉండవలసివచ్చి ఉన్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— చర్చ రాయలసీమ వాటర్ మీద కాని, లేక పోతే అమెరికాతో ఒప్పందం మీద కాని దేనిమీద అయినా చర్చ జరిగేటప్పుడు హౌసులో ఉండాలి, బయట ఉండరా?

I request the Hon'ble Deputy Speeker to give a ruling whether the Minister should be in the House or not when his business is in the House?

Mr. Deputy Speeker :- He must be in the House.

ఇప్పుడు మినిష్టరుగారు జవాబు యిస్తారు.

SHORT NOTICE QUESTOINS AND ANSWERS

250-A

MISAPPROPRIATION OF CEMENT IN WARANGAL MARKET COMMITTEE

S N Q No. 4336 - G . Sri M Venkaiah Naidu . Will the Minister for Agriculture be pleased to state :

a) whether it is fact that 1100 bags of cement were misappropriated by the staff in Warangal Agricultural Market Committee ,

b) whether it is also a fact that the Marketing Commissioner ordered enquiry into this affair during December, 1983 ; and

c) if so, the action taken ; if not, the reasons thereof?

(ఎ, బి) మార్కెటింగు అభివృద్ధి కమీషనరు, మార్కెటింగు శాఖ డైరెక్టరు ప్రాథమిక విచారణకు ఉత్తరువు చేయగా, మార్కెటింగు శాఖ డైరెక్టరు కార్యాలయంలో పనిచేస్తున్న జాయింటు డైరెక్టరు – II 30-12-1983 తేదీన విచారణ జరిపారు. వరంగల్లులోని వ్యవసాయ మార్కెటు కమిటీ వారు నిర్వహించే సిమెంటు స్టాకు రిజిస్టరులో 1100 బస్తాల సిమెంటును సంబంధించిన లెక్కలు చూపనట్లు కనుగొనడం జరిగింది.

సి) ఈ విషయంలో క్రిమినల్ కేసువున్నట్లు రుజువైన దృష్ట్యా వరంగల్లులోని వ్యవసాయ మార్కెటు కమిటీ సిమెంటుస్టాకు రిజిస్టరు నిర్వహించే లోయరు డివిజను గుమస్తా శ్రీ పి. వి. సంపతిరావును, సహాయ కార్యదర్శి శ్రీ కె. చంద్రయ్యను మార్కెటింగు అభివృద్ధి కమీషనరు, మార్కెటింగు శాఖ డైరెక్టరు సస్పెన్షనులో ఉంచారు. సిమెంటు స్టాకు లెక్కలు చూపవలసిన కాలంలో స్పెషల్ గ్రేడు కార్యదర్శిగా వరంగల్లు వ్యవసాయ మార్కెటు కమిటీలో పనిచేసిన శ్రీ ఎ. వెంకన్న గౌడ్ కూడా ఆ సిమెంటు స్టాకు కనిపించకుండా పోవడానికి బాధ్యుడైనందువల్ల ఆయనను దూరస్థలానికి, అంటే అదిలాబాదుకు బదిలీ చేయడం జరిగింది.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :–ఆధ్యక్ష , వరంగల్లు నుంచి అదిలాబాద్‌కు పంపించినామన్నారు. అక్కడ సిమెంటు ఫ్యాక్టరీ ఉంది కాబట్టి అక్కడకు పంపించినారా? ఈ సిమెంటు యీ విధంగాకొరత యేర్పడిన విషయం ప్రభుత్వ దృష్టికి యెప్పుడు వచ్చింది? ఈ సిమెంటు స్టాకు ఉన్నది ఉన్నట్లుగా ఉండడానికి సంబంధించినటువంటి అధికారులు వారిహోదాను యేమిటి? వారిపైన యింతవరకు తీసుకున్న చర్య యేమిటి?

శ్రీ కె. జానారెడ్డి :– 30-2-1983 న ప్రభుత్వ దృష్టికి వచ్చింది. 3-1-1984 న

ఆంకే 4 రోజులలో దీనిని ఎస్టాబ్లిష్ చేయడం జరిగింది. వెంటనే సస్పెండు చేయడం జరిగింది. దీనిలో ఒక ఎస్. డి. పి. సంపత్ కుమారును, అసిస్టెంటు కార్యదర్శి చంద్రయ్యను పిలిపించి సస్పెన్షన్‌లో ఉంచడం జరిగింది. ఆ తర్వాత అంతకు ముందు ఉన్నంటువంటి అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ మార్కెటింగ్ స్పెషల్ గ్రేడు సెక్రటరీ యెవరయితే ఉన్నారో వారు యీ కేసు నిన్న విచారణ జరుగుతున్న నాటి కంటె ముందరనే మెమరాండం గత కొద్ది మాసాల క్రితమే టార్నిఫర్ చేయబడి ఉన్నారు. కాబట్టి డైరెక్టుగా వీరిపైకి సంబంధం ఉందని పై అధికారి అయినప్పటికీ అతను సూపరవైజింగ్ చేయడంలో బాధ్యత ఉందని పైకి మాఫీసీగా కనుక్కోవడం జరిగింది.

అందువేత మొదట బదిలీచేస్తారా, డైరెక్టుగా సంబంధమున్న ఇద్దరిని సస్పెండు చేస్తూ, రెగులర్ ఎంక్వయిరీకి ఆర్డరు చేయడం జరిగింది. రెగులర్ ఎంక్వయిరీ స్టార్ట్ అయింది. రిపోర్టు రాగానే, ఎవరు బాధ్యులో వారిమీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్. జయపాల్‌రెడ్డి :— 1100 పిటిషన్లు సంచులు అదృశ్యమైతే ఒక ఎస్.డి.సి. కారణం అని పర్చియూఫీసీ వుందని చెప్పేది పొరపాటైన విషయం. ఎన్నో విషయాలు మనము హౌస్‌లో చూస్తూనే ఉన్నాము. ఎంత పెద్ద స్కాండలయినా తుదకు కారకునిగా ఎస్.డి.సి. మీద పెట్టడం పొరపాటు పద్ధతి. బదిలీ చేయడం, సస్పెండ్ చేయడం సరియైన పనిష్‌మెంట్ కాదు. తప్పు గ్రేవ్ అయినపుడు, ఆనాడు సెక్రటరీగా వున్న వ్యక్తికూడా, అంతకు ముందే బదిలీ అయినా కూడా అతనిని బాధ్యునిగా పెట్టవలసిన అవసరముంది. దానిని ప్రభుత్వము గుర్తిస్తుందా? ఇలా తప్పులు చేసిన వారెందరిని అరికాలుతే వుపశమ కారణం ఏమిటి?

Is Adilabad a modern version of Andamans?

శ్రీ కె. జానారెడ్డి :— లోయర్ వాళ్ళను బాధ్యులను చేయడం, పైవాళ్ళను చేయూడదనే ఉద్దేశముకాదు. పెద్దవాళ్ళను వదలిపెట్టే సమస్యలేదు. ఎప్పటి కప్పుడు అధికారులు సూపర్‌వైజ్ చేసి, వెంటనే చెక్ చేసినుంటే ఈ పరిస్థితి దాపురించకపోవుననేది ప్రభుత్వ ఆలోచనలోవుంది.

శ్రీ ఎన్. జయపాల్‌రెడ్డి :— సూపర్‌వైజ్ సమస్యకాదు. 1100 పిటిషన్లు సెక్రిటరీకి తెలియకుండా, ఏ అసిస్టెంట్ సెక్రిటరీనో, ఎస్. డి. పి.నో దొంగిలించే పరిస్థితి ఎప్పుడు కూడా ఉత్పన్నముకాదు. అందులో డైరెక్టుగా పెద్ద వాళ్ళకు బాధ్యతవుంది. వారిపైన ఏమి చర్య తీసుకొంటున్నారు?

శ్రీ కె. జానారెడ్డి :— ఈ బస్తాలు ఈ డిపార్టుమెంటు నుండి పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంట్ వారికి బదులు యివ్వడం జరిగింది. వారు తీసుకొన్న 2 వేల బస్తాలు మా డిపార్టుమెంటుకు తిరిగి యివ్వడంలో అప్పుడు 10,బస్తాలు అపుడు 5 బస్తాలు ఈ విధంగా అంచల వారిగా వారి దగ్గర ఆవైలబిలిటీని బట్టి ఇచ్చేవాయ. ఇచ్చినపుడల్లా రిసీవ్ చేసుకొని స్టాకు రిజిష్టరు మెయిన్‌టెయిన్ చేసుకోవలసిన బాధ్యత అక్కడున్న ఎల్.డి.సి. బాధ్యతగా వుందని నిర్ణయం చేశాము. ఆ విధంగా వారినుండి తీసుకొన్న బస్తాలకు, అక్నాలెడ్జిమెంట్ అసిస్టెంట్ సెక్రెటరీ నుండి కొన్నిటికి, ఎల్.డి.సి. నుండి కొన్నిటికి తీసుకొన్నట్లు వారి దగ్గర వుంది. వీరి రిజిష్టరులో అక్కౌంట్‌చేసి, అందులో పెట్టినట్లు లేదు. అందుచేత వీరిద్దరు ప్రధాన కారకులుగా వుండి, రిజిష్టరులో మెయిన్‌టెయిన్ చేయకుండా, స్టాకు రూములో 'నిల్" వుందని చెప్పారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— డిటెయిల్స్ చూచి ఆన్సర్‌చేస్తే క్వాస్టికేషన్స్ అన్నీ పోతాయి.

శ్రీ ఎన్. జయపాల్‌రెడ్డి :— నేను అడిగిన ప్రశ్నకు పూర్తి సమాధానము వచ్చిందా చెప్పండి. మీ అదిలాబాదుజిల్లా సంగతి ఎమయింది? అదిలాబాదు అంటే ఎ మాడరన్‌వర్సస్ ఆఫ్ అండమాన్స్‌నా? రెండవది స్పెషల్ సెక్రెటరీకి బాధ్యత వుంది కదా? వారిని వెంటనే సస్పెండ్ చేస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— వీరిద్దరికి డైరెక్టుగా సంబంధముందని వెంటనే చర్య తీసుకోవడం జరిగింది. వాళ్లు అంతకు ముందే కొద్ది మాసాల క్రిందట ఇక్కడలేకుండా బదిలీ, దూరంగావుంచి, అడ్డులేకుండా చేయాలనే ఉద్దేశ్యముతో ఇపుడు రెగులర్ ఎంక్వయిరీ స్టార్ట్ చేయడం జరిగింది. అతని మీద ఎంత వరకు బాధ్యతవుందో, చూచి తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ప్రభుత్వపు లెక్క ప్రకారం రూ. 4 లక్షలకు పైగా విలువ చేస్తుంది. కాని బయట లెక్కకు సంబంధించినంత వరకు 8 లక్షల రూపాయలు విలువ కలిగిన పాత్రివర్టీ అది. దాన్ని మిస్‌యూజ్ చేశారు. వారిద్దరి స్థిరచరాస్తులను వెంటనే సీలు చేయడానికి, కనీసము వాళ్ళు వేరే విధంగా మార్చుకుండా వుండే దానికి ప్రభుత్వము చర్యలు తీసుకొంటున్నదా? సిమెంటు కరిగి పోతే మరలరాదు. డబ్బు వసూలు చేయటానికి వారి ఆస్థులను స్వాధీన పరచుకుంటారా?

శ్రీ కె. జానారెడ్డి :— తప్పకుండా చర్య తీసుకుంటాను.

శ్రీ మొహమ్మద్ రజబ్ ఆలీ (గుల్బర్గా) :— ఏరంగర్ మార్కెట్ కమిటీలో ఇంతకు క్రితం కూడా ఆనేకం దుర్వినియోగానికి సంబంధించిన కేసులు రావడం మంత్రిగారికి తెలుసా? ఎందుకంటే అందులో వారుకూడా భాగస్వాములే ఇక్కడ కూడా. వారు చాలా పాపర్టీ చేసుకొన్నారు. ఇది చెయ్యి రాకెట్‌గా వుంది. ఇక్కడ మార్కెట్ కమిటీ చాలా అధ్వాన్న స్థితిలోవుంది. అధికార దుర్వినియోగము జరుగుతున్నది. పాపర్టీమాక్షన్ తీసుకోకపోతే మార్కెట్ కమిటీని పరిహద్దము చేయండి. దుర్వినియోగానికి సంబంధించి, అనేక కేసులు వచ్చినా, బూటకపరిచేలాగా అయినా, ఇవి మార్చకం, లేదా సస్పెండ్ చేయకం, తిరిగి లాస్ట్‌లో రీయింస్టేట్ చేయకం జరుగుతున్నది. వెంటనే చర్య తీసుకోకపోతే పర్యవేక్షణ దాధ్యత వహించవలసి వుంటుంది. ఆపిలావాపకిర్లాం బయిరీదేస్తే, అవి అండమాన్‌దీపులా అని జయప్రకాశ్‌రెడ్డిగారు అన్నారు. ఈ సందర్భంలో ఒకటి గుర్తు వస్తున్నది. "షహనాజ్" అనే పెద్దపులి చనిపోయి గర్భములో వుంటాయి? అంటే అక్కడి అడవులు అంత దట్టమైన అడవులు అన్నమాట. అలాంటివి వున్నవుకు, ఉందులో ఒక సామెత వుంది. ఒక ఉపమానము వుంది.

[illegible]

ఒక రకంగా అది ఒక అండమాన్ దీవి. అయితే ఈ విషయంలో ఏమి చెబుతారు? ఈ ఫార్మ్‌కు ఒకా రాకెట్ మూలాన జరుగుచున్నది? వీళ్ళు మంచి అస్తులను సంపాదించి, కోట్లకు పడగలెత్తారు. దీనికి పర్మనెంట్ సొల్యూషన్ ఏమిటని అడుగుతున్నాను?

శ్రీ కె. జానారెడ్డి :— వారి అక్రమ చర్యలన్నిటిని పరిశీలనచేసి, వెంటనే చర్య తీసుకుంటాము. ఇంకనూ వివరాలు సభ్యులకు తెలిసివుంటే మాకిస్తే వెంటనే చర్య తీసుకొంటాను. ఇపుడు వారికున్న ఆస్తులను కనిపెట్టి, పూర్తిగా డబ్బు వారినుండి వసూలు చేసిన తరువాతనే, వారి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

PERMISSION TO CONSTRUCT A NEW BUILDING IN THE PREMISES OF PARAMESWARI AND MAHESWARI THEATRES

250-B

S N. Q No. 4337-F :- Sarvasri Vasantha Nageswara Rao, P. Chandrasekhar, T. Seetharam (Amadalavalasa), M.Narasimhulu (Alair), Smt. G. Madhavi and Sri D Satyanarayana (Nizamabad) : Will the Minister for Law and Municipalities be pleased to state :

(a) whether permission was accorded under the rules for the construction of a building for a Bank and a Hotel in the premises of Parameswari and Maheswari Theatres at Kachiguda Cross Roads ;

(b) whether it is a fact that due to this construction, the movement of the public will be still more difficult on account of the heavy rush already being experienced ; and

(c) if so, the action proposed to be taken by the Government?

మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ వై. రామకృష్ణుడు :—

ఎ) లేదండీ. ఆ స్థలం ఆ థియేటర్ల ఆవణలో లేదు.

బి) అవునండీ. రోడ్డు వెడల్పు చేసేందుకు ఆ స్థలం యజమానులు సహకరించిన దృష్ట్యా వారికి అనుమతి ఇవ్వడమయింది.

సి) అక్కడ రోడ్లను వెడల్పు చేసిన తరువాత రాకపోకలు ఎట్టి అవరోధం లేకుండా సులభంగా జరుగుతాయి.

శ్రీ వి. నాగేశ్వరరావు :— మొదటి ప్రశ్నకు లేదని అన్నారు. ఇది ఆశ్చర్యకరంగా వుంది. ఒకసారి మంత్రిగారు ఆ ప్రాంతానికి వస్తే పరమేశ్వరి, పరమేశ్వరి టాకీస్ ఉన్న ఆవరణ తెలుస్తుంది. అక్కడి కట్టడాలను కట్టడానికి ఎవరు పర్మిషన్ యిచ్చారు? ఎవుడు యిచ్చారు? ఎలా యిచ్చారు?

శ్రీ వై. రామకృష్ణుడు :— నేను కూడా చూడడం జరిగింది. కాకపోతే ఫిజికల్‌గా ఒకచోట వున్నట్లుగా కనబడినప్పటికీ, రికార్డు ప్రకారం, ప్రెమిసెస్ వేరు వేరుగా ఉన్నాయని చెప్పడం జరిగింది. పర్మిషన్ 16-5-1983 మునిసిపల్ కార్పొరేషన్ యివ్వడం జరిగింది.

శ్రీ వి. నాగేశ్వరరావు :— మునిసిపల్ కార్పొరేషన్‌కు కట్టడాలకు పర్మిషన్ యివ్వడానికి ఎగ్జమ్షన్స్ యివ్వడానికి రైట్ ఉందా?

శ్రీ వై. రామకృష్ణుడు :— కార్పొరేషన్లు సంబంధించినంతవరకూ మునిసిపల్ కార్పొరేషన్‌కు పర్మిషన్ ఇవ్వడానికి పవర్ ఉంది. రిజక్షన్స్, ఎగ్జంప్షన్స్ ఇవ్వడానికి వారికి పవర్ లేదు. గవర్నమెంటు అది చేయాలి.

శ్రీ ఏ. నరేంద్ర (హిమాయత్‌నగర్) :— రెండవ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఒకవేళ రోడ్లు వైడెన్ చేయడానికి లాడ్జు యజమానులు సహకరిస్తే వారికి పర్మిషన్ ఇవ్వవచ్చు అన్నారు. యజమానులు సహకరించారా? అసలు రోడ్లు వెడల్పు చేయడానికి తగిన స్థలం ఉందా? అసలా యజమానులు సహకరిస్తే ఎప్పటిలోగా రోడ్లు వైడెన్ చేస్తారు?

శ్రీ వై. రామకృష్ణుడు :— ఈ కేసును సంబంధించిన విషయాలు మీవి నా దగ్గర ఇన్‌ఫర్‌మేషన్ ఉంది. వాని మీగతా విషయాలమీద ఇన్‌ఫర్‌మేషన్ లేదు. ఇప్పుడు 236 చదరపు గజాల వరకూ ఆ హోటల్ యజమానులు మునిసిపల్ కార్పొరేషన్ వారికి స్థలం ఇవ్వడం జరిగింది. ఇప్పటి పరిస్థితి ఎట్లా ఉందనేది నేను చెప్పలేదు. సాధ్యమైనంతవరకు రోడ్లు వెడల్పు చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఏ. నరేంద్ర :— పరమేశ్వరీ టాకీసు ఉన్న కాలీగూడా చౌరాస్తా బిజీ జంక్షనని మంత్రిగారు, యిక్కడ అందరూ ఒప్పుకున్నారు. ఆ సినిమాహాలు ప్రక్కనే ఖాళీగా ఉన్న ఆ రోడ్డునువెడల్ప్ చేయడానికి ప్రభుత్వానికి సాధ్యం కాలేదు. ఇపుడు యీ స్థలం ఓనర్లు యిచ్చినా ఎప్పటిలోగా ఆ రోడ్డును వైడెన్ చేస్తారు?

శ్రీ వై. రామకృష్ణుడు :— రెండు మూడు నెలల్లో ఆ రోడ్డు వైడెన్ చేయడం జరుగుతుంది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— బిల్డింగ్సు కట్టడానికి పర్మిషన్ యిచ్చే హక్కు మాత్రమే మునిసిపాలిటీకు ఉంది కాని రిజక్షన్ యివ్వ డానికి వారికి హక్కు లేదని మంత్రిగారు చెప్పారు. అలా హక్కులేకపోతు యీ రిజక్షన్ ఎవరు యిచ్చారు? మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు యీ పర్మిషన్ ఎట్లాగు యిచ్చింది? ఈ పర్మిషన్ రామకృష్ణుడుగారు యిచ్చారా, లేక యిక్కడ స్పీకరుగారు యిచ్చారా? ఎవరు యిచ్చారు అనేది చెప్పాలి కదా? అసలు కార్పొరేషన్‌లో ఉన్న రూల్సుప్రకారంగా యివ్వడం జరిగిందా? లేదా

శ్రీ వై. రామకృష్ణుడు :— అపుడు మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ మినిష్టరుగా పాత ప్రభుత్వంలో ఉన్నవారు ఒక మీటింగు పెట్టి జరుల్‌గా ఎవరు అయితే మునిసిపాలిటీకి రోడ్లు వైడెన్ చెయడానికి స్థలం యిస్తారో వారికి పర్మిషన్ యివ్వాలన్నారు. ఒకవేళ అర్డరు మేరల్‌లో మునిసిపల్ కార్పొరేషన్ ఎగ్జమ్షన్స్ యిచ్చినా తరు

వాత రాటిఫికేషన్‌కొరకు గవర్నమెంటుకు ప్రాయవలసిందిగా మంత్రిగారు అన్నట్లుగా నాపద్ద ఇన్‌ఫర్‌మేషన్ ఉంది. ఇపుడు యీ కేసులు గవర్నమెంటుకు రాటిఫికేషన్ కొరకు మునిసిపాలిటీవాళ్ళు పంపగా అవి గవర్నమెంటు రాటిపై చేసినది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— గవర్నమెంటులో ఏదైనా ఒక పైలు కదలాంటే ఎల్. డి. సి. వద్దనుంచి సెక్రటరీ వరకూ సంతకాలు పెట్టితేకాని పని పూర్తి కాదు. అటువంటప్పుడు యిక్కడ ఓవర్ ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వడం ఏమిటి? రిలాక్సేషన్ యివ్వడం ఏమిటి? ఇది ఫాసిస్టిజమ్‌కు చేయడానికి, నెపోటిజమ్‌కో చేసినది కాదా? ఎందుకు యింత హడావిడిగా రిలాక్సేషన్ యివ్వవలసి వచ్చింది? కాగితంమీద ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వకుండా లాంచనంగా ఎందుకు పర్మిషన్ యిచ్చారు? రిలాక్సేషన్ యిచ్చినపుడు రోడ్లు వెడల్పుకు సంబంధించినది కాబట్టి పోలీసు కమీషనర్‌నుంచి కూడా పర్మిషన్ తీసుకొవాలి కదా? అట్లాగ పర్మిషన్ తీసుకున్నారా? ఈ అన్ని వివరాలు మంత్రిగారు చెబుతారా?

శ్రీ వై. రామకృష్ణుడు :— ఈ కేసు బాగోగ్రాందు నాకు తెలియదు. కాకపోతే రికార్డులో ఉన్న ఇన్‌ఫర్‌మేషన్ ప్రకారంగా యిది చెప్పడం జరిగింది. ఇంతకు ముందు చెప్పిన ప్రకారంగా మంత్రిగారు మీటింగు పెట్టడం అందులో మునిసిపల్ కార్పొరేషన్ వారికి ఓవర్ ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది. బిల్డింగు కనస్ట్రక్షన్ విషయంలో పోలీసు వారికి యిందులో సంబంధంలేదు. మంత్రిగారు చెప్పిన ప్రకారంగా ముందు పర్మిషన్ యిచ్చి తదుపరి దానిని గవర్నమెంటుకు రాటిఫికేషన్‌కు పంపమని చెప్పిన తదుపరి గవర్నమెంటు మునిసిపాలిటీ వారు రాటిఫికేషన్‌కొరకు పంపగా రాటిపై చేయడం జరిగింది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఓవర్ ఇన్‌స్ట్రక్షన్స్ లో పర్మిషన్స్, ఎగ్జంప్షన్స్ యిచ్చే ప్రభుత్వం అది ప్రభుత్వం అనబడుతుందా? దీనిలో అనుమానాలకు ఆస్కారం కలిగించేలా మంత్రిగారి జవాబు ఉంది కాబట్టి దీనిమీద విచారణ జరిపించారి. ఓవర్ ఇన్‌స్ట్రక్షన్స్‌తో గవర్నమెంటును నడపడం అనేది వని తీరా?

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— ఈ ఒక్క కేసులోనే గవర్నమెంటు పర్మిషన్ యిచ్చిందా? లేక ప్రభుత్వం ఎడాప్ట్ చేసినది హైదరాబాదు సిటీలో అన్ని రోడ్లను వెడల్పు చేసే సమయంలో మొత్తం పరిస్థితి మీద మినిస్టరుగారు అపెలంబించిన పోలిసీయా అనేది యీ మంత్రిగారు వివరించారి. అసలు ప్రభుత్వం యొక్క పోలసీ ఏమిటో కూడా మంత్రిగారు వివరించారి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల) :— క్వచ్చన్ అవర్‌లో ఒక పొర్తిపీజు ఏర్పాటు చేసుకున్నాము. ఎవరైతే క్వచ్చన్స్ వేస్తున్నారో వాళ్ళు ఒకటిరెండు

నప్లమెంటరీలు వేస్తున్నారు. ఇపుడు ఒక్కొక్కరు లేచి రెండుమూడు నప్లమెంట రీలు వేస్తున్నారు. ఏ దైనా ఒక పద్ధతి అవలంబించారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— పద్ధతి బ్రేక్ చేసినది ఏమీ లేదు కదా?

శ్రీ డి. కె. నరసింహారెడ్డి :— మేము నప్లమెంటరీ వేసినపుడు ఒకటి రెండు కంటే ఎక్కువ మాకు ఆవకాశం స్పీకరుగారు యివ్వరపోరే మేము చప్పుడు చేయకుండా కూర్చున్నాము. ఇప్పుడు యీ విధంగా సభ్యులకు పర్మిషన్ యిస్తూ పోతూ ఉంటే మేము కూడా నప్లమెంటరీలు వేస్తూ పోతూ ఉంటాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మీరు కూడా వేయండి.

శ్రీ డి. కె. నరసింహారెడ్డి :— ఆల్‌రైట్ సార్.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :— ఈ హోల్డర్‌కు సంబంధించిన ఓనరు, పక్కన ఉన్న పరమేశ్వరి, మహేశ్వరి ధియేటర్ ఓనరూ ఒక్కరేనా? కనస్ట్రక్షన్స్‌కు పర్మిషన్ యిచ్చిన తరువాత రూడా యిచ్చిన పర్మిషన్ ప్రకారంగా ఆ పర్మిషన్ ప్లింత్ లెవల్ చేస్తూ కనస్ట్రక్షన్స్ ఆ ఓనర్ చేస్తున్నామా, కనస్ట్రక్షన్స్ ఒరిజనల్ నుకొద్దిగా చేంజ్ చేసిన మాట వాస్తవమా? అర్జంటుగా హోల్డర్ కట్టడానికి పర్మిషన్ యిచ్చినపుడు ఆ అర్జన్సీతోనే అక్కడ రోడ్డును కూడా అర్జంటుగా ప్లైడనింగు చేస్తారా?

10-30 a m

శ్రీ వై. రామకృష్ణుడు :— గోవర్ధనరెడ్డిగారు అడిగిన దానికి సమాధానం ఏమిటంటే యూజువల్‌గా మునిసిపల్ కార్పొరేషన్‌లో రోడ్లు వైడన్ చేయడానికి పక్కనేవున్న లాండు ఓనర్సు స్థలాయిస్తేవారు కనస్ట్రక్షన్స్ కొరకు పర్మిషన్ అడిగినపుడు కొంత వరకు కన్సిడరేషన్ చూపించడం జరుగుతుంది. ఓనర్ ఇనస్ట్రక్షన్స్ అనేక ఏమైనా ఆర్డరు మార్జిన్‌లో యివ్వడం జరుగుతుంది. అయినప్పటికి కూడా ఓనర్ ఇనస్ట్రక్షన్స్ అయినా కావి అవి కొంత వరకూ లీగల్‌గా రూడా బైండింగు అయ్యే విధంగా ఉండాలి. ఇపుడు ధియేటర్సు ఓనర్సు, యీ కమ్మర్షియల్ కాంప్లెక్స్ ఓనర్సు ఒకరే. ఇక హోల్డర్ కట్టడంలో డీవియేషన్స్ ఉన్నాయా అని గౌరవసభ్యులు అడిగిన దానికి డీవియేషన్ ఏమీలేదు. దాని ప్రకారమే హోటల్ పెట్టడం జరిగింది. ఏమీ డీవియేషన్స్‌లేవు.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్ష, అర్జెన్సీవల్ల ఓనర్ ఇన్‌స్ట్రక్షన్ ఇచ్చారున్నారు. అయితే వెంటనే రోడ్డు వైడెన్ చేశారా లేదా? చేయకపోతే ఎందుకు చెయ్యలేదు. ఇదే లేకుండా వేరే అర్జెన్సీ ఏముంది?

శ్రీ వై. రామకృష్ణుడు :— అధ్యక్ష, రోడ్డు వైడెన్ విషయంలో ఇంతకు ముందు కొంత డిలే జరిగింది. ఇక మీద జరగకుండా చూస్తాము.

WRITTEN ANSWERS TO QUESTIONS

OPENING OF A FIRE STATION AT PUNGANUR

201—

2941 Q.—Sarvasri B Gopal, P Rajam and K. Nagarjun Reddy : Will the Chief Minister be pleased to state :

(a) Whether it is a fact that it has been brought to the Notice of Govt about the urgency of opening of a Fire Station at Punagnur; and

(b) if so, the action taken by the Govt. ?

A.—(a) No, Sir.

(b) The policy of the Government is to open Fire Station at all Taluk Headquarters in a phased programme. New Fire Stations to be opened in a year are beingdselected according to the fire risk involved, the priority given by the Collectors of the Districts, the coverage afforded by the existing Fire Station etc, Punganur is presently served by ths Fire Stations of Chittoor and Madanapalle which are about 25 to 30 KM away. The question of opening of Fire Station at Punganur will be considered in its due turn.

SETTING UP OF A FIRE STATION IN KODAD TALUK

202—

3624 Q.-Sri V. Laksminarayana Rao: Will the Chief Minister be pleased to state :

(a) whether there is a Fire Station in Kodad taluk ;

(b) if not, whether there is any proposal with the Govt. to set up a Fire Station in the said taluk; and

(c) if so, when and if not, the reasons therefor ?

A.—(a) No, sir.

(b) and (c) Govt. have sanctioned a Fire Station to be opened at Kodad during 1983-84.

SETTING UP OF A FIRE STATION IN KAMAREDDY TALUK

203—

3680 Q.—Sarvasri P. Gangaiah, S. Sanjeeva Rao, K. Mrutyunjayam, Indrasena Reddy and A. Narendra : Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Govt. are in receipt of proposals to set up a Fire Station at Kamareddy taluk in Nizamabad district ;

(b) whether it is also a fact that the Village Panchayat agreed to provide free of cost, the site required for the Fire Station ; and

(c) if so, whether the Fire Station will be set up during the year 1983-84 ?

A.—(a) A Fire Station has been sanctioned at Kamareddy during 1983-84.

(b) The Gram Panchayat, Kamareddy has expressed its willingness to provide site for construction of the building.

(c) Arrangements are being made for opening the Fire Station immediately.

SETTING UP OF A RURAL POLICE STATION AT KODAD

204—

3621 Q.—Sri V. Lakshminarayana Rao : Will the Chief Minister be pleased to state :

(a) the floating population of Kodad town ; and

(b) whether the Government would keep in view of the said floating population, consider for setting up a Rural Police Station ?

A.—(a) About 5,000 Population.

(b) At present there is no need for setting up of a Rural Police Station.

KODAD TALUK TREASURY OFFICE

205—

3622 Q.—Sri V Lakshminarayana Rao : Will the Minister for Finance be pleased to state :

(a) the place at which the Kodad Taluk Treasury Office is located :

(b) if it is not located in Kodad town , whether the Government propose to open the Treasury Office in Kodad town: and

(c) if so, when ?

(b) Steps are taken to repair these damaged roads. Some works are completed and some works are in progress and agencies are being settled in other cases.

(c) Does not arise.

WIDENING THE ROAD BETWEEN VIJAYANAGARAM AND PALAKONDA

210—

3462 Q. —Sri G. Syama Rao : Will the Minister for Works be pleased to state ;

(a) whether it is a fact that the traffic on the road from Vijayanagartm to Palakonda has increased after the construction of Sankili bridge across the river Nagavali in Srikakulam district ;and

(b) if so, whether the Government propose to take up the work of widening the existing 12'-00" road ?

A.—(a) Yes, Sir.

(b) Yes, Sir. The work of raising and widening the carriageway of Vizianagaram-Palakonda road in reac hKm. 57.045 to Km. 69 185 was sanctioned for Rs. 22.40 lakhs. The widening of the road in other reaches will be taken up in a phased manner depending upon the availability of funds.

CONSTRUCTION OF A BY-PASS ROAD TO CHIRALA

211—

3639 Q.—Sri Ch. Sambu : Will the Minister for Works be pleased to state :

(a) whether it is a fact that preparation of estimates for the construetion of the Chirala by-pass road, has been completed ;

(b) if not, when the preparation of estimates will be completed : and

(c) when the construction will be taken up ?

A.—(a) Yes, Sir. An estimate for Rs. 49.06 lakhs has been prepared for forming a by-pass road to Chirala on Chirala—Ongole road.

(b) Does not arise in view of reply to clause (a).

(c) The work will be taken up during VII Plan period depending upon the availability of funds.

TAKING OVER OF THE "LADY HYDARI CLUB

2 12—

3773 Q.—Sri P. Chandrasekhar : Will the Minister for Works be pleased to state :

(a) whether the site of 'LadyHyderi Club' in Hyderbad belongs to the Government ; and

(b) if so, whether the Government are taking any steps to take over the same ?

A.—(a) Yes, Sir.

(b) The matter is under consideration of the Government.

REPAIRS TO THE ROAD BETWEEN KANIGIRI AND KANDUKUR

213—

3688 Q.—Sri P. Vengala Rao : Will the Minister for Works eq pleased to state :

(a) whether it is a fact that the road from Kanigiri to Kandukur, Prakasam district is in a highly deplorable condition making it difficult for plying buses ;

(b) whether the said road is in such a bad state because of the negligence on the part of the department ordue to paucity of funds; and

(c) the steps taken by the Government to repair that road immediately ?

A.—(a) No Sir, some stretches of the road are damaged due to heavy rain during August/October, 1983

(b) As traffic from N. H. 5 was diverted on his road due to traffic jam and due to heavy rains during the said period, some stretches of this road were damaged.

(c) The damaged stretches have since been repaired.

STARTING A TELUGU UNIVERSITY IN PRAKASAM DIST.

214—

3925 Q.—Sri Ch. Sambu : Will the Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the Government are considering the proposal of starting a Telugu University in the neighbouring place of Chirala, Prakasam district ;

(b) whether it is also a fact that Gorantala Venkanna Trust of Timma Samudram is donating an amount of thirty lakhs of rupees to the Telugu University; and

(c) if so, when the Telugu University will be started ?

A.—(a) A committee has been constituted by the State Government with Sri Avula Sambasiva Rao, former Vice-Chancellor, Andhra University, as Chairman to go into the details relating to the establishment of University exclusively for the development of Telugu language.

(b) Yes, Sir, the offer of the trust has been referred to the above committee.

(c) On receipt of the report of the Committee, the State Government will take a decision in the matter.

REGULATING THE FEES OF STUDENTS IN THE PRIVATE SCHOOLS

2 15—

3336 Q.—Sri P. Chandra Sekhar ; Will the Minister for Education be pleased to state :

(a) whether any steps are being taken to reduce or to regulate the fees of students in the Private Schools ;

(b) whether it has come to the notice of Government that large amounts towards donations are being collected at the time of admissions; and

(c) if so, the action taken?

A.—(a) Yes, Sir. A Committee has been constituted to go into all aspects of administration of the private schools including fee structure ;

(b) and (c) Yes, Sir. Complaints alleging collection of donations are being enquired into. Necessary action will be taken as per the provisions of the Andhra Pradesh Educational Act, 1982 on completion of the enquiry.

PROVIDING MINIMUM FACILITIES TO THE GOVT. JUNIOR COLLEGE, TEKKALI

216—

3559 Q.— Sarvasri M. Ramakrishna Rao, M. Omkar, M. Yerraiah Reddy and Smt. M. Swarajyam : Will the Minister for Education be pleased to state :

(a) whether the Government are aware of the inadequate minimum facilities like benches, chairs, and class rooms in the Government Junior College at Tekkali; and

(b) If so, the action proposed to be taken by the Government to provide minimum facilities in the College ?

A.—(a) Yes, Sir. Every year furniture and equipment are being purchased from the funds allotted to the colleges to provide possible facilities. The amount to the required extent could not be provided due to paucity of funds.

(b) Action will be taken to provide the required funds as and when the financial position improves.

BOLARAM JUNIOR COLLEGE

217—

2903 Q.—Dr. N. A. Krishna : Will the Minister for Education be pleased to state :

(a) number of seats available.in Bolaram Junior College :

(b) why students denied admissions ;

(c) how much staff is less ; and

(d) how the Government could solve the problem ?

A.—(a) Two hundred and forty seats, Sir.

(b) Due to lack of seats,Sir.

(c) The teaching staff available now in the College is sufficient as per the present work-load.

(d) There is no problem, since the sanctioned strenth is filled up

NON-PAYMENT OF SALARIES TO THE LECTURERS BY THE MANAGEMENT OF A JUNIOR COLLEGE AT KANUMOLU

218—

414-T Q.—Sri M. Ratna Bose : Will the Minister for Education be pleased to state:

(a) whether it has been brought to the notice of the Government that management of Chinta Seethaiah Junior College at Kanumolu in Krishna district is not paying salaries to the Lecturers;

(b) whether it is a fact that the said management has been collecting donations from the students in the name of the college and utilising the same for their private purposes: and

(c) the action being taken by the Government in this matter?

A.—(a) No, Sir.

(b) Yes, Sir.

(c) Suitable action will be taken against the management after receipt of the Report of the Regional Joint Director of Higher Education, Rajahmundry who is enquiring into this maiter.

"LEGAL AID TO THE POOR"

219—

4090 Q.—Kumar K. Prasuna, Sarvasri M. J. Thomas Chowdary and M. Venkaiah Naidu : Will the Minister for Law and Municipalities be pleased to state :

(a) whether our State Government have received any funds from the Centre under the scheme 'Legal Aid to the Poor' ; and

(b) if so, the particulars on the same ?

A.—(a) Yes, Sir.

(b) Rupees 1,17,000 on 15th March, 1982 and Rs. 48,000 on 16th May, 1983 were received by the Andhra Pradesh State Legal Aid and Advice Board as grants-in-aid from the Central Government for the purpose of holding the legal aid camps and legal literacy programme:

COMPULSORY EXHIBITION OF AWARD FILMS IN THEATRES

220—

3438 Q.—Sri Koneru Nageswara Rao : Will the Minister for Information be pleased to state :

(a) whether it is a fact that the State Government are examining a proposal to make it compulsory for the theatres to exhibit award winning pictures and filmswith social purpose ; and

(b) when the proposal will come into force?

A —(a) and (b) A proposal to make a provision in the Andhra Pradesh Cinimas (Regulation) Act, 1955 empowering the Government to give directions in respect of compulsory exhtbition of films intended for social purpose for a period of 12 weeks in a year is under consideration ofte Government.

BISINESS OF THE HOUSE

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :— Rule 329 నెం. 1. Re Strike By Physical Education Teachers పోస్ట్‌పోన్ అయింది. మంత్రి గారికి ఆరోగ్యం బాగా లేదని లెటర్ వచ్చింది. విద్యాశాఖ మంత్రి గారి బిజినెస్ అంతా వాయిదా వేయబడింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— అధ్యక్ష, నిజామాబాదు, కామారెడ్డిలలో గవర్నమెంటు ఎంప్లాయిని తీవ్రవాదులు చంపి వేశారు. 15 రోజుల నుంచి రెగ్యులర్‌గా జీరో అవర్‌లో రైజ్ చేస్తున్నా, ఇంత వరకూ రాలేదు.

డెప్యూటిస్పీకర్ : చూస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— గవర్నమెంటు ఎంప్లాయీస్‌ను చంపి వేస్తుంటే కూడా దానిని ముఖ్యమైనదిగా చూసి, సభలో చర్చించక పోతే ఎట్లా ?

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :— దానిని ఇంపార్టెన్స్ గురించి, సీరియస్‌నెస్ గురించి చూస్తాను.

re : Installation of Open Heart Surgery at Osmania General Hospital

شری خواجہ ابو سعید - کشور علاقہ میں قائم کرنا چاہتے ہیں
کرنے ہم کو کوئی اعتراض نہیں آپ وہاں بھی قائم کرسکتے ہیں -
لیکن عثمانیہ دواخانہ میں بھی قائم کیا جانا چاہئے - کیونکہ یہ
مرکزی مقام ہے -

శ్రీ పహ్మద్ అమానుల్లా ఖాన్ (చాంద్రాయణ గుట్ట) :— అపు లొకేషను మినిష్టరు గారికి గుర్తులేదు. నిజామ్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ హైదరాబాదు సిటీలో ఉంది అంటున్నారు. హైదరాబాదు సిటీ ఎక్కడ ఉన్నది? నిజామ్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ ఎక్కడ ఉన్నది? ఓల్డ్ సిటీ ఎక్కడ ఉన్నది? ఓల్డ్ సిటీకి, న్యూ సిటీకి సంబంధించిన సెంటర్‌లో ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ఉన్నది. అక్కడ స్పెషల్ అరేంజుమెంట్సు లేవని మినిష్టరు గారు చెబుతున్నారు. స్పెషల్ అరేంజు మెంట్సు పెట్టండి, పెట్టడానికి ఏమి ఇబ్బంది ఉంది?

Osmania General Hospital is the oldest hospital in Hyderabad and the biggest in the twin cities.

మరి ఉస్మానియా హాస్పిటల్‌కు ఎందుకు అవామదు చేస్తున్నారు? నిజామ్ ఆర్థోపెడిక్ హాస్పిటల్, గాంధి హాస్పిటల్ రెండూ సికిందరాబదులోనే ఉన్నాయి. మినిస్టర్లకు హార్ట్ ఎటాక్ వస్తే, దగ్గరలో ఉండాలని పెట్టుకున్నారా? లేకపోతే రూ తెలుగుదేశం గవర్నమెంటు వచ్చిన తరువాత ఉస్మానియా హాస్పిటల్‌ను అవాయిడ్ చేస్తున్నారా? సుధీర్‌నాయక్ అనే సీనియర్ మోస్ట్ కార్డియా లజీసును ఉస్మానియా నుండి ట్రాన్స్ఫర్ చేసి, గాంధీ హాస్పిటల్‌లో పెట్టారు. మళ్లీ ఒక కమ్మ కార్డియాలజిస్టును ఉస్మానియాకు ట్రాన్స్ఫరు చేసారు. ఉస్మానియా హాస్పిటల్‌లో అరేంజుమెంట్సు లేవు. అడ్మిన్ట్రేషను లేదు. లావెట్రీలు లేవు, బాత్రూంలు లేవు. పేషెంట్సు తిండిలేక బాధపడుతున్నారు. అసలు సిటీకి ఒక ఓపెన్ హార్ట్ సర్జరీ పెట్టవచ్చు. కాబట్టి ఉస్మానియా హాస్పిటల్‌ను కన్ఫిడర్ చేయమని మేము డిమాండు చేస్తున్నాము.

Sri S. RAMA MUNI REDDY :— Ordinary cardiology patients are treated in Osmania General Hospital ; some equipment is also there. But Open Heart Surgery canot be done every where. It is a special surgery.

شری ڈپٹی اسپیکر۔ دو دواخانے [illegible] کررہے ہیں۔

شری محمد اکبر اللہ خان۔ دو بھی سکندرآباد میں قائم کررہے ہیں کیوں حیدرآباد میں قائم کرنا نہیں چاہتے۔

شری سلطان صلاح الدین اویسی۔ آخر کوئی جواب دیں آپ جواب ٹھیک [illegible] سے غلط نہیں دے رہے ہیں۔ جب ایک سکندرآباد میں قائم کررہے ہیں تو ایک شہر حیدرآباد میں بھی قائم کیجئے۔ اسپیکر صاحب کیا ان کا جواب صحیح ہے۔

شری محمد اکبر اللہ خان۔ نظامیہ آرتھوپیڈک دواخانہ کیا حیدرآباد میں ہے نظامیہ آرتھوپیڈک حیدرآباد میں نہیں ہے سکندرآباد میں ہے۔ حیدرآباد اور سکندرآباد کی بلڈنگ کانوریشن الگ الگ ہیں۔

[illegible]

శ్రీ ఎన్. సిద్దారెడ్డి :— ఈ హాస్పిటల్స్ రెండూ మొత్తం రాష్ట్రానికి సంబంధించినవా, లేక హైదరాబాదు, సికింద్రాబాదులకు మాత్రమే సంబంధించినవా అనేది మంత్రిగారు క్లారిపై చేస్తే ఈ మిస్ అండర్‌స్టాండింగ్ వుండదు.

Sri S. RAMAMUNI REDDY :— These units belongs to the entire State. It does not belong to this area or that area. It is not a simple surgery which can be started anywhere. It needs special equipment, special Doctors and special facilities should be there,

Sri V. VENKATESWARA RAO :— While answering the question, the Minister assured that for doing a special type of this treatment for the present, they have chosen Nizam Orthopaedic Hospital of Specialities and Gandhi Medical Hospital. At the same time, the Minister, further assured expansion of the scheme and at that time, that the Osmania Hospital will also be taken into consideration in future. So, the Minister, must categorically say whether there is any such expanding programme as on today with the Government and by what time, such Unit could be established in Osmania Hospital? That answer will solve the problem.

Sri S. RAMA MUNI REDDY :— As on today, there is no such proposal. If there is any such proposal to start a Unit, we will consider the Osmania Hospital.

re : Installation of Open Heart Surgery at Osmania General Hospital

Calling Attention Matter

re: Damage of Second Crop in East, West Godavari, Krishna and Guntur Districts due to Brown Hopper Pest (Domakatu)..

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్ష, ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా ఆంధ్ర, రాయల సీమ, తెలంగాణా ప్రాంతాలలో గల 13 జిల్లాలలోను వరి పైరుకు పట్టే చీడలన్నింటి లో ధోమకాటు ఒక ఎడతెగని బెడదగా తయారయింది. 1976 నుండి ప్రతి యేటా రెండవ పంటవేసే కృష్ణా, గోదావరి డెల్టాప్రాంతాలలో ఈ చీడ బెడద పెద్ద సస్యరక్ష ణ సమస్యగా ఉన్నది. డెల్టా ప్రాంతాలలోని తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరుజిల్లాలు ప్రధానంగా ఈ చీడకు గురి అవుతున్నాయి. ఈ చీడ ప్రతి యేటా సంభవిస్తున్నది. రైతులకు వ్యవసాయశాఖలోని సిబ్బందికి ఈ చీడ బాధాకరంగా పరిణమించింది. ఈ చీడను అరికట్టడానికి రూ. 30 లక్షల వ్యయంతో సమాన నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఉమ్మడి ఆర్థికసహాయంతో చీడలను తెగుళ్లను నియంత్రణ చేసే పథకం ఒకటి అమలు పరచడం జరుగుచున్నది. దోమ కాటు చీడను నియంత్రణ చేయడానికి దీనివి స్థలగత ప్రాంతాల పథకం అని అంటారు. ఇది 13 జిల్లాలలో అమలు జరుగుచున్నది. ఈ పథకం క్రింద ఎకరం ఒక్కింటికి రూ. 24/—ల గరిష్ట పరిమితికి లోబడి·50 శాతం సబ్సిడీపై సస్యరక్షణ రసాయని కాలు సరఫరా చేయడం జరుగుతున్నది. దీనికి అదనంగా రూ. 10 లక్షల వ్యయం తో ఏకీకృత చీడల అజమాయిషీ పథకం అనే పేరుగల వేరొక పథకం కూడా ఉన్నది. రబీకాలంలో తూర్పుగోదావరి జిల్లాలో 16 వేల హెక్టార్లలోను, పశ్చిమ గోదావరి జిల్లాలో 68 వేల 9 వందల హెక్టార్లలోను, కృష్ణా జిల్లాలో 33వేల 680 హెక్టార్లలోను ఈ చీడ వ్యాపించినట్లుగా నివేదించడం జరిగింది. గుంటూరు జిల్లాలో రబీకాలంలో వరిపంటకు గాను సుమారు 3వేల హెక్టార్ల ప్రాంతం సాగవుతున్నది. ఇందులో సుమారు 2వేల 6 వందల హెక్టార్లు ఈ చీడకు గురి అవుతున్నది. సస్య రక్షణ చర్యలు తీసుకోవడం జరిగింది. చీడను అరికట్టడమయింది. ఈ జిల్లాలకు స్థలగతప్రాంత కార్యక్రమం, ఏకీకృత చీడల అజమాయిషీ కార్యక్రమం క్రింద ఇచ్చిన సబ్సిడీలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. స్థలగత ప్రాంత కార్యక్రమం :

   తూర్పుగోదావరి జిల్లా రూ. 5,76,000

   పశ్చిమ గోదావరి జిల్లా రూ. 7,68,000

కృష్ణా జిల్లా	రూ. 4,32,000
గుంటూరు జిల్లా	రూ. 6,48,000
మొత్తం	రూ. 24,24,000

2. ఏకీకృత చీడల అజమాయిషీ కార్యక్రమం :

తూర్పుగోదావరి జిల్లా	రూ. 1,35,000
పశ్చిమ గోదావరి జిల్లా	రూ. 1,18,000
కృష్ణా జిల్లా	రూ. 1,12,000
గుంటూరు జిల్లా	రూ. 1,20,000
మొత్తం	రూ. 4,86,900
వెరసి మొత్తం	రూ. 28, 12, 900.

రబీకాలంలో గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో నష్టం ఎక్కువగా పుండదని ఆశించడమవుతుంది. కాగా కృష్ణా జిల్లాలో 10 నుండి 15 శాతం వరకు నష్టం ఉండవచ్చునని తెలుస్తుంది.

ఈ చీడ స్థలగత తెగులుగాను, నిరంతర చీడగాను తయారైనప్పటికినీ వ్యవసాయదారులు ఈ చీడను నివారించడానికి తగినంత సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుభవాన్ని పొందారు. అందుమూలంగా వారు సకాలంలో సస్యరక్షణ చర్యలను తీసుకొని ఈ చీడను అరికట్టగల్గుతున్నారు. మామూలు దిగుబడి వచ్చే పిధంగా వారి పంటను కాపాడుకుంటున్నారు. ఈ వ్యవసాయశాఖ కూడా తగు అప్రమత్తతతో ఉంది. ప్రభుత్వ డిపోలలో తగు పరిమాణాలలో కావలసిన సస్యరక్షణ రసాయనాలన్నింటిని అందుబాటులో ఉంచుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంది. అంతే

కాకుండా వాటిని ప్రైవేటు డీలర్ల ద్వారా స్థానిక మార్కెట్లో లభ్యపడ్డే విధంగా ఉంచడానికి ఏర్పాట్లు చేసింది. ఏదేని అవసరపరిస్థితి ఎదుర్కొనటానికిగాను జిల్లాలలో లభ్యంగా ఉన్న సస్యరక్షణ పరికరాలను పనిచేసేస్థితిలో ఉంచి అవసరమైన చోట వాటిని వ్యవసాయదారులకు అందుబాటులో ఉంచడం జరిగింది. గతసంవత్సరాలతో పోల్చి చూస్తే రాష్ట్రంలో రబీకాలంలో ఈ సంవత్సరం మొత్తం మీద దోమకాటు చీడ చాలా తక్కువగా సోకించని చెప్పవచ్చు. చీడను గుర్తించే బృందాలను జిల్లాస్థాయిల్లో ఏర్పాటు చేశాము. ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యల్లో ఇది ఒకటి. చీడల తెగుళ్ల వ్యాప్తిని పర్యవేక్షించడానికి పంటకాలంలో సక్రమంగా సర్వే పనిని ఈ బృందాలు చేపడతాయి. అంచనాలాంగా చీడలను అరికట్టడంలోను, నివారణ చర్యలు తీసుకోవడంలోను వ్యవసాయదారులకు వీరు కలుగుతుంది. చీడలు, తెగుళ్ల సోకటానికి సంబంధించి రైతులను ముందుగా హెచ్చరించడానికి కేంద్ర చీడల నిఘాబృందాల నివేదికలు ఉపకరిస్తాయి.

11-00a m. శ్రీ కె. జానారెడ్డి :— ఎం టి యు 5182 అనే వెరైటీ కొద్దికొద్దిగా సప్లయి చేశాము. పెద్దమొత్తములో సప్లయి చేస్తే దోమకాటును తట్టుకొని బాగా పంట ఎచ్చే పరిస్థితి వుంది. రెసిస్టెంట్ వెరైటీ, వున్నదానిని కంట్రోల్ చేయడానికి కావలసిన విధానాలను అవలంబించడానికి చర్యలు తీసుకొనడం, సబ్సిడీ పథకం అమలుచేయడం వంటి చర్యలు తీసుకొంటూ ముందుకు పోతున్నాము.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :— అధ్యక్ష, మంత్రిగారు టి.వి. లో రిలే చేశామంటున్నారు. ఆయనతో నేను తగువు పెట్టుకొనదలచుకొనలేదు. రైతుకు ఏదో మిగులుతుందని ఊహిస్తున్నారనే అభిప్రాయం ఎవరికైనా వుంటే అది చాలా పొరపాటు అభిప్రాయమని పలువిచేస్తున్నాను. వృత్తి రీత్యా చేస్తున్నాడు తప్ప వేరేమీ కాదు. రైతును ఉపన్యాసాలద్వారా కాపాడుతున్నాము తప్ప వేరేమీకాదు. అసలు టి.వి లు ఎక్కడ వున్నాయి? హైదరాబాదు చుట్టూ ఈ దోమకాటు నివారణ ఎంత వరకు చేస్తున్నారో తెలియదు. మొన్న కదా విజయవాడలో ప్రధానమంత్రిగారు టి.వి. రిలే స్టేషన్‌ని ప్రారంభించినది. దెల్టా ప్రాంతాలకు యింకా టి.వి. రిలే రాలేదు. అసలు అందరూ వ్యవసాయాన్ని మరచిపోయాము. ఉపన్యాసాలు యివ్వడమంటే పెట్టుబడి లేని వ్యవహారం. ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ అంటాము. మంత్రిగారు అధికారులిచ్చిన సమాచారాన్ని చదువుతున్నారు. కాని అది సరిగా లేదు. అంజయ్యగారు సంపాదించిన హెలికాప్టర్ వుంది కదా. దానిపైన మంత్రిగారు

4 రౌండ్స్ వేస్తే దోమకాటు ఎంత తీవ్రముగా వుంది వారికి తెలుస్తుంది. అసలు ఈ దోమకాటు ఎప్పుడు వచ్చినదో స్పెసిఫిక్‌గా చెప్పమనండి. విపరీతమైన పంచు పు వారం రోజులలో వచ్చిందని కొందరు అంటున్నారు. విపరీతమైన ఎండలపు వచ్చిందని కొందరు అంటున్నారు. సరియైన పందు చెప్పే నాధుడు లేడు. జబ్బు ఏమిటో పరిశీలన చేయలేదు. ఏమైనా రీసెర్చి చేశారా? స్పెసిఫిక్‌గా పెస్టిసైడ్ చెప్పి దీనికి తగ్గుతుందని చెప్పగలరా? ఆ శక్తి వారికి లేదని నేనే చెబుతున్నాను. దోమ కాటుకు మందు కనిపెట్టలేదు. దున్నినపుడు ఎండు వేయాలంటారు. ఈ పరిశోధన లన్నీ రైతుపైన చేస్తున్నారు. అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఫారమ్స్‌లోనో ప్రయ త్నించి అప్పుడు రైతుకు చెప్పాలికాని ముందు రైతుపైన పరిశోధన చేస్తున్నారు. మంత్రిగారు ఇంట్రెస్ట్ తీసుకొన్నట్లు కనిపిస్తోంది కప్ప వాస్తవాన్ని పరిగణలోకి తీసుకొన్నట్లు కన్పించడం లేదు. మంత్రిగారు చెడ్డవనడం లేదు. సన్ను తప్పు అర్థము చేసుకోవద్దు. రైతులను పరిచిపోతున్నట్లు వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పిన్నపనేని కోటేశ్వరరావు (ముదినేపల్లి) :— దోమకాటు కృష్ణా జిల్లాలో 37 వేల హెక్టార్స్‌లో వచ్చిందని చెప్పారు. ఆ రిపోర్టు మంత్రిగారికి ఎవరిదగ్గర నుంచి వచ్చినదో అర్థము కావడంలేదు. 2 లక్షల ఎకరాలపైన పంట పోయిందని ఏ రైతును అడిగినా చెబుతారు దోమకాటు వలనగా 4 సంవత్సరాలనుంచి వస్తోంది. మందులు ఉపయోగిస్తున్నారు. కృష్ణా జిల్లాలో ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఎకరానికి 7,8 వందలు ఖర్చు చేసిన పరిస్థితి వుంది. కంట్రోల్ కాకపోవుటవల్ల మందులో కల్తీ జరిగిందనేది మంత్రిగారి దృష్టికి వచ్చినదా? వస్తే ఏమి చర్యలు తీసుకొన్నారు? స్వయముగా బాధపడినవారము కాబట్టి మేము చెప్పేది వింటే ఉప యోగముగా వుంటుంది. ధాన్యాన్ని కొనేవారు లేరు. గత సంవత్సరం ప్రకటించి నట్లుగా 20 రూపాయలు యిచ్చేది ఏమైనా అవార్డ్స్ చేస్తారా? కల్తీ చేసిన పెస్టిసైడ్స్‌ని పట్టుకొన్నారా? వారి స్టాఫ్ ఎప్పుడు నోటీస్ చేశారు? గతములో వచ్చింది. ఈ సంవత్సరం వచ్చింది. గతములో కన్న ఈ సంవత్సరం తక్కువ అని మంత్రి గారు చెప్పారు. గతములోకన్న ఎక్కువ అని నేను చెబుతున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :— తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణా జిల్లాలో దోమకాటును ఎదుర్కొనే విధానాలు టి.వి. ద్వారా రిలే చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. సబ్సిడీ ఎక్కడ యిస్తున్నారు. జిల్లాలో అన్ని ప్రాంతా లలో యిస్తున్నారా? కరీంనగర్, ప్రాంతాలలో కూడ దోమకాటువల్ల పంటకు నష్టము

జరిగింది. ఆనే ఇన్ఫర్మేషన్ మంత్రిగారి దృష్టికి వచ్చినదా? అన్ని ప్రాంతాలకు సబ్సిటీ యిస్తూ మందులు సరఫరా చేస్తున్నారా?

శ్రీ కె. లక్ష్మారెడ్డి (చేవెళ్ళ) :— టి.వి. ద్వారా చూపిస్తున్నామన్నాము. కోస్తా ప్రాంతములో టి.వి. లు ఎక్కడ వున్నాయి. ప్రభుత్వం వాటు టి.వి. లు ఏమైనా ఏరార్పాటు చేస్తారా?

శ్రీ కె. రాజిరెడ్డి (హుజూరాబాద్) :— తోపుకాయి నివారణ టి.వి ద్వారా ప్రచారం చేస్తున్నామన్నాము. తెలంగాణాలో కరీంనగర్, వరంగల్లు ప్రాంతాలలో బాపులక్రింద సాగయ్యే వందల ఎకరాలలో 3 సంవత్సరాలుగా వరి నష్టము జరుగుతున్నది. దోమ కాటువల్ల వరిపంట దెబ్బతినడమే కాక ఆ గడ్డిని పశువులు కూడా తినవు. ఎన్నిసార్లు జిల్లాపరిషత్తులలో గాని, అధికారులవద్ద గాని చెప్పుకొన్నా దోమకాటు నివారణ మాటను ఏమీ అనడంలేదు. దోపుకాటు నివారణకు తగిన మందులు అందచేస్తారా?

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :— దోపు కాటును ఎలా ఎటాక్ చేయాలో టి.వి. లో చూపిస్తున్నారన్నారు. ఎలా చూపిస్తున్నారో మంత్రిగారు ఇక్కడ మాకు క్లియర్‌గా చెబితే బాగుంటుంది.

శ్రీ ఎమ్. రంజీవరెడ్డి (నంద్యాల) :— అధ్యక్ష, ఇది కర్నూలు జిల్లాలోని నంద్యాల తాలూకాలో కూడా చాలా ఎక్కువగా వుంది. మొదటి క్రాప్, రెండవ క్రాప్ కూడా దెబ్బతిన్నది. అక్కడి విషయం కూడా చెబితే బాగుంటుంది.

శ్రీ కె. జానారెడ్డి :— టి.వి. అనేది కూడా ఒక సాధనం అనే ఉద్దేశ్యంతో మాత్రమే చెప్పాను. మనకు వున్న సాధనాలు రేడియో, టి.వి., కరపత్రాలు, వ్యవసాయ ప్రదర్శనలు. వీటి ద్వారా ప్రజలకు తెలియచేయాలి. టి.ఏ.డి.ఏ అందుబాటులో వున్నచోట దాని ద్వారా కూడా తెలుసుకోవడం కూడా జరుగుతున్నది. ఇక్కడ నాలుగు జిల్లాలకు సంబంధించి అడిగారు కనక దానికి సంబంధించిన ఎలాట్‌మెంట్ వివరాలు ఇవ్వబడ్డాయి. మొత్తం రాష్ట్రి మొతటా కూడా దీనికి సంబంధించి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ప్రత్యేకంగా అడిగితే ఏ జిల్లాకు ఎంత అనే వివరాలు కూడా అందచేస్తాను. ఎక్కడెక్కడ ఇది అధికంగా వున్నదో అక్కడక్కడ ఎగ్రి కల్చరల్ ఆఫీసర్స్ చర్యలు తీసుకుంటారు. ఇక కర్ర్రి, మందులు పట్టుకునే విషయం మరొకసారి వివరాలు చెబుతాను. నాకు వున్న ఇన్ఫర్మేషన్ ప్రకారం ఇటీవల

Matter Under Rule 329,

re : Installation of Open Heart Surgery at Osmania General Hospital

Paper Laid On The Table

re : G. O Ms. No. 647, Edn. (E) dt. 30-7-82 G, O, Ms. No. 333, Edn. (E) dt. 10-8-83 G. O. Ms. No. 327, Edn. dt. 20-3-81

గుంటూరులో పెద్దమొత్తంలో కర్ణిపుండు వప్పుకోవడం జరిగింది. మానోక్రోటోఫాన్, క్లోరోప్రైరీఫాన్, కార్బోప్లిరాస్ వంటి వాటిని కంట్రోలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. రెసిస్టెంట్ వెరైటీను లభ్యం చేయడానికి పరిశోధనలు జరుగుతున్నాయి. సరైన పురుగు అందచేస్తూ కర్ణివాటిని వప్పుకోవడానికి ప్రభుత్వమొక కృషి చేస్తున్నది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— పురుగు వాపురున్నవి ఎఫెక్టివ్‌గా పురుగు లేదు కనుక అవి సరిగా పని చేయకుండా చేసి వప్పులు చెబుతున్నారు. రీచెక్ అండ్ హోర్‌సేక్‌గా చెక్ చేసి కర్ణిపురుగు రాకుండా చూస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— చెక్ చేయడానికి స్క్వాడ్స్ వున్నాయి. ఇదివరలనే గుంటూరులో వప్పుకోవడం జరిగింది. మొబైల్ యూనిట్స్ పెట్టి అంతలోనే చేరేటరి పెట్టి అక్కడికక్కడే చెక్ చేసే పద్ధతి కూడా పెట్టాలని ప్రయత్నిస్తున్నాము. సాధ్యమయినంత వరకూ వాటిని అరికట్టటానికి చర్యలు తీసుకుంటున్నామని మనవి చేస్తున్నాను.

PAPER LAID ON THE TABLE

re : G. O. Ms. No. 647, Edn. (E) dt. 30-7-82

G. O. Ms. No. 333, Edn. (E) dt. 10-8-83

G. O. Ms. No. 327, Edn. dt. 20-3-81

Sri P. MAHENDRANADH :— Sir, on behalf of the Minister for Education I beg to lay on the Table copies of G. O. Ms. No. 647, Education (E) dated 30-7-1982 and G. O. Ms No. 333, Education (E) dateb 10-8-1983 containing amendment issued in G. O. Ms. No. 327, Education, dated 20-3-1981 as required under sub-section (3) of section 25 of the Andhra Pradesh Public Libraries Act, 1960.

re : G. O. Ms. No. 647, Edn. (E)
dt. 30-7-82 G.O. Ms. No. 333,
Edn. (E) dt. 10-8-83 G.O. Ms.
No. 327, Edn. dt. 20-3-81

re: G. O. Ms. No. 332, Education dt. 10-8-1983

Sir, on behalf of the Minister for Education I beg to on the Table a copy of the amendment issued in G. O. Ms. No. 332, Education dated 10-8-1983 to the Andhra Pradesh Zilla Grandhalaya Samsthan/City Grandhalaya Samsthan, Hyderabad employees revised scales of pay Rules, 1979, as required under sub-section (3) of section 25 of the Andhra Pradesh Public Libraries Act, 1960.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అధ్యక్ష, బెగ్గింగ్ అనేది ఎప్పుడో బ్రిటీష్ వారి కాలంలో వున్నపదం. ఇప్పుడు బెగ్గింగ్ అనే మాట ఉపయోగించడం బాగా లేదు. ఐ లే అన్ ది బెబుల్ అని అనవచ్చు. లేదా మాత్రులకు తెలుగు వచ్చు కనుక సభా సమక్షంలో వుంచుతున్నాను అని కూడా అనవచ్చు. ఇకమీదైనా బెగ్ అనే పదం ఉపయోగించకుండా వుంటే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— సభాసమక్షంలో వుంచుతున్నాను అని అంటే సరిపోతుంది.

re : G, O. Ms. No. 360, F & A (O. P.) Dept. dt. 30-12-83

Sri K. JANA REDDY : Sir, I beg to lay on the Table a copy of G O Ms. No. 360, Food and Agriculture (P.P) Department dated 30-12-1983 under the Proviso to clause 5 of article 371-D of the Constitution of India, as required under clause 6 thereof.

re: Notification issued in G. O. Ms. No. 119, M A. dt. 24-2-1984 dissolving the Municipal Council, Gudivada.

Sri P. MAHENDRANADH : Sir, with your permission on behalf of the Minister for Law and Municipalities I beg to lay on the Table a copy of the notification issued in G. O. Ms. No. 119, M. A. dated 24-2-1984 dissolving the Municipal Council, Gudivada and published in Part-I of the Andhra Pradesh Gazette Extraordinary dated 24-2-1934 as required under sub-section (1) of section 62 of the Andhra Pradhesh Municipalities Act, 1965.

Mr. DEPUTY SPEAKER: Papers laid.

Paper Placed On The Table

re : Decisions of the Business Advisory Committee meeting held on 22nd March, 1984.

Annual Financial Statement (Budget) For 1984-85 Demands for Grants

- - Police Administration
- - Jails Administration
- - Stationery and Printing Department
- - Fire Services
- - Treasury and Accounts Administration
- - Pensions
- - Loans to Govt. Servants and other Miscellaneous Loans
- - Administration of Justice.

PAPER PLACED ON THE TABLE

Sri P. MAHENDRANADH :— Sir, with your permission on behalf of Sri N. T. RAMA RAO, Leader of the House I beg to place on the Table a copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 22nd March, 1984. (See Appendix)

Mr. DEPUTY SPEAKER :— Paper placed.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1984-85

Demands for Grants

— Police Administration
— Jails Administration
— Stationery and Printing Department
— Fire Services
— Treasury and Accounts Administration
— Pensions
— Loans to Govt. Servents and other Miscellaneous Loans
— Administration of Justice.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— అధ్యక్ష, ఈ రోజు ప్రవేశపెట్టిన డిమాండ్సు లో న్యాయ శాఖ పోలీసు, జైళ్ల అడ్మినిస్ట్రేషను, స్టేషనరీ అండ్ ప్రింటింగ్ ప్రెస్

(Budjet) For 1984-85
Demands for Grants
—Police Administration
—Jails Administration
—Stationery and Printing Department
—Fire Services
—Treasury and Accounts Administration
—pensions
—Loans to Govt. Servents and other
Miscellaneous loans
—Administration of justice

పరియు పైర్ సర్వీసెస్ పద్దులు వున్నవి. వాటి గురించి చర్చలో పాల్గొంటూ కొన్ని ముఖ్యమైన విషయాలు మీ ద్వారా సభ దృష్టికి తెస్తాను. ప్రధానంగా అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ గురించి న్యాయశాఖ నిర్వహణ గురించి ప్రస్తావించ వలసివుంది. గత సంవత్సరము అంటే 1983....84 లో కేటాయించిన బడ్జెట్ 15 కోట్ల 5 లక్షల 36 వేలు అయితే యీ సంవత్సరము 14 కోట్ల 90 లక్షల 26వేలు మాత్రమే యీ శాఖ పేరుతో కేటాయించడం జరిగింది. మనం ప్రణాళికా బద్ధంగా ప్రతి ఆర్థిక సంవత్సరంలో వనరులను సమకూర్చుకొని ప్రతి శాఖలో ఖర్చు మోతాదును పెంచే అలవాటు, ఆచారం వుంది. మరి యీ న్యాయ శాఖనుగురించి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనా విధానములో మార్పు వచ్చినట్లు కనబడుతున్నది. బహుశ : యీ రాష్ట్రంలో ప్రజలు చాలా చైతన్యవంతులై శాంతియుత జీవనానికి అలవాటు పడి కేసుల మోజు తగ్గిపోయి సుఖశాంతులతో జీవనము గడుపుతున్నారనే అభిప్రాయం కలిగినట్లుగా వుంది. వర్తమాన సంవత్సరములో బడ్జెట్టులో 15 లక్షల 10 వేలకు పైగా ఖర్చు తగ్గించి యీ న్యాయ వ్యవస్థను పటిష్టం చేయడానికి ఎట్లా దోహదం చేయగలుగుతున్నారో నా వూహకు అందకుండా వుంది. వాస్తవములో రాష్ట్రంలో న్యాయస్థానాల పనిభారం పెరిగిపోయిందన్న సంగతి మనకు తెలుసు. క్రైం రేటు పెరుగుతున్న సంగతి తెలుసు. లిటిగెంటు ప్రజల వ్యాజ్యాలలో కోర్టు పక్షులుగా తయారు అయి పిచ్చివాళ్లుగా పెరుగుతున్న జనసంఖ్య సంగతి తెలుసు. మరి ఎందుకు కేటాయింపుల్లో తగ్గించారో దయచేసి తత్సంబంధమైన మంత్రిగారు తమ సమాధానము చెప్పినప్పుడు దానిపైన మమ్మల్ను ఎన్‌లైటన్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో గత ప్రభుత్వం కోర్టుల సంఖ్యను పెంచి క్రమంగా ప్రజలకున్న యిబ్బందులను దూరం చేయాలని కొన్ని నిర్ణయాలు తీసుకున్నది. తదనుగుణంగా కోర్టులను క్రమబద్ధంగా ఏర్పాటు చేస్తూ వచ్చారు. కోర్టుల సంఖ్య పెరిగింది. కాని యీనాడు వాటికి తగిన వసుపాయాలు మాత్రం కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని చెప్పక తప్పదు. మేము యింతకుముందు కూడా

(Budget) For 1984-85
Demands for Grants
—Police Administration
—Jails Administration
—Stationery and Printing Department
—Fire Services
—Treasury and Accounts Administration
—Pensions
—Loans to Govt. Servants and other Miscellaneous Loans
—Administration of Justice.

డిమాండు చేశాము. కోర్టులకు బిల్డింగ్సు లేని పరిస్థితులలో బాధ్యతలను నిర్వహించ వలసి వస్తున్నదని బిల్డింగ్సు నిర్మాణం కొరకు ప్రభుత్వం తగిన ప్రయత్నం చేస్తున్నట్లు కన్పించడం లేదు. 83—84 లో కేవలం జ్యుడిషియల్ ఆఫీసర్సు రెసిడెన్సియల్ క్వార్టర్సు నిర్మాణం చేయడానికి కోర్టు బిల్డింగ్సు నిర్మాణం చేయ డానికి పుద్దేశించి 4 కోట్లు కేటాయించారు. 83—84 వరకు ఆ డబ్బు ఖర్చు చేయా లని నిర్దేశించబడింది. దురదృష్ట వశాత్తు యీ పరిమితమైనటువంటి డబ్బును కూడ ఖర్చు చేయలేని దౌర్భాగ్య స్థితిని యీ ప్రభుత్వానికి ఏర్పడింది. 83—84 దాటి పోయింది. కోటి రూపాయలు యింకా మిగిలిపోయినవి. చివరకు 84—85 లో అయినా మీరు ఆ కోటి రూపాయలను ఖర్చుపెట్టడానికి కేటాయించిపుంచే సంతో షించేవారము. కేవలం 50 లక్షలు కేటాయించడం జరిగింది. కోర్టు భవనాలు లేని కారణమును ఒకవైపు అనుభవిస్తూపుంచే మెజిస్ట్రీరియల్ జ్యుడిషియల్ ఆఫీసర్సు బస చేయడానికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన వసతిగృహాలు దారుణ మృగ్యం అని మనవి చేస్తున్నాను. జ్యుడిషియల్ ఆఫీసర్సుకు యీ కనీస వసతి కల్పించలేకపోతే వారికి ఘనము అప్పగించిన బాధ్యతలను నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ఏర్పడే అవరోధాల గురించి అర్థం చేసుకోవాలి. చాలా భయంకరమైనటువంటి పరిస్థితులలో వారు తమ బాధ్యతలను నిర్వహిస్తారు. అద్దె కొంపలలో వారు జీవించవలసి వస్తున్నది. అద్దె కొంపలలో వుంటూ యితరుల దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి తమ కనీస వసతులకొరకు ప్రాకులాడే పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితి మనం కొన సాగించడం సమంజసంకాదు. అందుకని రాష్ట్రప్రభుత్వం జ్యుడిషియల్ ఆఫీసర్సుకు క్వార్టర్సు నిర్మాణం చేయడానికి ఒక క్రాష్ ప్రోగ్రాం తీసుకొని పెద్ద మొత్తాలు ఖర్చుపెట్టాలి. మన వనరులు చాలకపోతే ప్రభుత్వ గ్యారంటీతో ఒక కార్పొరేషన్ ఏర్పాటుచేసి జ్యుడిషియల్ ఆఫీసర్సుకు క్వార్టర్సు, అలాగే కోర్టుబిల్డింగ్సు నిర్మాణం శీఘ్రతరంగా చేయవలసిందిగా సూచిస్తున్నాను. ఈనాడు పదే పదే మన సాంఘిక న్యాయంకొరకు నినాదాలు యిస్తున్నాము.

(Budjet) For 1984-85
Demands for Grants
—Police Administration
—Jails Administration
—Stationery and Printing Department
—Fire Services
—Treasury and Accounts Administration
—pensions
—Loans to Govt. Servents and other
Miscellaneous loans
—Administration of justice

సాంఘిక న్యాయం జరగాలని మన ప్రణాళికలలో ప్రాసుకుంటున్నాము. 11-30 a.r
ప్రచారం చేస్తున్నాము. ప్రజలలోనికి వెళ్ళి బ్రహ్మాండంగా ఊకదంపుడు ఉపన్యాసాలు దంచే అలవాటు మనకు ఏర్పడింది. కాని చేస్తున్నది యేమిటి? ఈనాడు పేదవానికి కోర్టులు అందుబాటులో ఉన్నాయా? పేదవాడు బాధితుడు అయిన వాడు తమ బాధను తీర్చుకోవడానికి కోర్టులకు వెళ్ళవలసి వస్తోంది. కోర్టునుండి న్యాయం జరుగుతుందని ఆశపడి కోర్టుకు వెళ్ళవలసి వస్తే వారికి ఆర్థిక స్థోమత లేక, కోర్టు వరకు వెళ్ళడానికి, కోర్టు తలుపు తట్టడానికి నేటికి ఆస్కారం లేని పరిస్థితి ఉంది. ఆ విధంగా ఉన్నప్పుడు ఒక ఉన్నతమైన లక్ష్యంతో ఆ రోజులలో లీగల్ ఎయిడ్ టు ది పూర్ అని పేదవారికి తాము కోర్టులో విచారణ జరిపించుకోవడానికి న్యాయవాదులను యేర్పాటు చేసి ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం తీసుకోవడం జరిగింది. అది ఒక చక్కని ఆలోచన. సదుద్దేశ్యంతో చేపట్టబడిన కార్యక్రమం. కాని దీనిని గత ప్రభుత్వాల కాలంలో కూడా చాలా పరిమితంగానే డబ్బులు కేటాయించడం జరిగింది. ఆ లోపల మనము అనుభవంతో గుర్తించినాము. ఆ కేటాయించిన డబ్బు ఖర్చు చేసే అలవాటు మనకు లేకపోయింది. ఇప్పుడు యీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రస్తుత ప్రభుత్వం యీ అంశం మీద చాలా ఉదాశీన వైఖరిని అవలంభిస్తున్నారు. వాస్తవంలో 1983-84 కంటె రెట్టింపుగా యీ సంవత్సరం లీగల్ ఎయిడ్ టు పూర్ ఐటెం క్రింద డబ్బు కూడా కేటాయించడం జరిగింది. కాని ఆ డబ్బు కూడా లక్షలలో ఉంది. పోయిన సంవత్సరం రూ. 5 లక్షలయితే వర్తమాన సంవత్సరంలో రూ. 10 లక్షలు కేటాయించినాము. ఈ రూ. 10 లక్షలతో మనము అర్హత కల్గిన పేదవానికి సహాయం అందించి సంతృప్తి కల్గిస్తామా అని అడుగుతున్నాను? దురదృష్టవశాత్తు కేటాయించిన డబ్బు కూడా ఖర్చు కావడంలేదు. ఖర్చుచేసే యంత్రాంగాన్ని మనము సృష్టించుకోలేదు. ఒకనాడు తహశీలు స్థాయిలో ఒక కమిటీ ఉండేది. ఇప్పుడా కమిటీ రద్దయినట్లు ఉంది. జుడీషియల్ ఆఫీసర్స్‌కు అప్పగించి వెట్టినాము. ఈ కేసులో అర్హత కల వారిని నిర్ణయించడానికి వారేమో పట్టించుకోవడం లేదు. దీనిని గురించి క్షుణ్ణంగా

(Budget) For 1984-85
Demands for Grants
—Police Administration
—Jails Administration
—Stationery and Printing Department
—Fire Services
—Treasury and Accounts Administration
—Pensions
—Loans to Govt Servants and other Miscellaneous Loans
An asterisk before the name indicates confirmation by the Member.

Sri M. Venkaiah Naidu: Sir, మొదటి ప్రశ్నకు లేదని అన్నారు. పని ఆధారిత శిక్షణ యిచ్చే కార్యక్రమం మన స్టేట్‌లో వుందా అంటే లేదని అన్నారు. ఈ విధమైన ట్రైనింగ్ యివ్వవలసిన అవసరము లేదని ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యమా? ఇపుడయినా ఇన్‌ఫర్మేషన్ డిపార్టమెంటుతో డిస్కస్ చేసి, ఏదయినా ప్రతిపాదన చేసి, ఆచరణలో పెట్టేందుకు ప్రయత్నము చేస్తారా? ఇది చాలా ప్రాముఖ్యమైన విభాగము. కాబట్టి ప్రయత్నము చేస్తారా?

Sri P. Ananda Gajapathi Raju: Sir, keeping in view of the financial position, definitely, we will examine the matter of starting these type of courses.

NON-RECEIPT OF BONUS FROM THE GOVERNMENT IN MANY PANCHAYATS

251—

*2924-Q - Sri Daggubati Choudary, Parchur: Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) Whether it is a fact that Gram Panchayats are entitled to a bonus of 10% from the Government if they make 100% collection of taxes due to them;

(b) Whether it is also a fact that numerous Gram Panchayats all over the State have not received this bonus for decades; and

(c) if so, the amount of money due to Gram Panchayats all over the State on this account and the action proposed to be taken by the Government in this regard?

పంచాయితీరాజ్ శాఖమంత్రి (శ్రీ కె. రామచంద్రరాపు)

ఎ) 21-1-1988 తేదీ గల పంచాయతీరాజ్ (పంచాయతీలు III) శాఖ ఎం.ఎస్. నెం. 82 జి.ఓ. లో తెలిపిన విధంగా పన్నులు వసూలు చేసిన గ్రామ పంచాయతీలు నిర్ణీత రేట్ల ప్రకారం మ్యాచింగు గ్రాంట్లకు అర్హమై ఉంటాయి.

బి) నిర్ణీత లక్ష్యాలను సాధించిన 367 గ్రామపంచాయతీలకు ఇటీవలే మ్యాచింగు గ్రాంట్లు విడుదల చేయబడియింది. ఈ గ్రాంట్లు వర్తమాన సంవత్సరపు వసూళ్ళకే కాకుండా అన్ని బకాయిల వసూళ్ళకు సంబంధించి విడుదల చేయడం జరిగింది.

సి) 14-3-1984 తేదీ పంచాయతీరాజ్ (పంచాయతీలు III) శాఖ ఎం. ఎస్. నెం. 131 జి. ఓ. ద్వారా ఏడు జిల్లాలలోని 367 గ్రామపంచాయతీలకు

2 లక్షల 92 వేల 40 రూపాయలు విడుదల చేయడమయింది. ఇతరజిల్లాలకు సంబంధించిన ప్రతిపాదనలు లోకల్ ఫండు ఆడిటు శాఖ డైరెక్టరు నుండి రావలసి ఉన్నాయి.

శ్రీ డి. సత్యనారాయణ (నిజామాబాద్) :- 100 పర్సెంట్ టాక్స్ వసూలు చేస్తేనేమో, ప్రయిజ్ బిల్లు-కలెక్టరుకు ఇస్తున్నారు బహుమతిగా. కాని 100 పర్సెంటు కంటే తక్కువ పన్ను వసూలు చేస్తే సర్‌చార్జీ నోటీసు సర్పంచికి ఇస్తున్నారు. ఈ సర్‌చార్జి నోటీసు సర్పంచికి యిచ్చే బదులుగా, బిల్ కలెక్టరుకు ఇస్తే బాగుంటుంది. ఆ విధంగా మార్పు చేసేదానికి అవకాశముందా ?

శ్రీ కె. రామచంద్రరావు :— ప్రస్తుతము విన్న పంచాయితీలో ఎగ్జిక్యూటివ్ అధికారిటీ సర్పంచిలదే వుండడంవల్ల అది జరుగుతూ వుంది. ఇది ప్రభుత్వ దృష్టికి కూడా వచ్చింది. దాన్ని ఆలోచన చేసి, వీలైన మేరకు తగ్గించడానికి ప్రయత్నము చేస్తాము.

శ్రీ ఎ. జనార్ధనరావు (పెద్దాపురం) :- 100 పర్సెంటు పన్ను వసూలు చేసే వారిని గురించి చెప్పారు. ప్రత్యేకంగా శ్రీకాకుళం జిల్లాలో ఏ ఏ సమితులలో పంచాయితీలలో ఎంతెంత బోనస్ యిచ్చారు? ఎక్కడ యివ్వలేదు ?

మిష్టర్ స్పీకర్ :- వారికి అ భోగట్టా యివ్వండి. లేకపోతే జి. ఓ. నెం. కోడ్ చేయండి.

శ్రీ కె. రామచంద్రరావు :- ఏఏ సమితులలో ఇచ్చామో జి. ఓ. వుంది. దాని నెం. జి. ఓ. ఎం. ఎస్. నెం. 131 తేది 14-3-84

మిష్టర్ స్పీకర్ :- ఆ జి. ఓ. ను టేబుల్‌మీద ప్లేస్ చేయండి.

శ్రీ కె. రామచంద్రరావు :- అలాగే.

CONSTRUCTION OF HOUSES FOR HARIJANS IN PADIRI KUPPAM VILLAGE IN CHITTOOR DISTRIGT

252—

*2641-(K)-Q.- Sarvasri Majji Narayana Rao, (Sompeta), J. Prasada Rao, (Sathupalli), A. G. Krishna, (Ibrahimpatnam), S. Santhosh Reddy, (Armoor), B Sammaiah, (Parkal) :- will the Minister for Social Welfare be pleased to state :

(a) Whether it is a fact that the Chief Minister gave an assurance that houses will be con tructed within two months in Padiri Kuppam for 85 Harijans whose houses were gutted even though the quota of Housing Colonies was completed in Chittor District :

(b) the reason for not constructing those houses so far, even though nine months had elapased.

(c) whether the construction of those houses will be taken up at least now; and

(d) if so, when they will be completed ?

సాంఘిక సంక్షేమ శాఖామంత్రిణి (శ్రీమతి కె. ప్రతిభా భారతి)

ఎ. అవునండి వదిలికుప్పంలో ఇండ్లు కాలిపోయిన హరిజనులకు ప్రభ్నలో పేర్కొన్నట్లు 85 ఇండ్ల నిర్మాణం కాకుండా 88 ఇండ్ల నిర్మాణం పని చేపట్టడం జరిగింది.

బి. అన్నివిధాల ఆ ఇళ్ల నిర్మాణం ఇవివరకే పూర్తిచేసి, ఆ హరిజనులకు అప్పగించడం జరిగింది.

సి.డి. ఈ ప్రశ్నలకు తావులేదు.

శ్రీ వి. సుబ్బయ్య :- కేవలము ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టారని అంటున్నారు. అవి ఎంత లోపు పూర్తి చేస్తారు? వాళ్ళకు చాలా ఇబ్బందులను గురవుతున్నారు. ప్రభుత్వము కేవలం ఇండ్ల నిర్మాణముతోనే సరిపెట్టుకోక, వాళ్ళకు ఇతరత్రా ఏమైనా అధికంగా సహాయ పడేందుకు పథకాలు ఎమయినా చేపట్టారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ఇండ్లు జనవరి నెలలో కాలిపోయాయి. మొట్టమొదట్రిగాము, ఫస్టు వీక్‌లో కాలిపోతే, రెండవ వారములో అప్లికేషన్స్ ఇచ్చాము. ఫిబ్రవరి మొదటి వీక్‌లో స్టార్ట్ అయినాయి. డిసెంబరు 83లో పూర్తి అయినాయి. ఇండ్లు. 83 లోనే వాళ్ళు ఇళ్లలో చేరినాము. వాళ్ళకు గృహాలను నిర్మించడమే కాకుండా, ఒక గొట్టపు బావి, రెండు దిగుడు బావులు కూడా త్రాగే నీళ్ళకు సదుపాయం అయింది. రెండు గొట్టపు బావులలో ఒకటి వ్యవసాయానికి మార్చాము. ఒకటి అంతకు ముందే వుంది. ఎస్. ఆర్ ఇ. పి. నిధుల నుండి 35 వేలు కాలనీలో రోడ్ల నిర్మాణానికి ఉపయోగించాము. సాధారణ నిధి నుండి 35 వేలు సామూహిక భవనములకు సమకూర్చబడింది. ప్రధానమంత్రి సహాయనిధి నుండి ప్రతి గ్రామానికి వసారా నిర్మించడానికి గాను 2 వేలు అదనంగా సమకూర్చడం జరిగింది. రక్కువ కాలములోనే ఈ పనిని పూర్తి చేయడం జరుగుతుంది. కాలనీ కొరకు పాఠశాల భవనం మంజూరు చేశాము. ఈ భవన నిర్మాణము త్వరలో పూర్తి చేస్తాము.

శ్రీ మొహమ్మద్ రజబ్ ఆలీ (సుజాతా నగర్) :- హరిజనులకు, గిరిజనులకు ప్రతి సంవత్సరము అగ్ని ప్రమాదము జరిగి, ఇండ్లు కాలిపోతున్నాయి. ఎలాగూ

రాష్ట్ర ప్రభుత్వము వక్కా ఇండ్ల నిర్మాణం కోసము యోచిస్తున్నారు కాబట్టి, ఇలా కాలిపోయిన వారికి చిన్న చిన్న సహాయం చేసే బదులుగా వక్కా ఇండ్లు నిర్మించడానికి పూనుకొంటుందా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ఈ విషయం పరిశీలన చేస్తాము.

ESTABLISHMENT OF TODDY TAPPERS DEVELOPMENT CORPORATION

253 —

*2580-(G) Q — Sri Vasantha Nageswara Rao :- Will the Minister for Excise be pleased to state :

(a) whether the Government have decided to establish "Toddy Tappers Development Corporation" for the improvement of the conditions of toddy tappers in the State ;

(b) whether any representation has been submitted to the State Government in the toddy tappers meeting held on 6-8-1983; and

(c) if so, the steps proposed to be taken by the Government ?

అబ్కారీ శాఖ మంత్రి (టి. జీవన్‌రెడ్డి)

ఎ) లేదండీ.

బి) అవునండీ.

సి) కల్లుగీత కార్మికుల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో లేదు.

శ్రీ డి. సత్యనారాయణ :- కల్లుగీత కార్మికులకు ప్రభుత్వమొక అభివృద్ధి కార్యక్రమాన్ని చేయడానికి వాగ్దానము చేసింది. ఈ ప్రభుత్వము వచ్చిన తదువాత ఏమయినా మార్పు చేసిందా ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- కల్లు గీత కార్మికుల వెల్‌ఫేర్ విషయంలో ప్రభుత్వము ఎన్నో కార్యక్రమాలు వేపట్టాము. చెట్ల పంపకము ప్రపోర్షనేట్‌గా తీసివేయడమే కానివ్వండి, చెట్లను 32 నుండి 48 వరకు పెంచడమే కానివ్వండి; గ్రామానికి ఒక సొసైటీ ఏర్పాటు చేయడమే కానివ్వండి, గీసే వానికే చెట్టు పథకము ఏర్పాటు చేయడమే కానివ్వండి. ఇలాంటి ఎన్నో వెల్‌ఫేర్ పథకాలు గీతకార్మికులను దృష్టిలో పెట్టుకొని చేశాము. కార్పొరేషన్ విషయం చూసినట్లయితే, ప్రస్తుత పరిస్థితులలో కార్పొరేషన్ స్టార్ట్ చేయడం అంత సబబుగా వుండదనే ఉద్దేశముతో దాన్ని చేపట్టలేదు.

శ్రీ ఎం. జగన్నాధం (వర్ధన్నపేట్) :- గీత పారిశ్రామికుల సహకార సంఘాలు 3 వేలకు పైగా వున్నాయి వీటిలో ఫెడరేషన్ ఒకటి ప్రభుత్వము వాటి రిజిస్టరు చేశాము. అనేకసార్లు మంత్రిగారు అనేక సభలలో వాగ్దానము కూడా చేశారు. వీరి వెల్‌ఫేర్ స్కీములు క్రింద వీరికి అప్పుడు యిస్తామే కాకుండా, ఆర్థిక సంస్థను నెలకొల్పుతామని అన్నారు. ఫెడరేషన్ అయినా పునరుద్ధరించండి లేదా ఆర్థిక సంస్థను అయినా పెట్టండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఫెడరేషన్ పునరుద్ధరించడంలోనైనా మార్పులు చేర్పులు చేస్తే గీత కార్మికులకు లాభము ఉంటుందో దాన్ని పరిశీలనగా ప్రభుత్వానికి ప్రభుత్వము ఆలోచిస్తుంది. దానిని గురించి పరిశీలన చేస్తుంది ఇంతవరకూ ఈ సభలో జవాబు చెప్పడం కూడా జరిగింది. ఆ విషయం తప్పకుండా చూస్తాము.

శ్రీ ఎం. నారాయణరావు :- గీసే వాడికి చెట్టు పథకముండేది. అది మానేసే స్టుంది. తాటాకులలో పాలు పెరుగుతున్నాయి. గ్రామంలో గీసేవాడికి చెట్టు పోయింది. పోర్టులంటూ, అభివృద్ధి అంటారు. గీత గీసేవాడికి అభివృద్ధి ఎక్కడలో మూడూర ఆక్షన్ పెడతారా ?

శ్రీ బి. జీవన్‌రెడ్డి :- గీసే వాడికి చెట్టు పథకము ప్రస్తుతం అమలులో వుంది. ఏ గ్రామంలోనైనా సొసైటీ ఏర్పాటు చేసే పరిస్థితి లేకపోతే మొబిలైజ్ టి. ఎఫ్. డి. పథకము క్రింద ముందుకు వస్తే, వాళ్ళకు ఎలాంటి చెయ్యడం జరుగుతుంది. గ్రామాలలో ఆక్షన్ పెట్టే పరిస్థితి లేదు. ఎక్కడయితే సొసైటీలు గాని, టి. ఎఫ్. డి. లు గాని ముందుకు రావడంలేదో, ఆ గ్రామాలలో మాత్రమే ఆక్షన్ పెట్టడం జరుగుతున్నది.

శ్రీ ఎం. నారాయణరావు :— భోగస్ సొసైటీలను ఏర్పాటు చేసి, దానిమీద లాభము పొందుతున్నారు. వాటి మీద ఏమీచర్య తీసుకుంటారు ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :— అటువంటి సొసైటీలు ప్రభుత్వ దృష్టికి వచ్చినపుడు ఏప్పటికప్పుడు అధికారులు తనిఖీచేసి, వాటిని కాన్సిల్ చేయడం జరుగుతున్నది.

శ్రీ వి. నాగేశ్వరరావు :— గీత కార్మికుల డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎప్పుడు ఏర్పాటు చేస్తారు ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :— కార్పొరేషన్ గురించి ప్రశ్నలో అడిగారు. జగన్నాధం గారు ఫెడరేషన్ గురించి అడిగారు. కార్పొరేషన్ ఏర్పాటుచేసే అవసరము లేదని చెప్పాము. ఫెడరేషన్ ఏర్పాటు విషయం ఆలోచిస్తానని అన్నాను.

శ్రీ ఎ. నాగేశ్వరరావు :— అలాగయిసట్లయితే, ఫెడరేషన్ ద్వారానైనా, ఆంధ్రప్రదేశ్‌లో వున్న కల్లుగీత కార్మికులకు ఏవిధంగా లాభం చేకూరుతుందో చచ్చిపోయిన గీత కార్మికుని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా మంజూరు గురించి ప్రభుత్వము ఆలోచన చేసిందా? గీత కార్మికుల సహకారం కోసము నిర్దిష్టంగా ప్రభుత్వము తీసుకున్న చర్యలు ఏమి, తీసుకోదలచుకొన్న చర్యలు ఏమి?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :— అధ్యక్షా, గీత కార్మికులు చెట్లపైనుంచి పడిపోయి చనిపోయినపుడు ఎక్స్‌గ్రేషియా ఎమౌంటు యివరకు 2,000 రూపాయలు యిస్తే దానిని యిప్పుడు 5,000 రూపాయలకు పెంచడం జరిగింది. తదనంతర ప్రతి జిల్లాలోనూ గీత కార్మికులకు ఫెడరేషన్‌ద్వారా ఎక్. ఐ. పి. లో యిచ్చేమాదిరిగా తాడి చెట్టు ఎక్కి గీయకుండా మానివేసినవారికి కొంతడబ్బు యిచ్చేవిధంగా వారి ఫామిలీకి ఫామిలీ బెనిఫిట్ ఫండు యిచ్చేవిధంగా ఒక విధానం రూపొందించడానికి ప్రయత్నం జరుగుతోంది.

శ్రీ కె. విద్యాధరరావు :— (చింతలపూడి) ఈ గీత కార్మిక సంఘాలు ఏకేజెన్సీలో యూనిసన్‌గా ప్రెసిడెంట్సును ఎన్నుకోకపోతే ఆ సంఘాలను గుర్తించడం జరగదని ఎక్సయిజ్ అధికారులు అంటున్నారు. అటువంటి విషయాలు ఏమైనా మంత్రిగారి దృష్టికి వచ్చాయా? మేము ఏమైనా అటువంటి విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే ఆ సంఘాలు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి యిస్తారా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :— ఎక్కడైనా సొసైటీలలో వేధాభిప్రాయాలు రావచ్చును. మెజారిటీ సభ్యులు ఒక అభిప్రాయానికి వచ్చినపుడు ఆ సొసైటీలు బాగా పని చేస్తాయి. ఎక్కడైనా సొసైటీలు ఏర్పడకుండా అధికారులు అవరోధం కల్పిస్తున్నట్లు గౌరవసభ్యులు నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా అక్కడ సొసైటీలు ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. పి. రెడ్డెయ్య :— (ఉయ్యూరు) ఈ కోఆపరేటివ్ సొసైటీలలో సభ్యులుగా చేరడానికి ఒక చిక్కు సమస్య వస్తున్నది. ఆ విషయాలు ఇదివరకు మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. సొసైటీ ప్రెసిడెంట్లుగాను ఒప్పుకోకపోతే అప్లికేషను పెట్టినా వారి సభ్యులకు చేసుకోవడం లేదు. దానిగురించి గీత కార్మికులలో రాష్ట్రం అంతటా ఆందోళనగా ఉంది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని యీ సొసైటీలు సక్రమంగా నడవడానికి చట్టానికి ఒక ఎమెండుమెంటు తీసుకురావాలి. ముఖ్యమంత్రిగారు గీత కార్మికుల విషయంలో మాట్లాడుతూ గీసేవాడిదే చెట్టు. దున్నేవాడిదే భూమి అనే స్లోగన్స్ చెప్పారు కనుక చెట్లు గీసుకోవడానికి యీ వేలంపాటను రద్దుచేసి గీత కార్మికులకే ఆ చెట్టు అప్పచెప్పే ఆలోచన యీ ప్రభుత్వం చేస్తుందా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- ఏదైనా సొసైటీలో చేరడానికి ఒకరను అప్లికేషన్ పెట్టుకుంటే అతనికి మెంబర్‌షిప్ ఇవ్వడానికి 60 రోజులు టైము తీసుకోవచ్చును. ఒకవేళ మెంబరుగా జేర్చుకోకపోతే ఎందుకు చేర్చుకోలేదో చెబుతూ అతని అప్లికేషన్ రిజెక్టు చేసినట్లు తెలియపరచాలి. అట్లా రిజెక్టు చేసినపుడు జిల్లాలో ఉండే కోఆపరేటివ్ ఆఫీసుకు ఆ విషయం తెలియజేస్తే సోమోటో మెంబరుషిప్ ఎవరికైనా ఆ ఆఫీసు ఇచ్చే అవకాశం ఉంది. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే అవన్నీ లిబరల్ చేయడానికి పరిశీలన చేస్తాము. ప్రస్తుతం ఉన్న ఎస్సయిక్ పోలసీ ప్రకారంగా కల్లుగీత ఆనేది ఒక వృత్తిపరంగా కాకుండా, గవర్నమెంటు ఆదాయం చేకూర్చడమే ధ్యేయంగా కాకుండా ఎ చెట్లను వేలం వేయకుండా సొసైటీ వారికి, టూవర్డ్సు మాత్రమే ఆ చెట్లు ఇవ్వడం జరుగుతుందని పరిశీలిస్తున్నాను.

శ్రీ కొత్త రాజశేఖర్ రెడ్డి (నాగార్జునసాగర్) :- గీత కార్మిక సంఘం పెట్టి అందరికి సభ్యులకు లాభం కల్గించాలని ప్రభుత్వ ఉద్దేశ్యం. కాని ఈ సహకార సంఘాలలో ప్రెసిడెంట్లు, వారి మేనేజిమెంట్లు మొత్తం దోపిడీ చేస్తూ సభ్యులను సొసైటీనుంచి వెళ్ళగొట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందుసంఘాలలో ఈ గీత కార్మికులను చేర్చుకోనివ్వడంలేదు. ఈ కార్మికులకు న్యాయం చేయాలంటే చట్టరీత్యా వారికి ఆధారం కలిగించాలి. పట్టేదారులు ఈ కార్మికులకు రెమ్యూనరేషన్ సరిగా ఇవ్వడంలేదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- పట్టేదారు రెమ్యూనరేషన్ డైరెక్టుగా ఈ సొసైటీల ద్వారా మొత్తంగా ఇవ్వడం జరుగుతోంది. ఇవివరకు పద్ధతి ప్రకారంగా సొసైటీవారు గవర్నమెంటులో డిపాజిటు చేస్తే వెంటనే గవర్నమెంటు మెంబర్లకు ఇవ్వడం జరిగేది. దాని ద్వారా మొత్తం రెమ్యూనరేషన్ రావడం వాయిదాపడ జరిగేది. అట్లాగ జరగకుండా ఈ పద్ధతిగా డైరెక్టుపేమెంటు చేయడం జరుగుతోంది ఎక్కడైనా కంప్లైయింటులు ఉంటే, దానికి వ్యతిరేకంగా జరుగుతూ ఉంటే వారి మీద చర్య తీసుకుంటాము.

శ్రీ జి. వెంకటస్వామి నాయుడు (కడియం) :- ఈ గీత కార్మిక సంఘాలని చెప్పి కొన్ని చోట్ల బోగస్ సొసైటీలు ఫారమ్ చేస్తున్నారు. అటువంటి సొసైటీల గురించి జిల్లాలలోని ఎక్సయిజ్ సూపరింటెండెంట్‌తో చెప్పినా ఏమీ యాక్షన్ తీసుకోవడంలేదు. కిళ్ళీ కొట్లలో పనిచేసే వారిని కూడా ఈ గీత కార్మిక సొసైటీలలో మెంబర్లుగా చేసి ఎక్సయిజ్ కార్మికులకు అన్యాయం చేస్తున్నారు. ఈ తాటిచెట్లు ఉన్న రైతులకు గీత కార్మికులు ఎంత డబ్బు ఇస్తున్నారు? ఈ సొసైటీలవారు చెట్టు ఒక్కింటికి ఎంత డబ్బు ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :— మైతు భూమి పట్టా భూమి అయితే చెట్టుకు 10 రూపాయలు, గవర్నమెంటు ల్యాండు అయితే చెట్టుకు 5 రూపాయలు యివ్వడం జరుగుతోంది. టోగన్ సొసైటీల ఏర్పాటు విషయంలో దానికి సంబంధించిన అధికారులు గాని యితరులు గాని వారి పేర్లు యిస్తే వారిమీద చర్య తీసుకుంటాము. ప్రభుత్వానికి అంగీకరించిన రెంటల్ ప్రకారం సొసైటీలకు ఎన్ని చెట్లు ఎలాటిమెంటు జరిగిందో దానికి ప్రీ టాక్సు టాపులో వాటు ప్రభుత్వానికి కట్టాలి. ఆ విధంగా వారు ప్రభుత్వానికి కట్టడం జరుగుతోంది.

శ్రీ ముహమ్మద్ రజాలి :- ఎన్నికల ముందు యీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు కల్లు గీత కార్మికులను యీ కాంట్రాక్టర్ల నుండి విముక్తి చేసి ఎన్నో సమస్యలు వారికి కలిగిస్తామని ఎక్స్‌ప్లాయిటేషన్ నుండి విముక్తి చేస్తామని చెప్పారు. వాని యిప్పుడు ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు దానికి భిన్నంగా జరుగుతున్నాయి. అందుకు కారణాలు ఏమిటి ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- ప్రభుత్వ పోలసీలకు భిన్నంగా యీ ప్రభుత్వం వ్యవహరించడం లేదు. గీత కార్మికులకు వారి సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఏ ఏ చర్యలు తీసుకోవాలో అవన్నీ తీసుకుంటున్నాము. గీత కార్మికుడు చెట్టుమీద నుంచి పడిపోతే చనిపోయినప్పుడు అతనికి 2000 రూపాయలు నష్టపరిహారం యిచ్చేది 5000 రూపాయలకు పెంచడం జరిగింది. రూ రెండు లూ ర్తిగా ఎత్తివేయడం, కాని ఇంకను మంచి బెస్ట్ సొసైటీలు ఉంటే దాని ద్వారా గ్రామాలలో టోగన్ సొసైటీలుగా ఏర్పాటి అన్యాయం చేస్తున్నట్లు వాటిని విడదీసి ప్రతి రెవెన్యూ విలేజికి ఒక సొసైటీ క్రింద విడదీసి చేయడం జరుగుతోంది. ఇంకా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు యీ గీత కార్మికులు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ ముహమ్మద్ రజాలి :- కాంట్రాక్టర్ల నుంచి గీత కార్మికులను విముక్తి చేసి వారికి రక్షణ కల్పిస్తామన్నారు. కాని యీ మాటలు అపులు జరగడంలేదు. ఆ మాటలుతిరిగినంగా ఆచరణలో జరుగుతున్నది. సిటీకి దగ్గరలో ఉన్న గ్రామాల డిస్టెన్సును తగ్గించి అక్కడ పాత పద్ధతిని పెట్టారు. కార్మికులకు సొసైటీలు ఏర్పాటు చేయకుండా టోగన్ సొసైటీలకు అనుమతి యిస్తున్నారు.

Shri T. Jeevan Reddy :- Sir, except in Grade I and II Municipalities in all the other villages preference is being given to the Societies and T F Ts., only.

ఎక్కడా కూడా కాంట్రాక్టర్లకు యిచ్చి వేలం పద్ధతి అమలు చేయడంలేదు. 1982వ సంవత్సరంతో కంపేర్ చేస్తే యీ టి. ఎం. సి. షాప్స్ పెంచడం జరిగింది. తరువాత సిటీ లిమిట్ తగ్గించకుండా యిదివరకు ఉన్న 8 కి. మీ. దూరం ఉంచాము.

శ్రీ ఎ. ప్రభాకరరావు (పుల్లేశ్వరం) :— అధ్యక్షా, ఇంతకు ముందు వరకూ గీత కార్మిక సంఘాలకు మూడు సంవత్సరాలకు ఒకసారి లైసెన్సు యిచ్చేవారు. ప్రస్తుతం ఒక సంవత్సరానికి ఇస్తున్నారు. దానివల్ల కార్మిక సంఘాలన్నీ అధికారుల చేతిలో ఇబ్బందుల పాలవుతున్నాయి. ఇక మామూళ్ళ సంగతి అందరికీ తెలిసిందే. ప్రతి సంవత్సరం లైసెన్సు తీసుకోవడం అంటే కష్టం అని కొన్ని రిప్రజంటేషన్లు ఎచ్చాయి. కనుక మూడు సంవత్సరాలకు చేయడానికి పరిశీలిస్తారా ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :— తప్పకుండా తగు చర్య తీసుకుంటాము.

శ్రీ ఎస్. సంజీవరావు (చిన్నూర్) :— అధ్యక్షా, ప్రయివేట్ యాజమాన్యంలో అవకేవిన్ షాపులను రాష్ట్రంలో తీసివేశారు కదా ? ప్రయివేట్ షాపులు ఏయే గ్రామాల్లో ఎక్కడెక్కడ ఏ గ్రామాలలో గిరిజనులున్నారో, ఆ గ్రామాలలో ఉన్నవాటిని కాంట్రాక్టర్లు తీసుకోవడం ఉంది. అన్నాకాక ప్రయివేట్‌వే ఆ షాప్స్ యివ్వాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా ? ఆ రకంగా చేస్తారా ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :— ప్రయివేట్ మోడల్ కోఆపరేటివ్ షాపులు పోగొట్టుకున్నాయనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిన వృత్తాంతాలు ఎక్కువైతే 50 శాతం కంటె ఎక్కువగా ప్రయివేట్స్ నివసిస్తున్నారో అక్కడ షాప్స్ పోగొట్టేటట్లు ఇవ్వడం. పాపులేషన్ తక్కువగా ఉండి, పోగొట్టే పరిస్థితి వస్తే అవకాశం బట్టి లాట్లు పెంచడం జరుగుతోంది. అంతేకాని ఈ విధానం ద్వారా ఏ రకంగా ప్రయివేట్స్ ఉన్న ప్రదేశాలలో నష్టం జరగడం లేదు.

CONDUCTING OF PANCHAYAT-WISE AUCTIONS OF ARRACK SHOPS IN THE STATE

254—

*2266-Q.-Sri V. Kesanna (Gorantla) :— Will the Minister for Excise be pleased to state :

(a) whether it is a fact that only a few land-lords are able to obtain arrack contracts and are earning huge profits, consequent on the auctioning of arrack shops by grouping some taluks in the State; and

(b) if so, whether the Government will take steps to conduct Panchayat-wise auctions in order to provide employment to weaker sections?

అబ్కారీశాఖ మంత్రి శ్రీ టి. జీవన్‌రెడ్డి

(ఎ) లేదండి. చిన్న చిన్న కాంట్రాక్టర్లను కూడా పాల్గొనే అవకాశం కల్పించేందుకు వీలుగా గ్రూపు దుకాణాల వేలంతోపాటు గ్రామాల వారీ దుకాణాలను వేలం వేసేందుకు ప్రకటించడం జరుగుతున్నది.

(బి) పై (ఎ) ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో తెలిపిన విధంగా పీలైనంత వరకు వారికి ఆ ఆవకాశం ఇవివరకే కల్పించడం జరిగింది.

శ్రీ వి. కేశవన్న :— అధ్యక్షా, గ్రామాలను కలిపి వేలంవర్ధతి పెట్టడంవల్ల కొంతమంది బలమైన వ్యక్తులు ఆధికారాన్ని తమ చేతిలో పెట్టుకొని, అధికలాభాలు గడిస్తున్నారు. పారలెల్ గవర్నమెంటు నడుపుకున్నారు అన్నా ఆశ్చర్యం లేదు. కనీసం పంచాయితీ గ్రామాలలో అయినా సెపరేట్‌గా వేలం పెట్టిస్తారా ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :— అధ్యక్షా, యూనిట్ ఆక్షన్ పెట్టెముందు ప్రతి గ్రామ పంచాయతీ వైడ్‌గా ఆక్షన్ పెట్టి, ఒక్కో తాలూకాను గ్రూపుచేసి, తాలూకాకు హెవ్వి మొత్తం వస్తుందా లేక గ్రామాలవారీగా ఎక్కువ మొత్తం వస్తుందా అనేది చూసి నిర్ణయించడం జరుగుతుంది. గ్రామాలకు పూర్తిగా అవకాశం కల్పించడం వేదనే వాదన సరైనది కాదు. గ్రామాలు అవకాశం ఇచ్చి, అక్కడ పాట తక్కువగా ఉంటే తాలూకాకు ఇవ్వడం జరుగుతుంది. గ్రామాలకూడా పాట పాడుకునే అవకాశం రావాలనే ఈ ప్రభుత్వం వచ్చిందని వినవి చేస్తున్నాను.

శ్రీ బి. హెచ్. భూపతిరావు (పారేర్):- అధ్యక్షా, రజాబ్ అలిగారి ప్రశ్నకు మంత్రిగారినుండి జవాబు రాలేదు. గిరిజనుల పేరుతో బలహీనవర్గాలపేరుతో పాటలు పాడి భూస్వాములు రాష్ట్రంలో కోట్లాది రూపాయలు గడిస్తున్నారు. కనుక వేదలు లాభపడటానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? లేకపోతే లోగడ ప్రభుత్వం తీరులోనే ఉంటుందా ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :— అధ్యక్షా, రజాబ్ అలిగారి ప్రశ్నను కల్లాగీత కార్మికులను దృష్టిలో పెట్టుకుని జవాబు చెప్పడమైంది. ఈ ప్రశ్న యూనిట్‌ను దృష్టిలో పెట్టుకుని అన్నది. యూనిట్ షాపులను ఆక్షన్ వేయడం జరుగుతుంది. వేలం పద్ధతిలో గ్రామాలకు సరైన అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో గ్రామాలను గ్రూపుచేసి ఆక్షన్ పెట్టడం, అవేరకంగా తాలూకావారీగా ఆక్షన్‌పెట్టడం జరిగింది. దీనివల్ల పెట్టుబడిదారులకు ఎటువంటి అవకాశం ఉండదు. ఈ రకంగా ఉంటే పెట్టుబడిదారులకు ఏ అవకాశం వుండదని వినవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— (నరసంపేట) అధ్యక్షా, రాష్ట్రంలో సారా కంట్రాక్టర్లు ఒక సిండికేటుగా ఏర్పడి జిల్లాలకు జిల్లాలే గుత్తాధిపత్యం వహించి, నడుపుతున్న సంగతి ప్రభుత్వానికి తెలుసా? అంతేకాక వారు యాంటిసోషల్ ఎలిమెంట్స్‌ను జీపులలో వ్యానులలో పోషించుకుంటూ- త్రిప్పుతుండటమే కాక పోలీసు ఉద్యోగస్థులను ఎక్సైజు అధికారులను తీసుకుని సామాన్య జనంమీద విచ్చలవిడిగా దౌర్జన్యం చేసి, పార్లల్ గవర్నమెంటు నడుపుతున్న సంగతి, పెద్దఎత్తున కల్తీ సారా ఉత్పత్తి చేసి అమ్ముతున్న సంగతి ప్రభుత్వానికి తెలుసా ? ఏమి చర్య తీసుకుంటున్నారు?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- కల్తీ సారా వ్యాపారం చేసేవారిపై చర్య తీసుకోవడం ఆ కంట్రాక్టర్ల మకాంను రద్దు చేయడం జరుగుతుంది. పోలీసు అధికారులు రాని ఎక్సైజు అధికారులు రాని కంట్రాక్టర్లతో కుమ్మక్కు కావడం సంభవం కాదు. ఎక్కడైనా కంట్రాక్టర్ల దౌర్జన్యం ఉంటే ఆ సంగతి గౌరవ సభ్యులు చెబితే చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. ఓంకార్ :- ఒక ప్రాంతం అని కాదు, రాష్ట్రం వ్యాప్తంగా ఉంది. ఈ విషయం మీ దృష్టికి వచ్చింది. ప్రభుత్వం వారిని సమర్థిస్తోందా? ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- సమర్థించడం లేదు. సామాన్యులపైన కంట్రాక్టర్లు ఏవైనా దౌర్జన్యాలు చేస్తుంటే, మా దృష్టికి వస్తే వారి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. ఓంకార్ :- అధ్యక్షా, ఒకవైపు సంపూర్తిగా సారా కాంట్రాక్టర్లు నిండితేముగా ఏర్పడిన మాట నిజమని అంగీకరించారు. గ్రామాల వారీగా వేలం పెడితే ఎక్కువ ఉపయోగమా, లేక తాలూకా వారీగా పెడితే ఉపయోగమా అనేది చూసి చేయడం జరుగుతుందని వారు చెప్పారు. తాలూకా వారీగా గ్రూపు అనే పద్ధతో ఒక్కొక్క కంట్రాక్టరు కొన్ని తాలూకాలు తీసుకుని, గుత్తాధిపత్యం వహిస్తూ, రాజ్యం ఏలుకున్నారు. అటువంటి వ్యవస్థకు అవకాశం లేకుండా చేస్తారా? లా అండ్ ఆర్డర్‌ను దారి చేసులో పెట్టుకున్నారు. అన్ని జిల్లాల నుంచి ఇటువంటి సమస్యలు వస్తున్నాయి. ఈ వ్యవస్థను ధ్వంసం చేయడానికి ఏ చర్య తీసుకుంటారు?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- అధ్యక్షా, తాలూకాను గ్రూపుగా పాడే అవకాశం లేకుండా ఏ తాలూకాకు ఆ తాలూకాలో ఆక్షన్ పెట్టడం జరుగుతోంది. ఇండివిడ్యువల్‌గా తాలూకా వారీగా ఆక్షన్ పెట్టి, ఎవరు ఎక్కువ పాడితే వారికి ఇవ్వడం జరుగుతుంది. కంట్రాక్టర్లకే అవకాశం లేకుండా అందరూ ధర పలికే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది. సామాన్య ప్రజలపై కంట్రాక్టర్లు ఎవరు దౌర్జన్యం చేసినా సహించేది లేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- అధ్యక్షా ఇప్పుడున్న పద్ధతిలో తాలూకావారీగా ఆక్షన్ పెడుతున్నారు. కోస్టల్ ఆంధ్రాలో గ్రామాల వారీగా ఆక్షన్ జరగడం లేదు. తాలూకా వారీగా ఆక్షన్ పెట్టడంవల్ల వచ్చే నష్టం ఏమంటే గుత్తాధిపత్యం మాత్రమే కాక పాడినవారు సకిలీ మందు కలిపి అధిక విషం ఇచ్చే పరిస్థితి కల్పించిన మాట వాస్తవమా? కనుక గ్రామాలలో ఆక్షన్ పెడితే హైదరాబాదు నుంచి ఈ మందు తీసుకుని వచ్చి కలిపే అవకాశం లేదు కనుక గ్రామాల వారీగా ఆక్షన్ పెడితే

ఆదాయం పెరుగుతుందని భావిస్తున్నారా? సకరీ సారాను అరికట్టడాని కమిటీనాటులో పరె పేబులింగ్ సిస్టం ప్రవేశపెడతారా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి:— తప్పకుండా అధ్యక్ష. కొత్త పద్ధతిగురించి ప్రభుత్వం ఆలోచన చేయడం జరుగుతుంది. గ్రామాలవారీగా ఆక్షన్ పెట్టడం జరుగుతుంది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లూరు):— తాటాకా వారీగా గ్రూపును ఏర్పాటుచేసి, అరక్ షాప్పుకు ఒక రింగు ఏర్పాటుచేసి, సిండికేట్ను ఏర్పాటు చేసుకుని వాళ్ళకు మీరు ఇస్తే, దాని దుష్పరిణామాలు మీరు అర్థం చేసుకుంటారో లేదో నాకు అవగాహన కావడం లేదు. కల్లు సొసైటీ, గీత కార్మికుల సంక్షేమం గురించి మీరు ఆలోచిస్తున్నారా? ఈ పెద్ద అరక్ కంట్రాక్టర్ల వల్ల రాబోయే రెండేళ్ళలో ఎక్సయిజులో ఉండేటువంటి అవినీతిలతో మొత్తంగా కల్లుసొసైటీలను ధ్వంసం చేయడానికి ఒక కార్యక్రమాన్ని తీసుకుంటున్నారు. దానివల్ల ప్రభావం పడి సిబ్బంది రాబోతున్నాయి. ప్రభుత్వం ఆనుకరిస్తున్న గీత కార్మికుల సంక్షేమ కార్యక్రమానికి ఇది గొడ్డలిపెట్టుగా తయారయింది. తాటాకా వారీగా గ్రూపుచేసే కార్యక్రమానికి స్వస్తి చెబుతారా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి:— సిండికేట్ వానివ్వండి, ఏ వేర్పకంపెనీయి వానివ్వండి అనుకూలంగా ఉండాలని చెప్పి ఆ విధమైన పాలసీ ఎడాప్ట్ చేస్తున్నాము. గ్రామాల వారీగా పెట్టినా, తాటాకావారీగా పెట్టినా, ఏ తాటాకాకు ఆ తాటాకా ఇంతివిమ్యయ్యగా పెట్టడం జరుగుతుంది. తాటాకాకో హెచ్చుగా పెట్టడం జరిగింది. రొక్క పద్ధతి గురించి వచ్చే సంవత్సరం పరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:— ఒక్కొక్క తాటాకా అన్నారు?

శ్రీ టి. జీవన్‌రెడ్డి:— ఎక్కడయితే చిన్న తాటాకాలు, పాత తాటాకా పెద్ద తాటాకాగా ఉండి పాతదానిని డివైడ్ చేయడం జరిగిందో, రెండు తాటాకాలుగా సెపరేట్ చేసి మళ్ళీ తాటాకాలు పెట్టిన దృష్టాంతాలు ఉన్నాయి. అంతేకాని పూర్తిగా తాటాకాకు పెట్టడం లేదు.

శ్రీ మహ్మద్ రజాఖ్ అలీ:— ఆరుగు ఒక పెద్దలర్ సంస్థగా గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారు. వాస్తవంగా గ్రామాల్లో పెట్టారు అంటే, తాటాకాలు అంటున్నారు తాటాకా అంటే 50 నుంచి 100 గ్రామాంతరకూ ఉన్నది. ఆ ప్రాంతం ఏదో కంట్రాక్టరు తీసుకుని మొనాపలీగా ఉంటున్నది. లా అండ్ ఆర్డర్ చేతిలో పెట్టుకుని ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటున్నది. గ్రామాలవారీగా హక్కులుపెట్టి మీకు కావలసిన రాబడి వస్తుందో, రాదో అనేది అసెస్ చేసుకుంటూ, ఆ ప్రాంతవారిక మీద హక్కులు ఎందుకు కొనసాగించరు?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :— గ్రామాలవారీగా ఆక్షన్‌పెట్టి, తాలూకాల వారీగా వస్తున్న రాబడిని అంచనా వేసుకుని, తప్పకుండా గ్రామాలకు ఇవ్వడం జరుగుతుంది. ఎక్కడయితే రావడం లేదో, తక్కువ వచ్చే తాలూకా హెడ్ క్వార్టర్స్ ఉన్నాయో అక్కడ ఇది ఇవ్వడం జరుగుతుంది.

KILLING OF PERSONS IN THE NAME OF "NARABALI" TO MAHANKALI DEVATA IN BAVIGANI TANDA, RANGA REDDY DIST.

256—

*2608-(N) Q —Sarvasri Md. Rajab Ali , Gangineni Venkateswara Rao (Vinukonda), G. Mallesh (Asifabad), V. Abbaiah (Buraganpahad) and B. Bhupathi Rao : — Will the Chief Minister be pleased to state:

(a) Whether it is a fact that one Sri Alvala Satteyya was killed on April 23rd, 1983 in the name of 'Narabali' to Mahankali Devata in Bavigani Tanda of Ranga Reddy District ;

(b) Whether it is also a fact that the police did not take any action saying that the deceased died jumping into the well ;

(c) Whether it is also a fact that the deceased brother. A. Chinna Ramulu reported to the S. P. that he was killed ;

(d) Whether the postmartem report shows any signs of beating and injuries caused : and

(e) If so, the action taken by the Government ?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు)

(ఎ) (బి) లేదండి. 12-4-1983 రాత్రి భాను తాండాలో అల్వాల సత్తయ్య ప్రమాదవశాత్తు ఎండిపోయిన బావిలోపడి మరణించాడు. రిపోర్టు అందిన మీదట, క్రిమినల్ ప్రొసీజర్ కోడులోని 174 సెక్షను క్రింద నేరం నెం. 21/83 గా కేసు రిజిష్టరు చేసి దర్యాప్తు చేశాము.

(సి) లేదండి.

(డి) లేదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ :— యథార్థంగా నరబలి పేరుతో చంపి బావిలో వేసిన కేసును, హుషార్ చేస్తూ అక్కడి భూస్వాములు అంతా కలసి, పోలీసులు ప్రాసిన కట్టుకథలను మాకు వినిపించి మీరు వినండి అంటే ఎలా ? కనీసం యదార్థాలను వెలుగులోకి తేవడానికి ఇప్పటికైనా ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— ఈ విషయంలో అందిన వివరాల ప్రకారం ఇతను గొడుకులానికి చెందిన కల్లుగీసే పనిని ఆ రోజున ఏదో అడాడాడు నృత్యాలు, వేడుకలు, సందర్భంలో ఇతనిని ఒక కల్లు కుండ తెచ్చి ఇవ్వమని అడిగితే, అతను దానిని తీసుకెళ్ళగల్లు, అక్కడవాళ్లు ఇతనిని భోజనం చేయమంటే ఆ కల్లు, సారా ఈయనకూడా కొంచెం పుచ్చుకుని భోజనం చేసినట్లు తెలిసింది. తెల్లవారేసరికి ఇతని చొక్కా, వంచెం, చెప్పులు, ఒక కర్ర అక్కడ ఉన్నాయి, పనిమనిషి కనిపించలేదు. అతనూ అతని పోవడము అక్కడికి వెళ్ళగల్లు తెలిసినది. పోవడము ఉన్నాడు. ఇతను మాత్రం కనిపించలేదు. ఆ ప్రక్కనే ఉన్న గుడ్డివాడు చెప్పగా మెనకూ ఎవరో చూస్తే ఎండిపోయిన బావిలో శవం కనపడింది. పైనుంచి పడడం వల్ల వెన్నుపూస విరిగిపోయింది. మెళ నరం విరిగిపోవడంవల్ల అతను మరణించి ఉంటాడని డాక్టర్లు ఇచ్చిన రిపోర్టులో తేలిన విషయం. దాని విషయంలో అతను కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్ళి ఏదో తెలియని స్థితిలో అక్కడికి 10 గజాల దూరంలో తండాకు దగ్గరగా వున్న దానిలోపడి మరణించినట్లు రిపోర్టులో తెలిసిన విషయం అది చీకటి రాత్రి. అని చెప్పి మరవి చేస్తున్నాను.

శ్రీ యం. రామకృష్ణారావు (ఖమ్మం) :— అసలు ఆ రోజున గ్రామంలో మహంకాళి దేవతల పూజలు జరిగిన మాట వాస్తవమేనా? ఆ రిపోర్టు తెప్పించారా? అక్కడ దేవతల పూజలు జరిగి నరబలి ఇచ్చినట్లు మీ రిపోర్టులో వచ్చినవి. వాస్తవంగా దేవతల పూజలుచేసి నరబలి ఇచ్చిన మాట వాస్తవమేనా? ప్రత్యేకంగా ఎంక్వయిరీ చేయించారా? పోలీసులు కేసును హుషారు చేయడానికి కథలు పంపించినట్లు ఉంది.

శ్రీ ఎన్. రామారావు:- నరబలి అంటే మెళకాయ నరకడం అనేది సహజంగా జరుగుతుంది. అటువంటిది జరగలేదు. కేవలం దానిలో పైనుంచి రాళ్ళ మీద పడడం వల్ల నరం తెగి చనిపోయినట్లు డాక్టర్ల రిపోర్టు ద్వారా తెలిసిన విషయం.

శ్రీ యం. రామకృష్ణారావు :- అక్కడ దేవత పూజలు జరిగిన మాట వాస్తవమేనా?

శ్రీ ఎన్. టి. రామారావు :- పూజలు జరిగాయి. జరుగుతున్నప్పుడు లంజడా ఆడపడచు అక్కడికి వెళ్ళి, తెల్లవారి తిరిగివచ్చి చూస్తే ఇతను కనబడలేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట్): ఆ రోజు అక్కడ జరుగుతున్నటువంటి జాతరలో కల్లు అమ్మడానికి వీళ్ళు వెళ్ళారని, జవాబులోనే స్పష్టంగా ఉన్నది. కల్లు తాగిన తరువాత వీరు కూడా అక్కడే వున్నారు. రాత్రిపూట తీసుకువెళ్ళి, భోజనం పెట్టి అతనిని అక్కడే వుంచినట్లు చెబుతున్నారు. మెడ వెనకాల మాత్రమే కోసినట్లు ఉన్నదని చెబుతున్నారు. తెగిందని చెబుతున్నారు. తరువాత బట్టలు బయట

పున్నాయి, మనిషి శవం నీళ్ళు లేని బావిలో పడి ఉన్నది. నీళ్లు లేని బావిలో ఎలా చచ్చిపోతారు? దీని సారాంశం చూస్తేనే స్పష్టంగా హత్య చేసినట్లు కనబడుతోంది. కాబట్టి దీని విషయంలో ఇది స్పష్టంగా నరబలి అని చెప్పిన తువాత స్పెషల్‌గా ఎంక్వయిరీ చేయించారా? లేదా? ఆ పూటలో ఎంక్వయిరీ చేసిన తువాత యాక్షన్ ఏమి తీసుకున్నారు?

శ్రీ ఎన్. టి. రామారావు :- స్పష్టంగా ఎంక్వయిరీ చేయడం జరిగింది. చొక్కా, తువ్వాలు, చెప్పులు అక్కడ ఉన్నాయి. పొరపాటున బావిలో పడి, మెడ నరం కోయడం కాదు. తెగి చనిపోయాడు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- కాంకృత్యాలు తీర్చుకోవడానికి పోయిన వాళ్ళు విలేజీలో ఎవరయినా చొక్కాలు విప్పుతారా?

శ్రీ ఎన్. టి. రామారావు :- వాడు గాలి రాక చొక్కా తీసి పుండవచ్చు. మనమే రాత్రిపూట తీస్తూ వుంటాము.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- రాష్ట్రంలో ఈ మూఢనమ్మకాలతో నరబలి ఎక్కువ అవుతున్న మాట వాస్తవమేనా? ఈ నరబలి పదంతంతోనే తెనాలిలో 1982 లో ....

(INTERRUPTIONS)

Mr. SPEAKER ; Do not refer to all those things.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- కర్టెన్ వాకిట్లో చెంబిన 14 సంపత్సరాల బాలుడు, నోరులేని మూగవాడిని ఆనాడు హోమ మంత్రికి పుణ్య లోకయ్యగారికి సంబంధం పున్న లక్ష్మీ టాకీసులో నరబలి యిచ్చారు అనేది ప్రభుత్వానికి ఏదయినా —

(ఇంటరప్షన్)

నరబలి అనేవి వున్నాయి. నన్ను ప్రశ్న వేయనీయండి. పేపర్లో చదివాము. కనుకనే ఈ నరబలి అనే మూఢనమ్మకాల వలన అనేక మంది ప్రాణాలు తీస్తున్నారు కనుక ఈ నరబలిని నిషేధించే ఆలోచన ఏమయినా వుందా? ఒకవేళ నరబలి జరిగిందనే ఆరోపణలు వస్తే విచారణ జరిపిస్తారా? తెనాలిలో సినిమాహాలులో జరిగిన నరబలి పైన విచారణ జరిపిస్తారా?

(ఇంటరప్షన్)

నరబలి గురించి అడుగుతూ వుంటే ప్రతిపక్ష నభ్యులు భుజాలు ఎందుకు తడుముకుంటారు? నరబలి ఎక్కడ జరిగినా నిషేధించాలి? నరబలులు ఎక్కడ జరిగినా అమానుషం. ఎక్కడైనా జరిగాయనే వుదంతాలు ప్రభుత్వం దృష్టికి

ఏచ్చాయా? వస్తే విచారణ జరిపిస్తారా? తెలాం ఎప్పుడు టాకేరో నరబలి జరిగిన సంగతి ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వచ్చినట్లయితే ముఖ్యమంత్రిగారు విచారణ జరిపిస్తారా?

(ఇంటరప్షన్)

శ్రీ బి. సమ్మయ్య Expunged :

మిష్టర్ స్పీకర్ : మీరు అలాంటి ఆరోపణలు చేయకూడదు. I am very sorry. I am expunging what you said.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— ఈ నరబలి అనే ప్రశ్నకు సంబంధించిన పదంతం గురించి ఎలాంటి ప్రశ్నవేసినా నిస్సంకోచంగా ఎగువ సభలో ప్రతిపక్ష నాయకుడిని అరోపిస్తూ సందర్భం లేకుండా ప్రశ్న వేయకూడదు అనేది అనుగతము. కాబట్టి దీనిని ఎక్స్‌పంజ్ చేయాలి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఒకవిధంగా ప్రశ్నకు సంబంధం లేకుండా వేరే ప్రశ్నలు వేస్తున్నప్పుడు తమకు కంట్రోల్ చేసే అధికారం వుంది. ఇప్పుడు రజబలిగారు వేసిన సప్లిమెంటరీకి సంబంధించిన నరబలి విషయం మాత్రమే మాట్లాడుతున్నారు. దానిమీద సప్లిమెంటరీస్ అడుగుతున్నప్పుడు వరంత నాగేశ్వరరావుగారు లేచి వెంటనే ఎప్పుడో తెలాంలో జరిగిన నరబలి అనే విషయాన్ని తీసుకువచ్చి దానితో కలపడం రిలవెంట్ కాదు. రిలవెంట్ కాదు అన్నప్పుడు ఆయన మాత్రం రిలవెంట్ కాదని మీరు చెప్పినప్పటికీ లెక్కచేయకుండా మాట్లాడుతూనే వున్నారు. అప్పుడు ఇవతలి ప్రక్కవాళ్లుకూడా మాట్లాడాలి. మాట్లాడుతూపోతే తప్పు అవుతుంది. తప్పు కూర్చోబెట్టినా వాళ్ళు కూర్చోకుండా మాట్లాడుతూపోతే అది అంతా రికార్డులోకి వెళ్ళిపోయి, ఒకప్రక్క సభ్యులను వారిని రికార్డులో లేదని అనడంవల్ల బైట చూసేవాళ్ళకి రిలవెంట్ కానిదానిని రికార్డులోనికి పోనిచ్చి, ఇంకొక దానిని రికార్డులో లేకుండా చేసే ప్రయత్నం వుంది. దయచేసి తమరు నాగేశ్వరరావు గారికి అర్థమయ్యే చేయండి. వారు ప్రతిపక్షంలోనైన కానీ, ముఖ్యమంత్రిగారిపైకాని ఇంక ఎవరిపైన అయినా సరే ఆరోపణలు చేయదలచుకుంటే ఇంకా వేరే ప్రొసీజరు వుంది. వారికితెలుసు. ఇంకోనోటీసు తీసుకుని చేయొచ్చుకానీ ఇప్పుడు వర్తిక్యులర్‌గా ఒక ఇష్యూ మీద ఈ హౌసులో వచ్చినప్పుడు, ఇంకో విధంగా జరిగినవి తీసుకువచ్చి చెప్పి హౌస్ టైమ్‌ను తీసుకోవడం న్యాయంకాదు. రాత్రిపూట ఆంబులెన్సుకు దొడ్డికి వెళ్ళినవారు ఎవరైనా సరే చొక్కా తీసివేయరు. చెప్పులు తీసివేయరు. ఇవి అవీ కనీసమైన పరిజ్ఞానానికి సంబంధమైన విషయాలు. ఆయన సోదరుడు వెళ్ళి అయ్యా, నరబలి జరిగింది అని నాకు పూర్తి విశ్వాసం వుందని ఎస్. పి. కి చెప్పారు. ఏ ఆఫీసరు విచారణ చేశాకో సభకు తెలియకేసి, అంతకన్నా పెద్ద ఆఫీసరుతో తిరిగి

12

విచారణ చేయించడానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటి? ముఖ్యమంత్రిగారు దర్యాప్తు చేయిస్తారా? ఇంతకు ముందు నాగేశ్వరరావుగారు చెప్పినదాని మీద మీ అభిప్రాయం తెలుపండి.

Mr. Speaker: The supplementary put by Mr. Vasantha Nageswara Rao is not relevant. The Chief Minister need not answer his supplementary.

ముఖ్యమంత్రిగారు వెంకయ్యనాయుడుగారు అడిగినదానికి సమాధానం చెబుతారా?

9-00 a.m.

శ్రీ ఎన్. టి. రామారావు: హైదరాబాదు ఈస్టరన్ డివిజన్ ఆర్. డి. ఒ. దీని విషయంలో ఎంక్వయిరీ చేశాను. ఇంకా ఏమైనా అనుమానాలు వుంటే పెద్ద అధికారిచేత విచారణ చేయించడానికి ఏమీ అభ్యంతరం లేదని మరల చేస్తున్నాను.

శ్రీమతి ఎన్. రాజకుమారి (నత్తెరవల్లి) రాష్ట్రమంతా ఎక్కడైనా కాల్పులు జరిగి అది యిక్కడ ప్రస్తావనకు వచ్చినపుడు వెంకయ్యనాయుడుగారికి కంపూడు విషయం జ్ఞాపకం వస్తుందా రాదా? వారు అప్పుడు అట్లా అనుకుంటున్నారా లేదా? నరబలి విషయం యిక్కడ ఈరోజున వచ్చినపుడు తెనాలిలో జరిగిన విషయాన్ని ప్రస్తావించడం తప్పా? ఎందుకు అడగకూడదు?

మిష్టర్ స్పీకర్: 10 సంవత్సరాల నుంచి దేశములో జరుగుతున్నవన్నీ ఇక్కడ అడుగుతారా?

శ్రీ పి. నాగేశ్వరరావు: నరబలి అమానుషమైనా కాదా? దానిని నిషేధించే ఆలోచన ప్రభుత్వానికి వుందా? లేదా? పాసీ విషయం కాబట్టి ముఖ్యమంత్రిగారు చెప్పాలి.

మిష్టర్ స్పీకర్: అది అమానుషమని అందరకు తెలుసు.

FINANCIAL ASSISTANCE TO THE PARENTS OF THE BOY DIED IN THE CAR ACCIDENT AT ATCHAMPETA

257—

*2170 Q.— Sarvasri A. G. Krishna, P. Rajam (Narella)and J. Prasada Rao (Sathupalli):—Will the Chief Minister be pleased to state:

(a) whether it has come to the notice of the Government that a boy of 7 years age died on 23-5-83, when the Revenue Minister's Car which was going very speedily ran over the boy near Atchampeta, Mahaboobnagar district:

(b) if so, the action taken by the Government;

(c) whether the Government have given any financial assistance to the parents of the child ; and

(d) the action taken for driving with excessive speed thereby causing the death of the boy ?

(శ్రీ ఎన్. టి. రామారావు)

ఎ) అవునండీ. రోడ్డుకు కుడివైపున వున్న బాలుడు ఆకస్మాత్తుగా రోడ్డుపై అడ్డంగా పరిగెత్తి రావడంతో అతనిని కారు ఢీకొనటంవల్ల 22-5-83 న ఆ ప్రమాదం జరిగింది.

బి) రాజోలి పోలీసుస్టేషనులో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆలంపూరు జుడిషియల్ ఫస్ట్‌క్లాసు మేజిస్ట్రేటు కోర్టులో 10-10-83 న కేసు దాఖలు చేశారు. విచారణ పెండింగులో వుంది.

సి) లేదండీ. పరిహారం పొందటానికి క్లెయిము దాఖలు చేయటంలో అయిన అలస్యాన్ని మాఫీ చేయవలసిందిగా కోరుతూ ఆ బాలుని తండ్రి లిమిటేషను చట్టం క్రింద పిటీషను దాఖలు చేశాడు. దానిని 20-3-84 తేదీన విచారణకు వేశారు. మోటారు వాహనాల ప్రమాద క్లెయిముల ట్రిబ్యూనలు ఆవిర్భవించిన వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది.

డి) ఆలంపూర్ జుడిషియల్ ఫస్ట్‌క్లాసు మేజిస్ట్రేటు కోర్టులో 10-10-83 న డ్రైవరుపై చార్జిషీటు దాఖలు చేశారు. విచారణ పెండింగులో వుంది. కోర్టు తీర్పు అందిన వెంటనే చర్య తీసుకోవటం జరుగుతుంది.

శ్రీ జె. ప్రసాదరావు :— ఏదైనా యాక్సిడెంట్ అయినపుడు గవర్నమెంట్ జనరల్‌గా ఎక్స్‌గ్రేషియా పే చేస్తున్నారు. అట్లాగే ఈ బాలుని విషయంలో కూడ ప్రకటించారా ? మంత్రిగారి కారుక్రింద ఆ బాలుడు పడినాడు. వెంటనే మంత్రిగారే ఎక్స్‌గ్రేషియా ప్రకటించవలసిన బాధ్యత వుంది. కేసు అయిన తరువాత, కాగితాలన్నీ దాఖలయిన తరువాత డబ్బు యివ్వడంకన్న గవర్నమెంటు ఉదారతతో ఎక్స్‌గ్రేషియా ఎందుకు యివ్వలేదు ?

శ్రీ ఎన్. టి. రామారావు :— కుటుంబము ఆధారపడిన మనిషి కాకపోతే ఎక్స్‌గ్రేషియా యివ్వడం జరగదు. కారు ప్రమాదానికి సంబంధించినంతవరకు థర్డ్ పార్టి ఇన్సూరెన్సు వుంది. ఆది ఎంతవరకు వస్తుందనేది చూసిన తరువాత అవసరమైతే దాని విషయములో ప్రభుత్వమాలోచిస్తుంది.

శ్రీ పి. రాజం :— కారు డ్రైవరును ఆరెస్ట్ చేశారా లేదా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— కారు డ్రైవరుమీద కేసు పెట్టారని మనవి చేశాను.

CASES AGAINST THE PROPRIETOR OF "ZAM ZAM TRAVELS" HYDERABAD

258—

*2596-Q.- Kumari Tripurana Venkata Ratnam, (Cheepuripalli), and K. Yerranaidu (Harishchandrapuram) :- Will the Chief Minister be plepsed to state ;

(a) The nature of casses filed by the city Police against the Proprietor of "Zam Zam Travels" Hyderabad for cheeting and criminal breach of Trust in connection with providing jobs in gulf countries ;

(b) The present stage of these cases and the action taken for refund of the amouut to the concerned persons; and

(c) Whether any action was taken against Mr. Ali Siddique of Zam Zam Travels and his family members who are responsible for this Job Rockets ?

ముఖ్యమంత్రి తరపున మంత్రి (శ్రీ ఎన్. భాస్కరరావు)

(ఎ) హైదరాబాదులోని జమ్ జమ్ ట్రావెల్స్ యజమానిపైన అతనికుమారునిపైన నగర పోలీసులు ఈ క్రింది ఏడు కేసులను దాఖలు చేసినారు :

1. ఎమిగ్రేషను (వలస) చట్టంలోని 25వ విభాగం క్రింద చిక్కడపల్లి పోలీసుస్టేషనులో నేరం నెం. 293/79.
2. ఐ. పి. సి. 420 విభాగం క్రింద విదేశీయుల రిక్రూటుమెంటు చట్టంలోని 6 విభాగం క్రింద నేరం నెం. 21/80.
3. ఐ. పి. సి. 420 విభాగం క్రింద, హైదరాబాదు సెంట్రల్ క్రైము స్టేషనులో నేరం నెం. 41/80.
4. ఐ. పి. సి. 420 విభాగం క్రింద హైదరాబాదు సెంట్రల్ క్రైము స్టేషనులో నేరం నెం. 42/80,
5. ఎమిగ్రేషన్ చట్టంలోని 25 విభాగంతోపాటు ఐ. పి. సి. 420 విభాగం క్రింద హైదరాబాదు సెంట్రల్ క్రైము స్టేషనులో నేరం నెం. 3/81,
6. ఐ. పి. సి. 420 విభాగం క్రింద హైదరాబాదు సెంట్రల్ క్రైము స్టేషనులో నేరం నెం. 10/81,
7. ఐ. పి. సి. 420 విభాగం క్రింద హైదరాబాదు సెంట్రల్ క్రైము స్టేషనుతో నేరం నెం. 84/81,

బి) వరుస సంఖ్య (1) :- విదేశీ యజమాని లవ్వుల పవర్ ఆఫ్ అటార్నీ పొందిన వ్యక్తులు విదేశాలలోని ఉద్యోగాలలో నియమించేముందు మన దేశంలో అభ్యర్థులను రిక్రూట్ చేసే వ్యాపారం నిర్వహించడానికి లైసెన్సు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దృష్ట్యా ఈ కేసును మూసివేశాము.

వరుస సంఖ్య (2) :- ఫిర్యాదుదారు, నిందితుడు రాజీ పడడంతో ఆయనకి తీయడానికి వీలుకానిదిగా దీనిని రిపోర్ట్ చేయడంవల్ల ఈ కేసును మూసివేశారు.

వరుస సంఖ్య (3) :— ఫిర్యాదుదారు రాజీ పడటం ఈ కేసును మూసివేశాము.

వరుస సంఖ్య (4) :- ఫిర్యాదుదారు క్రిమినల్ ప్రొసీజర్ కోడులోని 320(2) విభాగం క్రింద పిటీషను దాఖలు చేసి రాజీ పడుచుకొన్నందువల్ల ఈ కేసును 15-12-1983 న మూసివేశాము.

వరుస సంఖ్య (5) :- బెంగుళూరుకు చెందిన ఫిర్యాదుదారు సరి అయిన చిరునామా ఇవ్వకపోవడంతో తదుపరి చర్య తీసుకోవడానికి సాధ్యం కానందువల్ల ఈ కేసును ఆయనకి తీయడానికి వీలుకానిదిగా మూసివేశాము.

వరుససంఖ్య (6) :— ఫిర్యాదుదారు తన డబ్బు తనకు వాపసు ఇవ్వడని తెలియచేయటంవల్ల ఈ కేసును మూసివేశారు.

వరుస సంఖ్య (7) :- ఫిర్యాదుదారు సరి అయిన చిరునామా ఇవ్వకపోవటం వల్ల ఆయనను సంప్రదించటానికి వీలుపడలేదు. అందువల్ల ఈ కేసును మూసివేశాము.

సి) ఈ ఏడు కేసులకుగాను ఒక కేసులో మాత్రమే చార్జిషీటు దాఖలు చేశాము. ఇది కూడా కోర్టులో రాజీపడటంవల్ల ముగిసింది.

కుమారి టి. వెంకటరత్నం :- ఈ అలీ సిద్దిఖి జమ్ జమ్ ట్రావెల్ ఏజన్సీని పెట్టి విదేశాలలో ఉద్యోగాలు యిప్పిస్తానని యింతవరకు ఎంతమందిని మోసగించాడు? ఎవరి దగ్గరనుంచి ఎంతెంత మొత్తం కలెక్ట్ చేశాడు? 1981-84 మధ్యలో ఆయనమీద ఇన్వెస్టిగేషన్ అయి చాలవరకు కేసులు బుక్ చేసి అరెస్ట్ వారెంటుతో ఢిల్లీ వెళ్ళిన మాట వాస్తవమా? ఢిల్లీలో ఆయనను పోలీసులు అరెస్ట్ చేయకుండా వెనుకకు వచ్చిన మాట వాస్తవమా? దీనికి అప్పటున్న ముఖ్యమంత్రి ప్రొటెక్షన్ యిచ్చారా? ప్రధానమంత్రి ఇందిరాగాంధీతో ఫోటోలో వుండి ఫోటో ఎగ్జిబిషన్ పెట్టిన ఆలీ సిద్దిఖి ఈ ఆలీ సిద్దిఖి ఒక్కడేనా ? పి. వి. నరసింహారావుగారితో దగ్గరగా తిరిగే ఆలీ సిద్దిఖి ఇతనేనా? ఈయనకు యిన్ని రకాల పలుకుబడి వుండడం వల్ల అరెస్ట్ కాకుండా తప్పించుకోగలిగారా ? అరెస్ట్ వారంట్ వున్నవ్యక్తికి సివిల్

చర్య ఆయుధంపైన ఎందుకు తీసుకొనలేదు? 1981-84 మధ్య కాలంలో ఈయన పైన ఎందుకు తీసుకొనలేదు? పోలీసు అధికారులలో ఎవరెవరు దీనికి బాధ్యులు?

శ్రీ ఎన్. భాస్కరరావు :— నిందితుడు శ్రీ అని సిద్ధిఖి అనేమాట వాస్తవమే వానిపై ఏడు కేసులు నమోదు చేయబడ్డాయి. ఇతర రాష్ట్రాలలో రిక్రూట్ చేసుకోవానికి వీలుపుందని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇవ్వడం వల్ల మొదటి కేసు మూసివేయడం జరిగింది. అయిదు కేసులలో పిర్యాదుదారు, నిందితుడు లాలూచి అనే మాట చెప్పడం బాగుండదు కాని వారిద్దరూ రాజీపడి కేసు విత్‌డ్రా చేసుకోవడం వల్ల పోలీసువారు ఏమీ చేయలేకపోయారు.

కుమారి టి. వెంకటరత్నం :— మోసం చేసినా కూడా విత్‌డ్రా చేసుకొనేందుకు వారుసిన ప్లైయిగత ప్రభుత్వం ఇచ్చిందా? ఇది 1981లో జరిగితే 1984 వరకూ ఎందుకు అరెస్టు చేయలేదు? ఎందుకింత ప్లైమ్ ఇచ్చారు? దీనికి సమగ్ర విచారణ జరిపిస్తారా?

శ్రీ ఎన్. భాస్కరరావు :— వానిని 30-11-83 నాడు అరెస్టు చేయడం జరిగింది. కాని పిర్యాదుదారు పిటీషన్ పెట్టుకున్నందువల్ల ఆలాజరిగింది. ఈ కేసులో ప్రభుత్వంవారు కుమ్మక్కయినారని రికార్డులో లేదు. విచారణ జరిపించమంటే సమగ్రంగా తెలుసుకోవడంలో అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. జైపాల్‌రెడ్డి (కల్వకుర్తి) :— జంజం ట్రావెల్స్ విషయంలో నేను గత శాసనసభలో అంటే ఏడవ శాసనసభలో ఒక ప్రశ్న వేశాను. 1981 లో వీరు తప్పులు చేశారని ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పటికి 83 నవంబరు వరకూ అరెస్టు చేయకపోవడానికి కారణం ఏమిటి? పోలీసువారు ఢిల్లీ వెళ్ళికూడా అరెస్టు చేయకుండా ఎందుకు తిరిగి వచ్చారు? నేను స్వయంగా పోలీసు కమీషనర్‌తో మాట్లాడాను. ఏడు కేసులే కాదు, వందలాది కేసులు వున్నాయి. వీరిపై సి. బి. సి. ఐ. డి. ద్వారా విచారణ జరిపిస్తారా? పార్టి కాంప్రమైజ్ కావచ్చు. కాని

He was being proceeded against under Section 420.

He should have been booked.

SHRI N. BHASKARA RAO : He could not be arrested.

కుమారి టి. వెంకటరత్నం :- అది నిజం కాదు. వారు బ్లాక్‌గా తిరుగుతున్నారు.

SHRI N. BHASKARA RAO : When a case has been filed under Section 420, the Government has no business to withdraw the case and I concede to that point, in all respects to my colleague. Another point raised by the Hon'ble Member is whether the Police

127

has returned from Delhi without arresting him. I say 'yes' because they could not recognise the person This information I am giving as per my record. Third point is, as per the Hon'ble Member's wish I will certainly hand over the case to C. B., CID.

శ్రీ కె. ఎర్రన్న నాయుడు :- 420 ఛీటింగ్ క్రింద వస్తుంది. దాని క్రింద చర్యలు తీసుకోవచ్చు. చాలామందిని మోసం చేశాడు. అవన్నీ ఎఫ్. ఐ. ఆర్. లో పుటాయి. మొత్తం అన్ని కేసుల గురించి, అన్ని వివరాలు గురించి కూడా ఎంక్వయిరీ చేయిస్తారా?

SHRI N. BHASKARA RAO : Apart from that information, if any more information is there, the C. B., CID will look after that.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- 1981 లో రిపోర్టు ఇచ్చినప్పుడు 1984 నవంబరు వరకూ అరెస్టు చేయకపోవడానికి కారకులు ఏమిటో కూడా సి.బి.సి.ఐ.డి. విచారణ చేస్తుందా?

SRI N. BHASKARA RAO : As I informed earlier, they could not recognise the person all these years.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- వారు విచారణ చేసే విషయాన్ని చేప.

My charge is that the police went there to arrest him. But at the interference of highest personnel, he was not arrested and records were manipulated.

SRI N. BHASKARA RAO : This point also I will ask the police as to why they have returned and how they have failed to detect the person.

SRI M. VENKAIAH NAIDU : Another point, Sir. Police have returned from Delhi.

పోలీసువారు ఢిల్లీవెళ్ళి ఎవరి ఇన్స్ట్రక్షన్స్ వల్ల వెనక్కి తిరిగి వచ్చారనేది కూడా విచారణ జరిపించాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— హైదరాబాదులో ఇందిరాగాంధి జీవిత చరిత్ర ఫొటో ఎగ్జిబిషన్ పెట్టిన సిద్దిఖి, ఈ సిద్దిఖి ఒకరేనా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :— ఒకరే.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అంత పలుకుబడి గల ఆయన అరెస్టెకాకుండా తప్పుకు తిరుగుతున్నాడన్న మాట వాస్తవమా ?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎమ్. కిషన్‌రావు (సికింద్రాబాదు) :— సి. బి. సి. ఐ. డి. ద్వారా విచారణ జరిపిస్తామన్నందుకు సంతోషం. ఇంత క్రైమ్ జరిగిన తరువాత లైసెన్స్ రద్దు

128

చేశారా, చేయడానికి సిద్ధంగా వున్నారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :— సి. బి. సి. ఐ డి. నుండి రిపోర్టు వచ్చిన తరువాత అవసరమనుకుంటే మళ్లీ కేసు పెట్టడం జరుగుతుంది. ఈ ప్రభుత్వంలో ఇటువంటివి వదిలిపెట్టటం జరగదు.

శ్రీ బి. సత్యయ్య :— సిద్ధిఖి పేర్లు ఎన్నో వుంటాయి. ఇందిరాగాంధిగారి ఫోటోలు పెట్టుకున్నంత మాత్రాన ఇందిరాగాంధికి చెందినవాడు అనడం సరైనదా ? రామారావుగారి ఫొటోలు పెట్టుకున్న నేరస్థులు వుంటే.....

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :— నెక్స్ట్ క్వశ్చన్,

POLLUTION OF GODAVARI WATER DUE TO EFFLUENTS FROM ANDHRA PAPER MILLS, RAJAHMUNDRY

259—

*4023-Q.– Sarvasri N. Raghava Reddy, (Hakrekal) :- M. Ramakrishna Rao, M. Omkar, M. Yerraiah Reddy, Smt. M. Swarajyam, (Tungaturthy) ;- Will the chief Minister be pleased to state;

(a) Whether it is a fact that effluents from the Andhra Paper Mills, Rajahmundry are polluting the Godavari river water and the adjoining 500 acres of Lanka lands; and

(b) if so, the steps taken by the Government in the matter ?

నిర్మాణాల శాఖమంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి)

(ఎ) కాదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎమ్. రామకృష్ణారావు :— రాజమండ్రిలో వున్న పేపర్ మిల్లు, భద్రాచలంలో వున్న పేపరు మిల్లు వీటిలోని నీరు ఫిల్టరుచేసిన తరువాతనే గోదావరిలో వదిలిపెడుతున్నారా? చాలా చేపలు చనిపోతున్నాయంటున్నారు. గోదావరిలోకి విడిచిపెడుతున్నారా, ఫిల్టర్ చేస్తున్నారా, ఆ వివరాలు నాకు అర్థం కాలేదు. మంత్రిగారు తెలియచేస్తారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ఎ. పి. పేపర్ మిల్స్, రాజమండ్రి, ఎప్లుయెంటు వచ్చి గోదావరి నదిలో కలవడం లేదు. యీ వేస్ట్ వాటరును సాండ్ బెడ్స్‌కు పంప చేస్తున్నారు. ఎవాపరేషన్ లగూన్స్ కట్టారు. వెల్స్ కట్టారు. ఆ వెల్స్ నుండి కూడ సాంపిల్స్ తీసి ఎనాల్సిస్ చేశారు. పొల్యూషన్ స్టాండర్డ్స్ ప్రకారముగా వుంది.

శ్రీ యం. ఓంకార్ :- వరికూరులో వున్నటువంటి ప్రజలు సుమారు 500 ఎకరాల లంకభూములు నీటి కాలుష్యం వల్ల చెడ్డ తిండున్నాయని మీకు విజ్ఞాపన సబ్మిట్ చేసిన మాట నిజమా? దాని మీద ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- అటువంటివి ఏమీలేదు. మూలక లంక, చొప్పలంక, కాసవరం, మాచికొలవరి, యివి అన్నిటిలో లంగూన్లు అక్వేరియంలో రెండు మూడు కిరోసిన్ల పైన వున్నవి. నడిమింకలోని ఒక రైతు మాత్రమే నీళ్ళకి వల్ల నా బోర్ వెల్లో వున్న వాటర్ పొల్యూట్ అయింది. అందువల్ల టుబాకో క్వాలిటీ తగ్గించి చెప్పడం జరిగింది. చుట్టుప్రక్కల రైతులు ఎవరూ ఆ మాట అనలేదు. అయినా కూడ వాటర్ సాంపిల్ ఆ బోర్ వెల్ నుంచి తీసి ఎనాల్సిస్‌కు పంపించడం జరిగింది. ఒక రైతు తప్ప యింకెవరుకూడ కంప్లెయింట్ చేయలేదు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :- అధ్యక్షా, యథార్థమైన విషయం సభ దృష్టికి రావేదు. అక్కడ రైతులు గగ్గోలు పెడుతున్నారు. గత రెండు మూడేండ్లుగా కాకరధ్యులు సాంబశివరావుగారు, కడియం శాసనసభ్యులు, మరి నేను, ముగ్గురం ఆ ప్రాంతానికి వెళ్ళి చూడడం జరిగింది. లంక భూములు అన్ని టూరిస్ట్ స్పాట్ అయిపోతున్నవి. దాదాపు 600 ఎకరాల భూమిలోకి యీ వాటర్ వెళ్ళడం వల్ల మొత్తం నాశనం అయిపోయింది. అక్కడ పంట రావడం లేదు. కవీరం పడ గ్రామం చూడ రాని పరిస్థితి వుంది. వేవన్ మిర్చ్ వారితో కలసి మాట్లాడడం జరిగింది. వరుపుల కొరకు వున్న నీరు కుంటలో యీ మురికినీరు కలవడం వల్ల వరుపులు మరణించడం జరిగింది. మేము అంతా వెళ్ళి తనిఖీ చేయడం జరిగింది. ఆ నీరు పరిశుభ్రంగా వుంచేటానికి శ్రద్ధ తీసుకుంటారా? 1978 లో అప్పటున్న ముఖ్యమంత్రిగారికి చెప్పినప్పుడు తగిన చర్య తీసుకుంటామని చెప్పడం, రాత్రికి రాత్రి మిర్చ్ మేనేజ్‌మెంటువారు ముఖ్యమంత్రిగారు కుమ్మక్కయిపోయారంటూ అది వెలక్కు పోయింది. ఇప్పుడు ఆ విధంగా జరగకుండా ఏమైనా చర్య తీసుకుంటారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- వరుపులు చనిపోలేదు. డ్రింకింగ్ వాటర్ పొల్యూట్ కాలేదు. వాటర్ కూడ ఎప్పుడెంటు ప్లాంటు ఒకటి కొత్తది పెట్టాలని వున్నారు. మాన్యుఫ్యాక్చరర్సుకు వారు యిండెంటు పెట్టారు. త్వరలో ఎప్పుడెంటు ప్లాంటుకూడ వస్తుంది. అయినా కూడ పొల్యూషను కంట్రోలు బోర్డువారిని మరొక సారి తనిఖీ చేయమని చెబుతాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : వరుపులు నాశనం అయిపోతున్నవి.

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ :— దీనికి ప్రాధాన్యత చాలా వుంది. ఎందుకంటే యీ కలుషితంవల్ల చాలా నష్టం జరుగుతున్నది. గోదావరిలో యివి కలవడం లేదని మంత్రిగారు చెప్పారు, దానికి 80 కిలోమీటర్ల దూరములో పున్న భద్రాచలం పేపర్ మిల్లు కూడ దీనిలో వదులుతున్నది. దానివల్ల చాల నష్టం జరుగుతున్నది. అందుకు సాంకేతికమైనటువంటి వైరెక్షన్స్‌ను మిల్లులవారు పాటించవలసిన యీ నష్టాలు వస్తున్నవి. అందుకని దాని గురించి చర్య తీసుకుంటారా ?

శ్రీ నల్లవరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఈ ప్రశ్న భద్రాచలమును సంబంధించినది కాదు.

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ :— దీని వలన కూడ వస్తున్నది. మీరు వాస్తవాలు చెప్పకపోవడం వల్ల వారికి ఎంకరేజ్‌మెంటు యిస్తుంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— నిన్న బోర్డు వారితో చర్చించాము. వారు తనిఖీ చేశారు. గోదావరి నీటిలో ఎల్లమంచిలి కలవడంలేదు. వేరేవారికి ఎవరేశనను లగూన్స్ పెట్టారు. సాంక్షన్స్ నుంచి వారు చేస్తున్నారు. పెట్స్ కట్టారు. పెట్స్ నుండి సాంపిల్స్ తీసుకొని ఎనాల్సిస్‌కు పంపించడం జరిగింది. బోర్డు స్వాధీన్ ప్రకారముగా వున్నది. అయినా మరొకసారి బోర్డువారిని రమ్మని తనిఖీ చేసి యింకేమైనా జాగ్రత్త చేయవలసి వుంటే చేయడానికి ఏర్పాటు చేస్తాము.

శ్రీ ఎ. మదన్‌మోహన్ (సిద్దిపేట) :— దీని విషయములో నాకు కొంత యిన్వాల్వ్‌మెంటు వుంది. రాజమండ్రి పేపర్ మిల్స్ ఎంప్లియీస్ గోదావరి వాటర్‌లో పొల్యూట్ అయ్యే మాట వాస్తవం. రాజమండ్రి జైలులో మేము పున్నప్పుడు ఆ పరిస్థితిని ఎదుర్కొన్నాము. ఆనాటి ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. అప్పుడు ఎక్స్‌పెర్ట్సుకు పంపించి ఎనాల్సిస్ చేయించారు. యాక్చువల్‌గా ఒక గ్లాసు నీళ్ళలో 2 అంగుళాల సెడిమెంటు ఫార్మేషను అవుతుంది. రావాలని ఎదో క్వశ్చన్ వేశారు గాబట్టి డిఫెండు చేసుకోవాలనే యాప్రోచ్‌తో ఆలోచించకండి. ఇది ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయం. దయచేసి ఎక్స్‌పెర్ట్సును ఎనాల్సిస్‌కు పంపించి పొల్యూషను లేకుండా చేసే మార్గం ఆలోచించండి.

శ్రీ నల్లవరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— డి. యం. అండ్ హెచ్. ఓ. పరిశీలిస్తున్నారు. మిగతా విషయాలు సభ్యులు చెప్పినవి తప్పకుండా దృష్టిలో పెట్టుకొని ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎ. మదన్‌మోహన్ :- డి. యం. అండ్ హెచ్. ఓ. కు వుండే క్వాలిఫికేషన్సు, అర్హతలు ఎక్స్‌పర్టయిక్ విషయం హెల్త్ మినిస్టరుగా నాలుగున్నర సంవత్సరాలు పని చేసిన అనుభవంతో చెబుతున్నాను. వారేదో పెద్ద టెక్నికల్

వర్సన్ అని అప్పజెప్పడం న్యాయం కాదు. పొల్యూషన్‌ను మూసి వేయడానికి దానికి సంబంధించిన ఎక్స్‌పెన్సెస్ ఎవరు వున్నారో వారిని పంపడానికి ఆదేశాలు చేయండి. డి. యు. అండ్ హెచ్. ఓ. వెళ్ళినా వాళ్ళు పొల్యూషన్ చూస్తారంటే ఆశ్చర్యం వేస్తున్నది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- అన్ని విషయాలు క్షుణ్ణంగా పరిశీలించి చర్య తీసుకోవడం జరుగుతుంది.

FACILITIES TO THE CONSUMERS IN THE VILLAGES FOR PAYMENT OF ELECTRICITY BILLS

260—

*2398-Q.–Sarvasri J. Prasada Rao, A. G Krishna, M. Jagannadham, Y. S. Rajasekhara Reddy, D. L. Ravindra Reddy, (Mydukur) :- Will the Minister for Finance and Power be pleased to state;

(a) Whether any proposal is under consideration of the Government to facilitate the payment of the electricity bills by the consumers in the villages ;

(b) If so, when; and

(c) If not, the reason ?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి (శ్రీ ఎన్. భాస్కరరావు)

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

(సి) ప్రస్తుతం గ్రామాలలో విద్యుచ్ఛక్తి బిల్లులను నిర్దిష్ట తేదీలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికి చెందిన రెవిన్యూ కాంట్రాక్టర్లద్వారా వసూలు చేయడం జరుగుతున్నది.

శ్రీ యం. జగన్నాధం :— బిల్లుకలక్టర్ల ద్వారా యివి వసూలు చేయడంవల్ల సంవత్సరము తరువాత డిపార్టుమెంటులో లెక్క చేసుకున్నప్పుడు వేల రూపాయలు బకాయి పడుతున్నారు. దానివల్ల నష్టపోతున్నారు. మూడు నాలుగు గ్రామాలకు కలిపి యిప్పుడు బ్యాంకులువచ్చినవి. బ్యాంకులో కట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఖాతాలు ఓపెన్ చేస్తే తేలిక అయిపోతుంది. ఆ విషయం ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :— బ్యాంకులద్వారా కరంటు బిల్లులు కలక్ట్ చేసుకోవటం అనేది హైదరాబాదు నగరములో ఇంప్లిమెంట్ చేశాము. ఈ మాట్ని

ఒకటవ తేదీనుండి మొదలు అయింవి. కంజ్యూమప్సనుండి పెద్దగా పుత్సాహం కనబడుటలేదని వాము చెబుతున్నారు. ఇక్కడ దాగా పుంటే గ్రామాలకు విస్తరింప జేస్తామనుకున్నాము. ఈ మధ్యన అక్కడ ఉన్న రీజినల్ బ్యాంక్సును కొన్నించని అడగడం జరిగింది. అడిగితే నాగార్జున బ్యాంకువాము, యిది కేవలం రైతులకు దబ్బు యివ్వడానికి వుందిగాని యీ కలక్షన్సు మాతో కావని వాము రిజర్వ్ చేస్తూ లెదు వ్రాశాము. దానికి తిరిగి రిజర్వ్ బ్యాంకును కాంటాక్ట్ చేసి ఆ బ్యాంకులను ఒప్పించవలసిన అవసరం వుంటుంది. ఇక్కడి పరిస్థితులు బాగాపుంటే ఆక్కడకూడా ఎక్స్టెండు చేయడానికి అలోచన పుందని గౌరవసభ్యులకు చూపవి చేస్తున్నాను.

శ్రీ బి. సమ్మయ్య :— అధ్యక్ష, యీ ఎలక్ట్రిసిటీ రెవిన్యూ ఆఫీసులు ప్రతి తాలూకా స్థాయిలో లేవు. జిల్లాల్లో ఎక్కడనో 1, 2 డివిజన్సులో పెట్టినాము. ఎల్లు కలెక్టర్స్ గ్రామ పంచాయితీలోను, తాలూకా హెడ్ క్వార్టర్సులోను పనిచేయడం జరుగుతుంది. రైతులకు రీకనెక్షన్ కావాలంటే మీరు జిల్లా హెడ్‌క్వార్టర్సుకు పోయి కనెక్షన్ తెచ్చుకోవడానికి చాలా ఆలస్యం అపుతుంది. కనుక గవర్నమెంటు పాలసీ డెసిషన్ తీసుకొని కనీసం తాలూకా లెవెల్‌లో ఎలక్ట్రిసిటీ రెవిన్యూ ఆఫీసులు ఓపెన్ చేయడానికి, రైతుల కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? ఇప్పుడు మా వరంగల్లులో వర్కాల లాంటి రెవిన్యూ డివిజినల్ హెడ్‌క్వార్టర్స్ ఆటువంటి చోట యీ రెవిన్యూ ఎలక్ట్రిసిటీ ఆఫీసుల విషయం ప్రభుత్వం పరిశీలించి చర్య తీసుకుంటుందా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :— ఈ ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసులను యెక్కువ చేయాలని అనుకున్నాము. కనుక అంచులో ఆ పరిధిలోకి వచ్చినప్పుడు ఆ ఫిగ్యూసు యిన్‌క్లూడ్ చేయడం జరుగుతుంది.

శ్రీ వి. నాగేశ్వరరావు :— ఇట్లా గ్రామాలనుంచి దూరం వెళ్ళి బిల్లులు కట్టుకోవలసిన యిబ్బందికరమైన పరిస్థితి వస్తోంది. పరే బ్యాంకులను అడిగితే వారి యిబ్బందులను చెప్పినారు. ప్రతి గ్రామములో పోస్టు ఆఫీసులు ఉన్నాయి. ఆ పోస్టాఫీసులకు వెళ్ళి యీ బిల్లులు కట్టుకొనే పరిస్థితి యేర్పాటు చేస్తే రైతులకు కన్సూమర్ పర్సుకు యీ దూరాన్ని తగ్గించి వైము వృధాకాకుండా ఉంటుంది. కనుక ప్రభుత్వం యీ విధంగా చేస్తే ఉపయోగంగా ఉంటుంది. అ విధంగా యేర్పాటు చేస్తారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :— ఈ సూచన మంచిదే. దీనిని అలోచన చేస్తాము

శ్రీ కె. పి. రెడ్డియ్య :— ఇప్పుడు పెద్దలు చెప్పినట్లు యివన్నీ యిబ్బందులు ఉన్నాయని ప్రజలుకూడా చెబుతున్నారు. కర్ణాటకలో ఒకపద్ధతి ఉంది. సబ్ డివిజినల్ ఆఫీసరే సప్లయి చేస్తారు. దీనియొక్క కంట్రోలుకూడా సబ్ డివిజినల్ ఆఫీసరే

చూస్తాము. ఇక్కడ యేమో వీరిని డిసిజనర్ ఇంజనీర్ అంటారు, ఇవ్వడెవరయితే సప్లయి యిస్తున్నారో వారినే, యిది వారికే లెటస్తుంది కనుక ఎక్సైజ్‌మెంట్ సైడు నుంచి సబ్ డివిజనర్ ఆఫీసర్‌గా ఒకరికి ఎపాయింట్‌చేయండి. సబ్ డివిజనర్ ఆఫీసరు నిబ్బందిని యిస్తాము. వీరే అక్కడ వసూలు చేస్తారు. ఈ పద్ధతి కర్ణాటకలో చాలా బాగా ఉంది. ఈ బిల్లులు యిచ్చేది ఎనర్జీ అయ్యేది వీరు, వసూలు చేసేది రెవెన్యూ ఆఫీసరు. ఇవన్నీ కంబర్సమ్ ప్రాసెస్‌లో ఉంది. సబ్ డివిజనర్ ఆఫీసరు ఎనర్జీని అమ్ముతున్నారు కాబట్టి దీనిని వసూలుచేసే పద్ధతి ఉంటే బాగుంటుంది. దీనిని కర్ణాటకలో అమలు చేస్తున్నారు. ఇది మంచిగా ఉంది. కనుక మీరు కూడా 10మంది రెజిస్లేటర్స్‌ను పిలిచి బాగా ఆలోచించి ఒక ఆవగాహనకు వచ్చి తగుచర్య తీసుకోవాలి.

శ్రీ ఎన్. భాస్కరరావు :— కర్ణాటకలో పద్ధతి బాగా ఉంటే దానిని ఆలోచన చేస్తాము. మీరుచెప్పిన సూచనలు కూడా నోట్ చేసుకుంటాను.

L. A. Q. POSTPONED FROM 27-2-1984 TO 27-3-1984

*79 —

TERMINATION OF SERVICES OF SIXTEEN EMPLOYEES WORKING IN NATIONAL INSTITUTE OF CONSUMER STUDIES, HYDERABAD

*2580 - (R) : Sarvasri M Venkaiah Naidu, Md. Rajab Ali, N. Raghava Reddy and P. Ramachandra Reddy (Sangareddy) : Will the Chief Minister be pleased to state :

(a) whether it is fact that the Commissioner of Civil Supplies terminated the services of sixteen employees working in the National Institute of consumer Studies, Hyderabad during last month;

(b) if so, the reasons :

(c) whether the Government will consider to provide them alternative employment ; and

(d) whether it is also a fact that services of some of the seniors were terminated where as juniors were allowed to continue to work in the department ?

ఎ) హైదరాబాదులోని జాతీయ వినియోగదారుల అధ్యయన సంస్థలో పని చేస్తున్న 16 మంది ఉద్యోగులను సర్వీసు నుండి పౌరసరఫరాలశాఖ కమీషనరు తీసివేయలేదు. వారి సర్వీసులను ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రద్దు చేశాడు.

బి) హైదరాబాదులోని జాతీయ వినియోగదారుల అధ్యయన సంస్థ ఒక్ ఎక్స్‌టెన్షన్ ఆ సంస్థలో అంతమంది సిబ్బంది పెంచవలసిన అవసరం లేదని భావించి, వారి సర్వీసులను రద్దు చేశారు.

సి) లేదండీ.

డి) సర్వీసు నుండి తొలగించిన వారిని రెగ్యులర్ ప్రాతిపదిక మీద రాకుండా రోజువారి వేతనం మీద నియమించినందువల్ల వీరిని సర్వీసులను రద్దు చేసినారనే విషయానికి రావు లేదు. అదేకాక, జాతీయ వినియోగదారుల అధ్యయన సంస్థలో అంతమంది ఉద్యోగులు గాని తొలగించబడిన వర్గాలను చెందినవారు అంటే మెసెంజర్లు, ఆర్డర్‌లీస్టెంట్లు మొదలైన వారుగాని అవసరం లేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— వారు ఆ సంస్థలో సంవత్సరానికిపైగా పని చేస్తున్నారు. ఎంప్లాయిమెంటు ఎక్చేంజ్ నుంచి కొంతమంది పేర్లు కూడా తెచ్చుకోవడం జరిగింది. వారిని యిప్పుడు తొలగిస్తే నిరుద్యోగులుగా మారిపోయే ప్రమాదం ఉంది. ఈ సంస్థ పని రాష్ట్రంలో మొక్కలయినా భవిష్యత్తులో చేసే రిక్రూట్‌మెంటులో వారికి ప్రిఫరెన్స్ యిచ్చి తిరిగి ఉద్యోగంలోకి తీసుకొనే విషయం ప్రభుత్వం ఉన్నట్లయి యిస్తారా? Because they have worked there for one year

శ్రీ ఎన్. టి. రామారావు :— వ్యత్యాసం అంతమంది అవసరం లేదని తీసివేయడం జరిగింది. ఒకవేళ భారము పడేటట్లయితే వారి విషయం తప్పకుండా ఆలోచించడం జరుగుతుంది.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

260 — A

S. N. Q. No. 4327 — R : Sarvasri K. Yerran Naidu, T. Thulasidass Naidu, S. Prabhakara Rao : Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that a three months pregnant lady was murdered on 28-1-1984 in a dowry dispute in chepara village, Pathapatnam taluk, Srikakulam district; and

(b) if so, the action taken thereon ?

ఎ) కాదండీ.

బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ జె. ఎర్రన్‌నాయుడు :— ఈ సంఘటన 28-1-1984న జరిగింది. అంతకు ముందే యీ పిల్లమ్మకు 9 మాసాల క్రితమే వివాహం జరిగింది. ఆమె భర్త కట్నం తీసుకొని రాలేదని 9 మాసాల నుంచి దాడి చేస్తూండటం జరిగింది. అయితే 28-1-1984న మధ్యాహ్నం సుమారు 3 గంటలకు కత్తితో పొడిచి, కిరసనాయిల్ పోసి నిప్పంటించి ఆమె ఆత్మహత్య చేసుకుందని చెప్పడం జరిగింది. ఆప్పుడు ఆ గ్రామంలో ఉంటే సుమారు 50మంది స్త్రీలు అక్కడకు వచ్చి ఇది ఆత్మహత్య కాదని, 9 మాసాల నుంచి ఆమె భర్త ఈ విధంగా బాధ పెడుతున్నాడని చెప్పి, ఆ శవాన్ని పోస్టుమార్టమ్‌కు పంపకుండా ఆపి, పోస్టుమార్టమ్‌కు పంపించవద్దని గవర్నమెంటు హాస్పిటల్‌కు పంపించడం జరిగింది. అక్కడ పోస్టుమార్టమ్ చేయగా అక్కడ కత్తితో పొడిచి, తర్వాత కిరసనాయిల్ పోసి నిప్పంటించినట్లు పోస్టుమార్టమ్ సర్టిఫికెట్ యివ్వడం జరిగింది. ఆయితే యింత వరకు ఆక్కడ స్థానిక నాయకుల ప్రోద్బలంతో ఆ ఎస్. ఐ. గాని ఆ కేసును రిజిస్టరు చేయకుండా, అరెస్టు చేయకుండా ఉంచడం జరిగింది. ఈ విషయంలో అక్కడ ఫొటోలతో సహా అనేకమైన పత్రికలనుంచి రిప్రజంటేషన్స్ వచ్చినాయి. ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదు. ఈ వరకట్నం నిషేధం ఉన్నటువంటి ఈ రోజులలోకూడా యెటువంటి చర్య తీసుకోలేదు. నేను యీ రిప్రజంటేషన్‌ను తప్ప ద్వారా ముఖ్యమంత్రిగారికి పంపిస్తున్నాను. కనుక దీనిమీద స్థానికులకు ఆపోహ పోవాలంటే సి. బి. సి. ఐ. డి. ఎంక్వయిరీ చేయిస్తే పత్రికా సంఘంలో వత్తిడి తగ్గుతుంది. లేకపోతే పెద్ద ఆందోళనకు ఆస్కారం ఉన్నుతుందని తెలియజేస్తున్నాను.

రిప్రజంటేషన్‌ను సభ్యులు స్పీకర్‌గారికి యివ్వడం జరిగింది.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్ష, యిది ఆసక్తిదాయకులకు సంబంధించిన విషయం. ఏమీ అనుమానం ఉండవలదు. ప్రభుత్వం తగు చర్య తీసుకుంటుంది. ఆ విషయంతో సి. బి. సి ఐ. డి. ఎంక్వయిరీ చేయించడానికి అభ్యంతరం చేమీ లేదు. చేయిస్తానని పనవి చేస్తున్నాను.

కుమారి బి. వెంకటరత్నం :- అక్కడ 28వ తేదీన ఆ అమ్మాయి చనిపోవడం జరిగింది. ఆ తర్వాత 29వ తారీఖున కొక్కిలి గవర్నమెంటు హాస్పిటల్‌కు అ డెడ్ బాడీని తీసికొని రావడం, 30 వ తేదీన పోస్టుమార్టమ్ రిపోర్టులో యిది ఆత్మహత్య కాదని చెప్పడం జరిగింది. అంతకుముందు పోలీసులు చెప్పించేమిటంటే ఆమె ఆత్మహత్య చేసుకున్నదని, స్టేట్‌మెంటు యిచ్చిందని చెప్పినారు. కాని శవ పరీక్ష తర్వాత యిది ఆత్మహత్య కాదు, హత్య అని డాక్టరు నిర్ధారించడం జరిగింది. ఆ విధంగా నిర్ధారించినప్పుడు లోకల్ పవర్ యిన్‌ఫ్లుయెన్స్‌ మీద యింతవరకు యేమీ చర్య లేదు. కనుక ఆ ఎస్. ఐ. పై మీరు యే చర్య తీసుకుంటారు? ఇంతవరకు ఆ ఎస్. ఐ. మీద చర్య తీసుకోలేదు. కాబట్టి ముఖ్యమంత్రిగారు డిపార్టుమెంటల్‌గా యే చర్య తీసుకుంటారో?

మిస్టర్ స్పీకర్ :- సి. బి. సి. ఐ. డి. ఎంక్వయిరీ చేయిస్తామన్నారు క

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ప్రవీణ్ సి.బి.సి.ఐ.డి. ఎంక్వయి చేయిస్తామని చెప్పి యెప్పుడో 6 నెలల తర్వాత రిపోర్టు యిస్తే యా లోగా అక్క మహిళలు మమ్ములను బ్రతకనివ్వరు. మేము అడిగించేమిటంటే ఆ సయిన్స్‌పెక్ట తప్పు చేసినారు. కాబట్టి ఆ సబ్ యిన్స్‌పెక్టరు మీద చర్య తీసుకుంటారా? ఆత్మహత్య కాదని వెంకట్రి గవర్నమెంటు హాస్పిటల్ డాక్టరు చెప్పిన తర్వా యిది దొరీ డెత్ అని క్లియర్‌గా ఉంటే ఎందా ఆ ఎస్. ఐ. దానిని గురించి చ తీసుకోనందుకు అతని మీద యే చర్య లీసుకుంటారు?

శ్రీ ఎన్. టి. రామారావు :- అధ్యక్ష, ఎంక్వయిరీ జరిగినప్పుడు ఆ విషయాలు వస్తాయి. తప్పకుండా చర్య లీసుకుంటాము.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :- బి. ఏ. సి. లో దొరీ డెత్ గురించి డిస్కషన్ పె కుందాము అనుకున్నాము కదా.

10-00a.m. శ్రీ ఎన్. టి. రామారావు :- పోస్ట్‌మార్టం రిపోర్టులో ఏమీ ఇంజురీ లేద అన్నట్లుగా వచ్చింది. కాబట్టి చర్య తీసుకోవడంలో ఏమీ అనుమాన పడవలసి అవసరము లేదని మనవి చేస్తున్నాను. (ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :- "డౌరీ డెత్ మీద" జనరల్ డిస్కషన్ పెట్టుకొన్నా కదా ?

శ్రీపతి ఎం. స్వరాజ్యం :- ఆసుపత్రి నుండి స్పష్టంగా రిపోర్టు పడి పుందని అన్నాక, ఇటువంటి రిపోర్టును ముఖ్యమంత్రిగారి చేత చదివించిన వారిమీ ఏమి చర్య తీసుకొంటారు. డాక్టర్లు పరీక్ష చేసి, రూమ్ సర్చర్ చేయబడిందని తెలి జేశాక అవాస్తవిక రిపోర్టులను మీచేత చదివించిన వారెవరు? అన్ని కేసులలో ఇలాగే జరుగుతున్నది. దగా రిపోర్టులను డిపార్టుమెంటువారు తీసుకొని వస్తున్నారు వాళ్ళను అక్కడే పెడితే మరల ఇటువంటి రిపోర్టులే వస్తాయి.

శ్రీ ఎన్. టి. రామారావు :- గౌరవ సభ్యులకు ఇటువంటి అనుమాన వుంటే ఆ రిపోర్టునే తెప్పించి టేబుల్‌మీద పెడతామని మనవి చేస్తున్నారు.

శ్రీ ఎ. పదన్‌మోహన్ :- సి. ఎం. గారు ఇప్పుడు సి. బి. సి. ఐ. డి. ఎంక్వయిరీ చేయిస్తామని అన్నారు. సి. బి. సి. ఐ. డి. అంటే దానికి లాంగ్ ఫోర్ ఏమిటో చెప్పగలరా ?

శ్రీ ఎన్. టి. రామారావు :- సి. బి. అంటే క్రయిం బ్రాంచ్. సి ఐ. అంటే క్రయిం ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంట్.

శ్రీ మొహమ్మద్ రజబ్ అలీ :— పరీక్షలో పి. ఎం. గారు నెగ్గారు. దానికి ఏమంటారు ? (ఇంటరప్షన్స్)

Sri A. Madan Mohan :- If I have to correct him, it is not Crime Investigation department but Criminal Investigation Department.

BOGUS JUNIOR COLLEGE AT MALKAJGIRI

260-B

S. N Q No. 4325-Y¹ : Sri N. Indrasena Reddy : Will the Minister for Social Welfare be pleased to state :

(a) whether it is a fact that 4 lakhs of rupees have been sanctioned as social welfare scholarships to the Sanjay Junior College, Malkajagiri, Rangareddy District during the presens academic year;

(b) Whether the Government are aware that this institution is only on paper and no buildings, no staff and no students: and

(c) If so, the action taken by the Government on the Management ?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పతి వి. ప్రభాకరరెడ్డి)

(ఎ) అవునండి.

(బి) ప్రస్తుత విద్యా సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా మల్కాజ్‌గిరిలో ఈ సంస్థ నిర్వహించడం లేదని దరిమిలా నివేదించడమయింది.

(సి) ఈ విషయంలో విచారణ జరిపించడమవుతుంది. బాధ్యులైన వ్యక్తులపై తగు చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— మొదటి ప్రశ్నకు "దాను" అని, రెండవ దానికి కాదని, మూడవ దానికి చర్య తీసుకుంటామని అన్నారు. ఆ కాలేజీ యొక్క మానేజిమెంట్ ఎవరు? 4 లక్షల రూపాయల దుర్వినియోగం జరుగుతూ పుంటే సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంటుకు తెలుసునా లేదా? ఈ రోజు ఈ కాలేజి మాత్రమే మన దృష్టికి వచ్చింది. ఈవిధంగా బోగస్ విద్యార్థులను పెట్టి, బిల్డింగు కూడా లేకుండానే కొన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారు. అయితే ఇటువంటి వాటిల్లో ఇన్వాల్వ్ అయిన ఆఫీసర్లమీద ఏమి చర్య తీసుకొన్నారు. ఆ మానేజిమెంటు ఎవరు?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— మేనేజిమెంటు : శ్రీ వి. కృష్ణయ్య, ఎం ఎల్.ఎ, ప్రెసిడెంటు, ఎస్. స్వామిరెడ్డి, ప్రిన్సిపాల్, వైస్‌ప్రెసిడెంటు, డాక్టరు పి. సోమనాథ్ సెక్రటరీ, శ్రీమతి ఏ. సావిత్రినాయర్, ట్రెజరర్, ఎ. బాలస్వామి, సభ్యులు.

శ్రీ ఎన్ ఇంద్రసేనారెడ్డి :— ఇక్కడ సెంటు పర్సెంటుగా మోసమొంది. డాక్టరు పి. సోమనాథన్ అన్నారు. వర్షఫాల్ వారు డాక్టరు కాదు. రెండవది ఆయన మంత్రి గారి కొడుకుని చెప్పి పోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు వాళ్ళ దగ్గర, ఇన్‌ప్లుయెన్స్ చేసి, లక్షల రూపాయలు దుర్వినియోగం చేశాడు. దుర్వినియోగం చేసిన తరువాత, వారిమీద ఏమి చర్య తీసుకొన్నారు? వాళ్ళను అరెస్టు చేశారా లేదా? వారి ఆస్తులను జప్తు చేశారా లేదా? అధికారుల మీద ఏమి చర్య తీసుకొన్నారు? వాడు మంత్రిగారి కొడుకు అవునా కాదా ?

శ్రీమతి కె ప్రతిభా భారతి :— వాడు నా కొడుకు మాత్రం కాదు. పరి ఏ మంత్రిగారి కొడుకో నాకు తెలియదు.

శ్రీ ఎన్ ఇంద్రసేనారెడ్డి :— మంత్రి మహేంద్రనాథ్ గారండీ

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఆది నాకు తెలియదు. మహేంద్రనాథ్ కొమారుడని నాకు తెలియదు. వాడుగాని అధికారులయి బి. ధర్మాచార్యులు; డిప్యూటీ డైరక్టర్, సెంటర్, సి. శివచరణంగారు, డిప్యూటీ డైరక్టరు, హైదరాబాదు, డి. రామస్వామి, సూపరింటెండెంట్, రంగారెడ్డి జిల్లా, జె. యాదవయ్య, సూపరింటెండెంట్ దశరథ మోహన్‌లాల్, ఎ. ఎస్. డబ్ల్యు. ఓ. సర్కిల్ మొహసుల్లా హుసేన్, అసిస్టెంట్ ఇచ్చారు. వీరిమీద తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వ దృష్టికి 14_3_1984 న వచ్చింది. అంతకు ముందే ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వాళ్ళు 1980_81 లో రికగ్నిషన్ యిచ్చారు. 1982_83 లో స్కాలర్‌షిప్‌లు మంజూరు చేశారు. న్యాయంగా అయితే ఎ.ఎస్.డబ్ల్యు.ఓ, ఇన్స్‌పెక్టరు వెళ్ళి చెకప్ చేసిన తరువాత వారికి స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలి. కాని లాస్ట్ ఇయర్‌లో యిచ్చారు కాబట్టి, ఈ సంవత్సరం కూడా యివ్వడం జరిగింది. ఆవిధంగా చేసింది పొరపాటే. బాధ్యులైన వారి మీద తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. విచారణ జరిపి తప్పువాళ్ళ, కళాశాల పొమ్మును విడుదల చేశారన్న విషయం రుజువు అయితే, కళాశాల అధికారుల నుండి డబ్బు రాబట్టడం జరుగుతుంది. బి.సి. వెల్‌ఫేర్ డైరెక్టరు గారిచేత ఎంక్వయిరీ చేయిస్తాను

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— వ్యవహారం తెలిసింది. ఇక ఏమి ఎంక్వయిరీ చెయిస్తారు? అధికారులు ఇంకా అక్కడే వున్నారు. ఆఫీసర్లను సస్పెండు

చేశారా లేదా? అరెస్ట్ చేశారా లేదా? కేసును పుటప్ చేశారా లేదా? వాళ్ళ ఆస్తులు ఏమి వున్నాయి? సంవత్సరాలు గడచిన కొద్దీ, కేసు మసుగున పడుతుంది.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— వాధ్యులైన అధికారులమీద చర్య తీసుకొంటాం.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— స్పష్టంగా సమాధానములో రాసని ఆన్నారు. అందువల్ల వారిని సస్పెండ్ చేయాలి.

మిష్టర్ స్పీకర్ :— అంటే డైరెక్షన్ మీరే ఇస్తారా?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడుగారు :— నాలుగు లక్షల దుర్వినియోగం అయిందని మంత్రిగారు ఒప్పుకున్నారు. అంతకు ముందు సంవత్సరములో 4 లక్షలు దుర్వినియోగం అయింది. సభసభ్యులు ప్రశ్న వేసిన తరువాత, మంత్రిగారు బి. సి. వెల్‌ఫేర్ డైరెక్టరు చేత విచారణ జరిపిస్తామని, చర్య తీసుకొంటామని అంటున్నారు. ప్రభుత్వమే ఆంతకుముందుగానే చర్య తీసుకొని, సభకు మంత్రిగారు వచ్చివుండవలసింది. Because it is a serious case, involving number of officials and involving nearly 8.00 lakhs of rupees.

ఇపుడు చర్య తీసుకొంటామంటే ఎలా విశ్వాసము కుదుగుతుంది? అందువల్ల మొంబయి ఆదరగడంలో తప్పులేదు. స్పష్టపరా వాళ్ళను సస్పెండు చేస్తున్నామని చెప్పండి. పోసీ ప్రభుత్వదృష్టికి ఇది ఎపుడు వచ్చింది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి : —14—3—1984 న ప్రభుత్వ దృష్టికి వచ్చింది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అంటే ఈ ప్రశ్న వేసిన తరువాత వచ్చింది. So, you must appreciate him and the services rendered by the member and at the same time,

మీరు చర్య తీసుకొని హౌస్‌కు వచ్చి వుంటే ఎంత బాగుండేది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— 14—3—1984 న ఎంక్వయిరీ చేశాము. వారు ఎంక్వయిరీ చేసిన తరువాత దానిలో ఈ విధంగా దుర్వినియోగం జరిగిందని తెలియ జేశారు. అయితే బాధ్యులైన వారిలో అదే కాడర్‌కు సంబంధించిన డిప్యూటీ డైరెక్టరు కూడా వున్నారు. అందువల్ల డైరెక్టర్, బి. సి. వెల్‌ఫేర్‌ను ఎంక్వయిరీ చేయవలసించని అదేశాలిస్తాను.

(ఇంటరప్షన్స్)

సస్పెండ్ చేసి, ఎంక్వయిరీ చేయిస్తాను.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— ఎవరయితే సంబంధించిన అధికారులున్నారో వారిని సస్పెండు చేస్తామని మంత్రిగారు ఒప్పుకున్నారు.

How do you imagine the question which I am going to put ?

కృష్ణయ్య, ఎం.ఎల్.ఎ. ఎవరయితే వున్నారో మిగతా వారు కూడా ఇందులో భాగస్వాములు. ఆ కాలేజి లేదని ఎం.ఎల్.ఎ. గారు అంటున్నారు. మంత్రిగారు కూడా ఆ అరోపణను కాదని అనటం లేదు. ఆ సంబంధించిన వ్యక్తులు కూడా క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు లయబుల్ అవుతారు. మంత్రిగారు ఏమన్నారంటే 8 లక్షలు దుర్వినియోగము అయిందని అన్నారు. కాలేజి లేదు కాబట్టి, మానేజిమెంటు, అధికారుల నుండి డబ్బు రాబట్టడానికి మిగతా మార్గాలు గురించి ఆలోచిస్తున్నారా? లేక వారిమీద క్రిమినల్ ప్రాసిక్యూషన్ లాంచ్ చేస్తున్నారా ?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— సభ్యులు ఇంతకుముందు చెప్పిన విధంగా యీ కళాశాల కార్యదర్శి మంత్రిగారి కుమారుడు అయితే డైరెక్టరుగారిచేత దీనిమీద విచారణ జరిపిస్తే ఎమీ న్యాయం జరుగదు. Even the Minister must himself come forward to suggest a way out because the principle of natural justice is involved. If a Director is directed to enquire into the motter, can you expect justice ? I do not know whether the son of the Revenue Minister is involved. If he is involved as the Member says, how can you expect justice ? He is Secretary of the College and he is in the Management.

కాబట్టి యీ విషయంమీద ముఖ్యమంత్రిగారు గాని దీనికి సంబంధించిన మంత్రిగారుగాని చెప్పాలి.

రెవెన్యూ శాఖమంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్) :— ఈ సోమనాథ్ అనే అయన నా కుమారుడు అన్నది వాస్తవమేగాని గౌరవసభ్యులు ఆ విధంగా నామీద ఆరోపించరాదు. సోమనాథ్ అనే ఆయన నా కుమారుడు అయినా 15 సంవత్సరాల క్రితము మా యింటిలోనుంచి వెళ్ళిపోయారు. ఆయన యితరులతో కలసి ఏ వ్యవహారం చేస్తున్నాడో నాకు బాధ్యత లేదని యిదివరకే నేను ప్రెస్‌లో స్టేటుమెంటు యిచ్చాను. గౌరవసభ్యులు అంతా అది చూసారు. అందువల్ల యీ మధ్య ఏమైనా తప్పుడు చర్యలు వారుచేస్తే వ్యక్తిగతముగా వారేబాధ్యులు కాని యిలాంటి ఆరోపణలు నాకు వర్తించవని తెలియజేస్తున్నాను.

Sri A. Madan Mohan :— I really congratulate the Revenue Minister f r his moral courage. I hope the other people will emulate his example.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— మేము ఎవరమూ కూడా మహేంద్రనాథ్‌గారికి సంబంధం ఉందని ఆక్షేపణలేదు. ఎందుకంటే మహేంద్రనాథ్‌గారు ఆ కాలంలో

Re : Admissibility of a Matter Under Rule 329 - Supreme Court Order on the Issue of privilege. (Disallowed)

పంత్రిగా లేను. నా పాయింటు ఏమిటంటే దీనిమీద చైర్మన్ ఎంక్వయిరీ చేస్తే అందులో న్యాయం జరుగదు. ఇపుడు యీ కాలేజీ లేక కమిక ఆఫ్షదు ఓన్లీ కాలేజీ ప్రెసిడెంటుమీద, సైస్ ప్రెసిడెంటుమీద కూడా ప్రివిలేజ్ యాక్షన్ క్రింద వారిని ప్రాసిక్యూట్ చేయాలి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మహోపాధ్యాయులు యిచ్చిన ప్రకటన నాకు తెలియదు. జైపాల్‌రెడ్డిగారు ఆ అంశం చెప్పినపుడు కమిక ఆయనకు ఆ ప్రకటన విషయం తెలిసి ఉండవచ్చును. ఇపుడు మంత్రిగారికి యీ వ్యవహారంలో సంబంధం ఉందని నేను చెప్పదలచలేదు. అలా సంబంధం ఉంటే చెప్పడానికి నేను భయపడే ప్రసక్తి కూడా లేదు.

I have no hesitation in accepting it also, if it is a fact. But my only point is దీనిమీద ఒక డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ వేస్తారా? లెజిస్లేచర్ యీ మొత్తం వ్యవహారంమీద ఏ. సి. బి. ఎంక్వయిరీ కూడా తెప్పిస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— జరిపిస్తాము.

RULING FROM THE CHAIR

Re : Admissibility of Matter under Rule 329 – Supreme Court Order on the Issue of Privilege (Disallowed)

Mr. SPEAKER :

On 21-3-1984, I have received notices under Rule 329 from Sri A. Madan Mohan, Leader of the Opposition and also from some othe Members of the House regarding the Supreme Court Order on 20-3-1984 on the privilege issue taken up by the Legislative Council, Andhra Pradesh.

Since the Supreme Court Order was neither received in my Department nor the Members who had given the above notices have enclosed the Order to the notices, I placed the entire issue before the House on 22-3-1984 for discussion abuut the admissibility of the Motion.

The Leader of the Opposition and many other Members on either side have offered their valuable suggestions on this issue. I am also of the view that both Parliament and State Legislature

Re : Admissibility of a Matter Under Rule 329 - Supreme Court Order on the issue of privilege (Disallowed)

are sovereign within the limits assigned to them by the Constitution and respect is to be accorded by one organ of the State to the others in order to ensure healthy working of the Constitution.

As you are all aware that the Courts of Law in India have recognised that a House of Parliament or a State Legislature is the sole authority to judge as to whether or not there has been a breach of privilege in a particular case. It has also been held that the power of the House to commit for contempt is identical with that of the House of Commons, and that a Court of Law would be incompetent to scrutinize the exercise of that power.

In this connection, it is interesting to note the following resolution adopted by the Presiding Officers in their conference held at Bombay in January, 1984. "This Conference of Presiding Officers of Legislative Bodies in India held at Bombay on 2nd and 3rd January, 1984 having carefully considered all aspects regarding the powers, privileges, immunities and jurisdiction of the Presiding Officers of the Legislative Bodies in India affirms that the Legislatures are supreme in their affairs, in the conduct of the Business of the House and their powers, privileges and immunities guaranteed by the Constitution of India, and that the Courts have not jurisdiction or power to interfere in this respect."

Since the matter raised relates to Legislative Council which is quit capable of discussing and deciding the issue, I do not see any reason to go further into the matter under Rule 329 in this House, as the Leader of the Opposition and other Hon'ble Members have already thrown considerable light and focussed important aspects relating to the subject. Hence, I disallone.

Sri S. Jaipal Reddy : Sir, ...

Mr. Speaker . It is all over.

Sri S. Jaipal Reddy : A notice under rule 329 has been tabled by the Leader of Opposition. What about the view of the Government ? A notice under rule 329 is tabled to elicit the views of the Government there.

Mr Speaker : I have given my ruling and there is no point of order.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఇపుడు మదన్‌మోహన్‌గారు యీ విషయాన్ని సభలో 329 ద్వారా తీసుకువచ్చారు. దీనిలో రూలింగ్ విషయం ఏమిటి ?

Re : Admissibility of a matter Under Rule 329 - Supreme Court Order on the Issue of privilege. (Disallowed)

Mr. Speaker : Since it is a matter relating to Legislative Council, it is better that it is discussed there and not here.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— తపని రూలింగును ప్రస్తావించే సమస్యే లేదు. లెజిస్లేచర్‌కు సుప్రమెసీ ఉందని ఆ రూలింగులో చెప్పాము. దీనిమీద ప్రభుత్వం యొక్క వైఖరి ఏమిటి అనేది కూడా యీ సభ తెలుసుకోవాలి కదా ?

మిస్టర్ స్పీకర్ : ఆ విషయం ఆ హౌస్‌లోనే తెలుసుకుంటాము.

Sri M Venkaiah Naidu : The point here is on this relevant issue of Supreme Court giving stay order on the decision of the Legislature. దీనిమీద ప్రభుత్వం ఏమీ చేయలేకోతోంది. ఇప్పుడు రాజ్యాంగపరమైన సంక్షోభం వచ్చింది కదా ?

మిస్టర్ స్పీకర్ :— ఆ విషయం ప్రభుత్వం యిక్కడ చెప్పనవసరం లేదు. ఇది కౌన్సిల్‌లో వచ్చింది కాబట్టి అక్కడ ప్రభుత్వ వైఖరి చెబుతారు.

Sri S. Jaipal Reddy : Sir, notice under rule 329 has been tabled be the Opposition Leaders and other Members. Unfortunately I did not happen to be present that day. They have tabled with the express purpose of eliciting the position of the government in regard to the question that has been raised and that is now the question confronting the executive also. It is not merely concerning the Legislative Council. A certain constitutional deadlock has arisen consequent to which the Government of Andhra Pradesh has been called upon to take a decision. We would like to know from the Government as to what exactly is its line of thinking.

Mr. Speaker : Anyway, I did not allow it because it is relevant to that House and that House will take up.

Sri S. Jaipal Reddy : Since it concerns the digniiy, soveriegnty of the entire Legislature, the Government should. . . .

Sri M. Venkaiah Naidu : Sir. I have a suggestion to make. As far as the Government is concerned, I request the Speaker to direct the Chief Minister to make a statement here also if he makes a statement there.

Mr. Speaker : We shall see.

Sri S. Jaipal Reddy : Sir, kindly consider the scope and purview of rule 329.

Re : Admissibility of a Matter Under Rule 329 - Supreme Court Order on the issue privileges (Disallowed)

Mr Speaker : I have considered everything.

Sri S. Jaipal Reddy : I am not disputing your ruling. I am only trying to drive home the point that your ruling did not cover the entire scope under rule 329. Under the rule a Member brings to the notice of the Government so that the Government can make a statement thereof. There Speaker I am not clarified as to why the Government is not being asked to make a statement thereon.

Mr. Speaker : It is not a matter pertaining to this House and it will not be proper for this House . . I have heard for one day completely on this aspect.

Sri S. Jaipal Reddy : Kindly hear me, Sir. You have heard us on the question. I am not going into that.

Sri M. Kishen Rao : Sir, I am on a point of order . . .

Sri S. Jaipal Reddy : There cannot be a point of order on a point of order.

(Interruptions)

The ruling which you have just now read out did not advert to one aspect i. e., why the Government should not be allowed to make a statement thereon. You did not even allude to this aspect Secondly, under rule 329, a notice is tabled not more . . .

Mr. Speaker : Under rule 329 you cannot raise every matter and any matter if it pertains to the House . . .

Sri S. Jaipal Reddy : It pertains to the Government.

Mr. Speaker : Anyway, do not go back.

Sri S. Jaipal Reddy : I am only bringing to your attention to the point which is still . . .

(Interruptions)

I am only trying to submit to the speaker . . .

(Interruptions)

This is an issue involving the position of the Government.

Mr. Speaker : I have considered all the aspects.

Sri S. Jaipal Reddy : I am only referring to the issue which is hanging fire which is not dead.

శ్రీమతి ఎం. కిషన్‌రావు :— పాయింట్ ఆఫ్ ఆర్డర్. 3.9 క్రింద ఇది అలవ్ చేయాలా వద్దా అనే విషయం మీరు తీసుకున్నారు. రూలింగ్ ఇచ్చారు. అది విన్న తరువాత కూడా మళ్ళీ చర్చించవచ్చునా? లేకపోతే గౌరవసభ్యులు అనుమతి నిచ్చినట్లు అనుకోవడానికి వీలు లేదు.

మిస్టర్ స్పీకర్ :— ఈ ఇస్యూ అయిపోయింది.

BUSINESS OF THE HOUSE

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్) :— అధ్యక్షా, 3.9 క్రింద నేను ఒక నోటీసు ఇచ్చాను. విషయం ఏమంటే 3,500 కార్మికులు డి. బి. ఆర్. మిల్స్ యాజమాన్యం నోటీసు ఇవ్వకుండా కంపెనీ మూసివేయడం వల్ల రోడ్డు మీదకు రావలసి వచ్చింది. ఇది చాలా ముఖ్యమైన సంగతి. ఎప్పుడు వస్తుంది?

మిస్టర్ స్పీకర్ :— చూస్తాను. పరిశీలన చేయాలి కదా? రెండు రోజుల తరువాత వస్తుంది. 3.9 కు ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంటు ఇస్తారు.

శ్రీ ఎన్. టి. రామారావు, ముఖ్యమంత్రి :— అధ్యక్షా,

(స్టేటుమెంటు చదవబోయారు)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— నేను మాట్లాడిన తరువాత వారిని రిప్లయి ఇవ్వమనండి.

శ్రీ ఎ. నరేంద్ర :— ముందు సభ్యుడు మాట్లాడిన తరువాత రిప్లయి ఇవ్వడం సంప్రదాయం కదా ?

మిస్టర్ స్పీకర్ :— ముఖ్యమంత్రి గారికి వేరే అర్జెంటు పని ఉంది. కనుక ముందుగా రిప్లయి ఇస్తారు.

శ్రీ ఇంద్రసేనారెడ్డి :— ముందు మాట్లాడిన తరువాత రిప్లయి ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ :— ముందు మాట్లాడుతారు. రిప్లయి తరువాత ప్రశ్నలు వేస్తారు. తరువాత ప్రశ్నలు వేయకుండా ఉంటారా? ఏమిటి ఆటిట్యూడ్? స్టేట్‌మెంటు ఇచ్చిన తరువాత ప్రశ్నలు వేయడానికి అలవ్ చేయను.

శ్రీ ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన విషయం. పత్రికలలో చూస్తూనే ఉన్నాము. ప్రతి రోజు గన్‌మెన్లు వరంగల్, కరీంనగర్, ఆదిలాబాదు మొదలైన చోట్ల హత్యలు చేస్తున్నారు. ఇది ఏ స్థాయికి వచ్చిందంటే, ఆఫీసియల్స్‌ను కిడ్‌నాప్ చేయడం, దాచిపెట్టడం, అధికార్లు వినకపోతే చంపడం వరకూ వెళ్ళారు. ఫారెస్టరుగా అతను తన డ్యూటీ నెరవేరుస్తూ, శ్రీలతను దొంగ రవాణా

ఉన్న వారినీ, అటవీ సంపద తీసుకుపోయే వారిని అరెస్టు చేసినందుకు అక్కడుండే సర్పంచ్‌ల్ని కష్ట కట్టి కామారెడ్డిలో ఉదయం గం. 7-00 లకు పిస్టల్‌తో కాల్చి చంపాము. ఇది ఎంతో విచారించదగిన విషయం. అంచేతనే అధికారులు చంపకముందే వాకుండా ఇంట్లో పిస్టల్స్‌ను లాక్కుపోయాము. ప్రభుత్వం ఉందా లేదా అనే అనుమానము వస్తోంది. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? డ్యూటీలో ఉండి చనిపోయిన వారికి ... ...

(ముఖ్యమంత్రిగారు సభలో నుండి వెళ్ళిపోయారు)

మిస్టర్ స్పీకర్ :— ముఖ్యమంత్రి గారికి సంబంధించిన బిజినెస్‌ను వాయిదా వేస్తున్నాను. వారికి పని ఉందని చెప్పారు. కౌన్సిల్‌లో అత్యవసరమైన పని ఉందట.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— ఇటువంటి అత్యవసర పరిస్థితి ఉంటే, 3 9 రూల్ తీసుకుంటారని చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :— అదే చెబుతున్నాను కదా? ముందు ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంటు ఇస్తారంటే రాదన్నాను. వారికి పని ఉందని వెళ్ళిపోయారు.

శ్రీ ఎ. నరేంద్ర :— ఆ విషయం ముందే చెబితే బాగుండేది కదా? మొదలు పెట్టిన తరువాత చెప్పడమేమిటి?

మిస్టర్ స్పీకర్ :— వారి బిజినెస్ ఎప్పుడికి వాయిదా వేస్తున్నాను.

SRI A MADAN MOHAN :- I do not like to make the issue very serious. It has been the observation of the Speaker that constantly this thing is taking place in the House. I do not know somebody says the Council is adjourned. Even if he has to go on some urgent matter, certainly he can. But courtesy and decency demand that the Chief Minister should seek your permission.

MR. SPEAKER :- He has sought my permission and I have permitted.

Sri A. Madan Mohan : And he should also have informed he House sought the permission of the House because you had already asked the Hon. Member to speak on the issue under Rule 329 and the Member was speaking Ultimately, it was —

మిస్టర్ స్పీకర్ :— 10 30 కు కౌన్సిల్‌లో పర్మిషన్ వందని వెళ్ళాలన్నారు. అందుకే 10-30 లోపలే స్టేట్‌మెంటు ఇవ్వమన్నాను. అది కాదని ముందు మాట్లాడాలని, తరువాతే రిప్లయి ఇవ్వమని సభ్యులు అడిగారు. ఈ లోగా టైము అయిపోయిందని వెళ్ళడం జరిగింది.

శ్రీ ఎ. మదన్‌మోహన్ :— పర్మిషన్ తీసుకోవాలి కదా ?

మిస్టర్ స్పీకర్ :— పర్మిషన్ తీసుకునే వెళ్ళాడు.

శ్రీ ఏ. పదన్‌మోహన్ :— కొన్ని ఏస్పెక్ట్స్ చాలా ఈజీగా తీసుకున్నా, సభయొక్క సాంప్రదాయాలు చెడిపోయే అవకాశం ఉంది. దీనిని ప్రొసెడ్ చేయ వలసిన అవసరం ఎంతయినా ఉంది. ఇవ్వాళ ఇదే కాదు, ముఖ్యమంత్రిగారికి, కొంత సుంచి మంత్రులకు ఇది ఒక ఆలవాటయితే అయిపోయింది. ఎప్పుడంటే అప్పుడు రావచ్చు, ఎప్పుడంటే అప్పుడు పోవచ్చు అని, దీనిని ప్రొసెడ్ చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది.

శ్రీ బి. గోపాల్ (పుంగనూర్) :- నా పోదరుడు జూన్ నెలలో హత్య చేయబడ్డా అని నోటీసు ఇచ్చిన దాని మీద ముఖ్యమంత్రిగారు సమాధానం ఇస్తారని నేను ఎంతో దూరం నుండి అక్కడి నా తల్లిదండ్రులు దుఃఖంలో ఉన్నా వారిని ఓదార్చి వస్తే, ముఖ్యమంత్రిగారు సమాధానం ఇవ్వకుండా, గాస్, అవమానకరంగా బయటికి వెళ్ళడం నేను సహించలేకపోతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- నోటీసు ఇవ్వడం హత్య అని కాదు, చిన్న మిస్‌హాప్ జరిగిందని ఇచ్చాడు. ముఖ్యమంత్రిగారికి పని ఉందని వెళ్ళాడు. మళ్ళీ ఎప్పుడో వస్తాడు. ఇస్తాడు.

శ్రీ బి. గోపాల్ :— నాకు మతి స్థిమితం లేదు. ఏమి చేయడానికైనా నేను సిద్ధంగా ఉన్నాను. ఇక్కడ ఈ సభలో ఏమీ జరగనివ్వను. నేను సభలో ఉండను. నా తమ్ముడు చనిపోయాడు. నేను ఈహౌసును జరగనివ్వను.

మిస్టర్ స్పీకర్ :— అయితే వెళ్ళిపొండి. What is all this - pulling away the mikes etc.;

SRI M. VENKAIAH NAIDU :- Sir, the Member has already said that he is becoming so emotional because of disappearance of his brother and he has tabled a notice and a met a number of us. He also informed the House. He is mentally upset. We also waited that the notice will come in due to course.

ఇవ్వాళ నోటీసు వచ్చింది. వచ్చిన తరువాత సమాధానం చెప్పేలోపల ముఖ్యమంత్రి గారు కౌన్సిల్‌లో అత్యవసరమైన పని ఉన్నదని వెళ్ళారు. విషయం ఇలాంటిది అని అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు స్పీకరుగా మీరయినా చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :— మతి స్థిమితం లేదని చెప్పడం. మైకులు విరగకొట్టడం ఏమిటి ఇదంతా ?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— తన ఆవేదనను ఆణచుకోలేక, ఆందోళనతో ఉద్రేక్తుతో మైకులు తీసివేయడం అనేది అంత సమంజసం కాదు. మతి స్థిమితం

లేదని అనడం ఏవయితే ఉన్నదో అది అతని ఆందోళనను సూచిస్తుంది. అంతే కాని నిజంగా మతి స్థిమితం లేక కాదు.

శ్రీ ఏ. మదన్ మోహన్ :— మూడు మాసాల క్రితం తన సోదరుడు కిడ్‌నాప్ చెయబడ్డాడు అని, కనపడడం లేదు అని నోటీసు ఇచ్చిన తరువాత కూడా ....

మిష్టర్ స్పీకర్ :— అది వచ్చింది, అయితే ఏమంటాము ?

Sri A. Madan Mohan : Sir, I really take it very seriously. Is this the treatment to be metted out to the Hon'ble Member ? He is the member of the House. I cannot understand as to how this House is going on in transacting the business of such matters of importance ?

Mr. Speaker :- You must understand the situation as to why I am postponing this.

Sri M. Venkaiah Naidu :- Sir, it is a matter of the Prestige of the House If it is coming for the first time and postponed we can understand. When the C. M., is not free. he can deputise any Minister to reply to this House.

మిష్టర్ స్పీకర్ :— నేను అడుగుతున్నాను. నాకు చెప్పండి. ముఖ్యమంత్రి గారు అత్యవసరమైన పని వచ్చిందని చెప్పి వెళ్ళారు. అలా వెళ్ళకూడదా ?

శ్రీ ఏ. మదన్ మోహన్ :— వెళ్ళవచ్చు. మీరు మధ్యలో ఆయనను వెళ్ళమనడం ....

మిస్టర్ స్పీకర్ :— స్పీకర్‌గా వారికి నేను పర్మిషన్ ఇవ్వకూడదా?

శ్రీ ఏ. మదన్ మోహన్ :— మీరు ఎలా మాట్లాడుతున్నారు అంటే, ట్రెజరీ, బెంచెస్‌లో కూర్చున్న వాళ్ళను, ముఖ్యమంత్రిగారిని, మంత్రులను ప్రొవోక్ట్ చేస్తున్నట్లుగా ఉంది. We are just conducting the House in a very lighter way as if we are here only as a second field of the Government and of the C. M., We are not that life-less creatures. We are trying to extend our utmost co-operation. That does not meen we are life-less creatures. You are also a Member of the House. Will you not appreciate the anxiety and the agony of the Member, Sir? That is not a correct approach.

MR. SPEAKER :- Why How many times you did not ask for postponement? You cannot take away my right.

SRI A. MADAN MOHAN :- Sir, you are not understand ing the spirit with which we are telling.

MR SPEAKER :- The Chief Minister has gone out and that is my I have postponed.

(interruptions) (Bell)

శ్రీ వి. పదనాభమోహన్ :— దయచేసి అర్థం చేసుకోండి. ఇవ్వాళ ముఖ్యమంత్రిగారి తమ్ముడు కావచ్చు, స్పీకర్‌గారి తమ్ముడు కావచ్చు, రీడర్ ఆఫ్ అపోజిషన్ తమ్ముడు కావచ్చు, ఇది ఇలా జరిగితే Do you think that the state of mind will be the same ? I cannot understand ! Sir, is this the way how you deal with these things ?

మిస్టర్ స్పీకర్ :— ఎప్పుడో ఒక మనిషి పోయాడని మొర్ర ఇస్తే నేను దానిని అడ్మిట్ చేశాను.

Sri S. Jaipal Reddy :- Sir, The Hon'ble Chief Minister has left for the Legislative Council on account of the situation that has arisen there and we must also appreciate the anxiety of Mr. B. Gopal, because his brother disappeared in June 1983 and nothing has been done during the last ten months and he is strongly suspecting that his brother has been murdered ! Therefore any person who has been overtaken by that kind of tension and confusion, would be terribly up-set.

My suggestion is - before the House adjourns to-day, the Hon'ble Chief Minister may kindly be asked to come back to this House and make a statement on the question tabled by Sri Gopal, before the House adjourns for the day.

Mr. Speaker : That, I will do . . .

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఈ విషయం ఇంత సీరియస్ కావడానికి కారణం ముఖ్యమంత్రిగారు 329 మీద ఒక నభ్యుడిని మాట్లాడుతున్నప్పుడు, చెప్పకుండా వెళ్లడం. తమరి అనుమతి తీసుకున్నారు. నేను కాదనడంలేదు. తపరన్నా ముఖ్యమంత్రిగారికి అత్యవసరమయిన పరిస్థితి వచ్చింది, వెళ్ళుతున్నారు. అని చెప్పవలసింది. సెక్రటరీగారు చెప్పారనుకోండి. దానికి నేను ఇది ఇంపార్టెంటు ఇష్యూ కదా, ఆయన తరువాత వెళితే బాగుంటుంది అని చెప్పాను. ఆ సంగతి సెక్రటరీగారు మీతో చెప్పారో లేదో నాకు తెలియదు. మీరు ఒక నభ్యుడిని మాట్లాడమని అనుమతించిన తరువాత మధ్యలో వెళ్ళిపోవడం ....

మిస్టర్ స్పీకర్ :— వారు వెళ్ళడానికి నేను అనుమతించాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మీరు మాట్లాడుతున్నప్పుడు మధ్యలో నేను వెళ్ళిపోతాను, లేకపోతే నేను మాట్లాడుతున్నప్పుడు మీరు వెళ్ళిపోతారు. ఇలా మధ్యలో మాట్లాడుతున్నప్పుడు వెళ్ళిపోవడం ....

మిస్టర్ స్పీకర్ :— ముఖ్యమంత్రిగారు 10 30 గంటలకు చెప్పారన్నారు చెప్పారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— నా ద్వారా ఈ హౌసుయొక్క ప్రొసీజరు చెప్పించవలసిన పరిస్థితి, ఆ అవసరం రాకూడదు. అప్పటి మార్నింగా ముందే 10-30 గంటలకు సభ్యులు మాట్లాడుతున్నప్పుడు ఆపి, ఇలా జరిగింది. అందువల్ల ముఖ్యమంత్రిగారు చెప్పినున్నారు అని చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :— సభ్యులు మాట్లాడడం పూర్తి అయిన తరువాత చెబుదాము అనుకున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— పోనీ క్లైమాక్స్‌లోగా చెప్పేట్లు చేయండి.

మిస్టర్ స్పీకర్ :— అలాగే చేస్తాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) — ఇప్పుడు మీరు చైర్‌లో వున్నారు. చైర్ అంటే మాకు చాలా గౌరవం. చైర్‌ను ఆ బాధ్యతలను నిర్వహిస్తున్న మీ పట్ల మాకుపున్న ఆదరణనుకూడా దృష్టిలో పుంచుకుని పరస్పరం మా ఎడల అన్యాయం జరగకుండా చూసే బాధ్యత మీదా వుంది. ప్రశ్నోత్తరాల సమయంలో మీరు మెయిన్‌గా అపోజిషన్ పార్టీలన్న సంగతి తెలిసికూడా గౌరవ సభ్యులకు పుప ప్రశ్నలు వేసే అవకాశంకూడా కల్పించకుండా వుండడంవల్ల చాలా క్లిష్టమైన పరిస్థితి ఏర్పడుతుంది. It is likely to lead to misunderstanding.

మిస్టర్ స్పీకర్ :— మీరు చాలా అన్‌చారిటబుల్‌గా మాట్లాడుతున్నారు. ప్రశ్నలు వేసినప్పుడు పుప ప్రశ్నలకు అపోజిషన్‌పార్టీ లేదు, రూలింగ్‌పార్టీ లేదు, ఏ పార్టీలేదు. ఎవరు మొదలు వేస్తే వారికి యివ్వడం ధర్మం. నేను ఆ విధంగా యిస్తున్నాను. మీకూ యిచ్చాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— మీరు మా వైపు చూడడం లేదు. నా బాధ అంతా మీరు మా వైపు చూడడం లేదనే.

మిస్టర్ స్పీకర్ :— చూస్తున్నామండి. సమ్మయ్యగారికి యింతకు ముందు ప్రశ్నకు యిచ్చాను. జగన్నాధంగారికి యిచ్చాను. మీరూ యిచ్చాను. ప్రతి ప్రశ్నకు సమ్మయ్యగారు లేచి పుప ప్రశ్నలు వేస్తూపుంటే ....

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— పాపం ఆయన ఒక్కటేసారి అడిగారు ....

శ్రీ బి. సమ్మయ్య :— కాదండి, అది మేము వేసిన ప్రశ్న కాబట్టి తప్పకుండా యివ్వాలి.

మిస్టర్ స్పీకర్ :— ఎవరి ప్రశ్నలు వారికి యివ్వాలి. మీరేదో ఆపోజిషన్ పార్టీ కాబట్టి ఈ విధంగా అడిగితే మిగతావాళ్ళు ఏమి కావాలి ?

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— మమ్మల్ని నిర్లక్ష్యం చేసే పద్ధతి ....

మిస్టర్ స్పీకర్ :— అలా మీరు అనుకోవద్దు, తప్పు అది.

శ్రీ వెంకటేశ్వరరావు :— నిర్లక్ష్యం చేయకుండా దయచేసి ....

మిస్టర్ స్పీకర్ :— అది రూలింగ్ పార్టీ కానీయండి, ఆపోజిషన్ పార్టీ కానీయండి, మాకు అందరూ ఒక్కటే. అందరికి అవకాశం యివ్వాలి.

శ్రీ వెంకటేశ్వరరావు :— సంతోషం మేము అదే కోరుకుంటున్నాం. కాని మీరు న్యాయం చేయడం లేదు.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షి, కొత్తగూడెంలో సింగరేణి బెల్టులో జరుగు తున్న కుంభకోణాలు లక్షలు, కోట్ల రూపాయలు దాటిపోతున్నది. దాని విషయం మాట్లాడడానికి ఒక గంట అలో చేస్తామన్నారు. ఆ ఒక గంట ఎప్పుడు అలొవ్ చేస్తారు ?

మిస్టర్ స్పీకర్ :— అది బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో డిసైడ్ చేస్తామండి. మేము నెక్స్ట్ కూర్చున్నప్పుడు చేస్తాము.

శ్రీ ఎ. నరేంద్ర :— అది దృష్టిలో పెట్టుకుని ఈ వారంలో యిస్తామన్నారు అధ్యక్షి. ఇంతా లక్షల రూపాయలు మిస్ అప్రోపియేషన్ జరుగుతున్నది అధ్యక్షి.

(Mr. DEPUTY SPEAKER IN THE CHAIR)

Mr. Deputy Speaker : Now let us take notices under Rule 74.

CALLING ATTENTION MATTER

Re : Strike by the workers of Prabhu Steel Industries Ltd.,

ముఖ్యమంత్రి తరపున సాంకేతిక శాఖామంత్రి (పి. హెచ్. వెంకటరామ జోగయ్య) :

అధ్యక్షి, సమర్పించిన కోశ్చన్ల పత్రాన్ని పరిశీలించకుండానే హైదరాబాదు కూకట్‌పల్లిలోని ప్రభూ స్టీల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యాజమాన్యంవారు, అక్రమంగా 165 మంది కార్మికులను బర్తరపు చేశారని, 40 మంది కార్మికులను రిట్రెంచి చేశా

దని అడుగుతున్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకోవలసిందిగా హైదరాబాదు సూర్ నగర్‌లోని ప్రభూ స్టీల్ ఇండస్ట్రీస్ ఉద్యోగుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వం, ప్రభూ స్టీల్ ఇండస్ట్రీస్ యాజమాన్యంతోను, కార్మిక సంఘ నాయకులతోను, హైదరాబాదులోని (జంటనగరాల) కార్మికాధికారి చ్యాంబర్‌లోను 21-3-84 మరియు 22-3-84న సమావేశాలు జరిపింది.

ఈ సమావేశాల్లో రాజీపడ్డాయి ప్రయత్నాలు అన్ని విఫలమయ్యాయి. ప్రభూ స్టీల్ ఇండస్ట్రీస్ యాజమాన్యం, మొండిగా తమ అభిప్రాయాలు, కార్మికుల కోర్కెలు వేటిని పరిశీలించడానికి సిద్ధంగా లేదు. కార్మికులకు సంబంధించిన ఈ క్రింది కోర్కెలను చివరకు ప్రభుత్వం హైదరాబాదులోని పారిశ్రామిక ట్రిబ్యునలుకు తీర్పు నిమిత్తం నివేదిస్తే 23-3-1984 నాటికల్లా కార్మిక, ఉపాధికల్పన పాస్టి కాహార, సాంకేతిక విద్య (కార్మిక)శాఖ ఆర్.టి. నెం.456 టి. ఓ.లో ఉత్తర్వులను జారీ చేసింది.

1. హైదరాబాదు, కూకట్‌పల్లిలోని ప్రభూ స్టీల్ ఇండస్ట్రీస్ యాజమాన్యం వారు 165 మంది ఉద్యోగులను మూక వుమ్మడిగా బర్తరపుచేస్తూ తీసుకొన్న చర్య న్యాయసమ్మతమయిందేనా? కాకుంటే కార్మికులు ఎలాంటి సహాయాన్ని పొందడానికి హక్కు కలిగివుంటారు.

2. ప్రభూ స్టీల్ ఇండస్ట్రీస్ యాజమాన్యంవారు, తమ పర్క్‌షాపులోని 35 మంది కార్మికులను రిట్రెంచి చేయడం న్యాయ సమ్మతమయిందేనా? కాకుంటే ఆ కార్మికులు ఎలాంటి సహాయాన్ని పొందడానికి హక్కు కలిగివుంటారు.

3. ప్రభూ స్టీల్ ఇండస్ట్రీస్ ఉద్యోగుల సంఘం, ఆ ఇండస్ట్రీస్‌లో పనిచేసే ఉద్యోగులందరికి నెలకు రూ. 120/-ల చొప్పున పెంచాలని అడగడం న్యాయ సమ్మతమయిందేనా? లేనట్లయితే ఎంత మేరకు సహాయం పొందడానికి వారు హక్కు కలిగివుంటారు.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— ఈ ప్రభూ స్టీల్ రీ రోలింగ్ మిల్స్ యాజమాన్యంలో చాలా యాంటీలేబర్, అన్ ఫేవరబుల్ లేబర్ ప్రాక్టీసెస్‌ను రిసోర్స్ చేస్తుంది. ప్రధానంగా ఈ స్ట్రయిక్ ఆరంభం కావడానికి కారణం 160 మంది వర్కర్స్‌ను భర్తరఫ్ చేసారు. అంతేకాకుండా వర్క్‌షాపులో వున్న 35 మంది పైచిలుకు కార్మికులన్ను రిట్రెంచ్ చేయడానికి ప్రయత్నించారు. అధ్యక్ష, ఈ ప్రభూ స్టీల్ రీ రోలింగు మిల్లు హైదరాబాదు నగరంలో పెట్టిన తరువాత కోట్ల రూపాయల

లాభాన్ని సంపాందిచింది. దానిమూలంగా ఆంధ్రప్రదేశ్‌లోను నాగపూర్‌లోను మిగతా ఇండస్ట్రీస్ వేసుకున్నారు. వారు లోకల్ పార్టీకాదు. ఈ స్టీల్ కి సంబంధించిన మిల్స్ అన్నిటిలో కూడా ఒక అరకపు పదతి జరుగుచున్నది. ఇన్ని కేజ్‌లను మొత్తంగా తీసివేసి, క్రొత్తగా కాంట్రాక్టు లేబర్ సిస్టాన్ని ప్రవేశపెట్టాలని చెప్పి ఇటీవల ముఖ్యమంత్రిగారే ఎదురు నిర్ణయం తెలిపారు. కంట్రాక్ట్ లేదు సిస్టాన్ని ఈ ప్రభుత్వం నిషేధించడం జరిగింది. అయితే స్టీల్ కి సంబంధించిన మిల్స్‌లో మినిమమ్ వేజస్ ఇంతవరకు ఎందుకు పిక్స్ చేయలేదు? ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇండస్ట్రీస్ అయ్యారు. సెక్రటరీగారు చెప్పారు. అప్పుడు మంత్రిగారు చెప్పిట్లు సెక్రటరీగారు కూడా took keen and constructive interest in the matter but the attitude of the Management was adament in turn.

అధ్యక్షా, నేను అడిగే ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెప్పారు. ఈ టార్స్ ఫెయిల్ కావడానికి ప్రభుత్వ దృష్టిలో మేనేజిమెంటు కారణభూతమా? లేక లేబర్ విషయమా? నాకు తెలిసిన మేరకు వేజస్ విషయంలో ఏ డిస్‌ప్యూట్ లేదు. రు. 5.00లు 10.00 అటు, అయినాకూడా లేబరు అంగీకరించేందుకు సిద్ధంగా వుంది. దాని మేనేజిమెంట్‌వారు తీసుకున్న పై ఖరి, ఈ ఎర్త్‌మూవర్స్‌లో వుండే 35 మంది పైచిలుకు కార్మికులను భర్తరఫ్ చేయాలనీ, ఆ వర్క్‌షాప్‌ను క్లోజ్‌అఫ్ చేయాలని. దానికి కారణం ఏమిటంటే, వీరు స్ట్రైక్‌లో ప్రధానమైన పాత్ర, నాయకత్వపు పాత్ర వహించారు. అధ్యక్షా, ఈ మేనేజిమెంట్‌కు క్రెడిట్ యూనియన్ రైట్స్ కీర్ చేసే అధికారంకూడా వుందా? దాని కారణంగా వర్క్‌షాప్‌ను తీసివేసే హక్కు వారికి వుందా?

You have now agreed to have it adjudicated but that will take its own time. It is a time consuming process. The Management which has lot of staying capacity, would like to wage a war on retrenchment on the labour of this Mill.

ఇంతవరకు దాదాపు మూడు నెలలనుంచి ఆ లేబర్స్ స్ట్రైక్ మీద ఉన్నారు.

So, pending adjudication, the Management of the Mill should be prevented by all means from opening the mill with new workers, opening the mill by introducing the contract labour system.

వారు ఆరునెలలు, సంవత్సరం స్ట్రైక్ కొనసాగించాలని ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాదు అధ్యక్షా, ఈ మేనేజ్‌మెంట్ క్రొత్త వర్కర్స్‌ను రిక్రూట్ చేసు

కునేందుకు సిద్దంగా వుందని పత్రికలో ఒక అడ్వర్టైజ్‌మెంటు యిచ్చారు. మరి స్టీల్ రీ రోలింగ్‌మిల్స్‌లోవున్న వర్కర్స్‌ను కూడా మినిమమ్ డిస్‌ప్యూట్ చేసేందుకు చర్య తీసుకుంటుందా? తీసుకునే పక్షంలో ఆ చర్యలు ఏమిటి?

శ్రీ సి.హెచ్. వెంకటరామయ్య :— అధ్యక్షా, ఏ ఫ్యాక్టరీ వాళ్లైనా, ఏ మిల్లువారైనా, వారికి సప్లాలు వచ్చినప్పుడు సందర్భంలోకాని, లేకపోతే వాళ్ళు మూసేజ్‌మెంటు చేయలేము, ఈ ఫ్యాక్టరీ నడపలేము అనే దృష్టిలో వచ్చి వదిలేస్తుంది కాని పూర్తిగా వారు ఫ్యాక్టరీ కాని, మిల్లునుకాని మూసివెళ్ళిపోతే ఎవరికి అభ్యంతరం వుండదు. కాని ఉన్న ఉద్యోగస్థులను తీసివేసి క్రొత్త ఉద్యోగస్థులను కాంట్రాక్ట్ సిస్టమ్‌లో కానీ, సురో రకంగాకాని వాళ్ళను పేసుకుని గడుపుతామనేది ప్రభుత్వ రూల్స్‌కు వ్యతిరేకం అధ్యక్షా. అది ప్రభుత్వం గుర్తించింది. వాళ్ళు మూసి వెళ్ళిపోతే చేయగలిగింది ఏమీలేదు.

అయితే వారు ఎస్‌మాస్ 30 మందిని రిమూవ్ చేయడం జరిగింది. ఎవరిమీద అయినా డిసిప్లినరీ యాక్షన్ తీసుకొనవలసివస్తే వారికి అవకాశం యిచ్చి ఎక్స్‌ప్లనేషన్ తీసుకొని తరువాత తీసివేయాలితప్ప ఎస్‌మాస్‌గా రిమూవ్‌గా చేయడానికి వీలు లేదని వారిని చేర్చుకోవాలని లేబరు సెక్రటరీ చెప్పడం జరిగింది. దానిని మేనేజ్‌మెంటు వ్యతిరేకించింది. కన్సిలియేషన్‌లో ఫెయిల్ అయ్యినప్పుడు కోర్టుకు నివేదించడం తప్ప ప్రభుత్వానికి ఇంకొక అవకాశంలేదు. కోర్టుకు నివేదించారు. రిట్రెంచ్‌మెంట్ సరియైనదాకాదా అని అడగడం జరిగింది. గౌరవ సభ్యులన్నట్లుగా జీతాల విషయం పెద్ద సమస్యగా అనుకోలేదు. ఇంచుమించు ఒక ఒప్పందానికి వచ్చారు. రిట్రెంచ్‌మెంట్ విషయంలో ఒప్పుకోక పోవడంవల్ల కన్సిలియేషన్‌కు పెట్టడం జరిగింది. కంట్రాక్ట్ సిస్టమ్ మీద రిటిపెన్ చేయకుండా నిరోధించడానికి ఎంతవరకు అవకాశంవుంది పరిశీలనచేసి చర్య తీసుకొంటాము.

శ్రీ ఎన్. జైపాల్‌రెడ్డి :— ఈ స్టీల్ రీరోలింగ్‌మిల్‌లో మినిమమ్ వేజెస్ ఎందుకు ఫిక్స్ చేయలేదు? సినిమా థియేటర్స్ వర్కర్స్‌కే మినిమమ్ వేజెస్ ఫిక్స్ చేశారు. ఇక్కడ హోల్డు లేబరు సెక్యూరిటీలేదు. ఇక్కడ మినిమమ్ వేజెస్ ఎందుకు ఫిక్స్ చేయలేదు? ఫిక్స్ చేయడానికి ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయమేమిటి? కంట్రాక్ట్ లేబరు సిస్టమ్‌కు వ్యతిరేకముగాప్రభుత్వం వుందని చెప్పడంకంటె చట్టరీత్యా ఈ విధాన నిర్ణయానికి యిచ్చే రూపమేమిటి? వారికి నష్టము వస్తున్నది కాబట్టి డబుల్ పాయింటు టాక్స్‌ని సింగిల్ పాయింట్ టాక్స్ చేయాలంటే ఫైనాన్స్ మినిష్టరుగారు చాల దయతో సింగిల్ పాయింటు ట్యాక్స్ యిచ్చారు. తరువాత కూడా మేనేజ్‌మెంటు

Re : Strike by workers of Prabhu Steel Industries Limited.

యింత యిదిగావుంది. లేబరు లాలో ఇంతకంటే అధికారంలేదని మంత్రిగారు చెబుతున్నారు. నిజమే, కాదనడంలేదు. లేబరు యాక్టు కాంకరెంట్‌లిస్ట్‌లో వుంది. ఇది సెంట్రల్‌యాక్ట్ అయినప్పటికి మన స్టేటు వరకైనా సవరణతెచ్చి ఆ యాక్టు ద్వారా అధికారమును పొందడానికి ప్రయత్నం చేస్తారా? కంట్రాక్ట్ లేబరు సిస్టమ్‌ని ఇంట్రడ్యూస్ చేయకుండా చూస్తామని ప్రభుత్వం హామీ యివ్వవలసిన అవసరం వుంది. ఈ మిల్‌ని ఓపెన్ చేయనివ్వము అని చెబితే ఆ మేనేజిమెంటు లొంగి వస్తుంది.

శ్రీ సి.హెచ్. వెంకటరామజోగయ్య :— చట్టరీత్యా కంట్రాక్ట్ లేబరు సిస్టమ్ తో రీఓపెన్ కాకుండా ఏమైనా ప్రయత్నం చేస్తారా అంటే పరిశీలన చేస్తాము. చట్టము తీసుకురావలసిన అవసరం వుంటుంది. ముఖ్యమంత్రిగారు కూడ ఆ పద్ధతిని డిస్కరేజ్ చేస్తామన్నారు. ఎంతవరకు లెజిస్లేషన్ తీసుకురావడానికి అవకాశం వుంది పరిశీలన చేస్తాము. ఈ స్టీల్ ఇండస్ట్రీకి సంబంధించినంత వరకు మినిమమ్ వేజెస్ తీసుకురావలసిన అవసరంవుంది. సినిమా థియేటర్స్‌కే తీసుకు వచ్చినపుడు ఇక్కడ ఎందుకు తీసుకురాకూడదు? తప్పక తీసుకురావలసి వుంటుంది అనుకొంటున్నాను. ఇంతవరకు తీసుకొని వుండకపోతే ఇన్‌స్ట్రక్షన్స్ యిస్తాము. ఇప్పుడున్న పరిస్థితులలో పూర్తిగా క్లోజ్‌చేసిగాని ఇంకొకటి ప్రారంభించే అవకాశంలేదు. ఇప్పుడున్న చట్టము ప్రకారం కోర్టునుంచి ఆర్డర్స్ తీసుకొనివచ్చి అరికట్టగలము కాని డైరెక్ట్‌గా మనము అరికట్టే అవకాశంలేదు. ఇండైరెక్ట్‌మెథడ్స్ వున్నాయేమో పరిశీలన చేస్తాము.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— 250 మంది వర్కర్స్‌ని అర్ధాంతరముగా రిట్రెంచ్ చెయడంవల్లకాదు. కోర్టుకు వెళ్ళి మిల్‌ని రీఓపెన్ చెయడానికి ప్రయత్నంచెస్తే there is a serious possibility of breach of peace and it could lead to a dangerous situation in the entire area.

లా అండ్ ఆర్డరు దృష్ట్యా అయినా లేబరు యాక్టు క్రింద అధికారంవున్నా లేకపోయినా రీఓపెన్ కాకుండా చెస్తామని నిర్దిష్టమైన హామీని యివ్వవలసిన అవసరం వుంది. సింగిల్ పాయింట్ టాక్స్‌చేసి ఆర్థికమంత్రిగారు ఎంతో దయ చూపించారు. వారైనా వారి గుడ్‌విల్‌ని యూజ్ చేస్తారా?

శ్రీ సి.హెచ్. వెంకటరామజోగయ్య :— లా అండ్ ఆర్డరు ప్రాబ్లమ్ ఎరైజ్ కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది. తప్పకుండా చర్య తీసుకొంటాము.

Re : Srike by Workers of Prabhu Steel Industries Limited

PAPERS LAID ON THE TABLE :

Annual Report of the Andhra Pradesh Mining Corporation Limited for the year ending 31-3-1982

THE MINISTER FOR WORKS (Sri Nallapareddi Srinivasul Reddy)

Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table a copy of the Annual Report on the working and affairs of the Andhra Pradesh Mining Corporation Limited for the year ending 31-3-1982, in compliance with section 619-A (3) of the Companies Act, 1956.

Seventeenth Annual Report of the Andhra Pradesh Vigilance Commission. Hyderabad for the year 1981-82.

Sir, on behalf of the Chief Minister, I further beg to lay on the Table a copy of the Seventeenth Annual Report of the former Andhra Pradesh Vigilance Commission for the year 1981-82 along with memorandum, under para 6 (xiii) of the scheme of the Vigilance Commission.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— విజిలెన్స్ కమీషన్ రిపోర్టు ఏదైతే యిక్కడ పెట్టారో దానిపైన సభలో చర్చించే అవకాశంయివ్వాలి. ప్రభుత్వమిచ్చిన మెమోరాండములో చాలా అవకతవకలు వున్నవి. నిర్ణయం ఈ ప్రభుత్వం తీసుకున్నదో, ముందు ప్రభుత్వాలు తీసుకున్నాయో తెలియదు కాని ఎ సి బి రికమెండ్ చేసినా కూడా ఏకపక్షముగా పనిష్‌మెంట్‌నుతగ్గించి విజిలెన్స్ కమీషన్‌వారి నిర్ణయాలు యివ్వడం జరిగింది. ప్రభుత్వమిచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదు. విజిలెన్స్ కమీషన్ యాన్యువల్ రిపోర్టుమీద, ప్రభుత్వం తీసుకొన్న చర్యమీద ఈ సభలో స్వల్ప వ్యవధి చర్చ అనుమతించాలని కోరుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— బి. ఏ. సి. డిసైడ్ చేస్తే బాగుంటుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— సరే.

(Sri N. Bhaskara Rao was about to lay the copies of certain Ordinances on the Table)

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్ :— ఈ ఆర్డినెన్స్‌లు ఎక్కడ ఎవ్వరు యిస్యూ చేశారు ? ఏ సందర్భముగా యిస్యూ చేశారు ? మేము సెషన్‌లో వున్నాంకదా: మేము పుండగానే లేనట్లుగా భావించి ఈ కార్యక్రమాన్ని

చేపట్టాము. ఇది ఎంతవరకు న్యాయసమ్మతము ? చట్ట సమ్మతము. లెజ్లేటివ్ కౌన్సిల్‌ని ప్రోరోగ్ చేసినట్లు మానిప్యులేట్ చేసి ఈ విధంగా 6 ఆర్డినెన్స్‌లు తీసుకు రావడం అన్యాయము. ఇంతవరకూ కాంగ్రెస్ ఐ ప్రభుత్వం కూడ ఇంత దుర్మార్గానికి పాల్పడలేదు. ఢిల్లీ ప్రభుత్వం చేసిపుంటుంది కానీ ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లో చేయలేదు. ఆర్డినెన్స్‌లను జారీ చేయడంలో ఈ ప్రభుత్వం కాంగ్రెస్ ఐ ప్రభుత్వం కంటె దుర్మార్గముగా వ్యవహరిస్తోంది. దీనికి కారణం ఏమిటి ? ఇంతకుముందు 36 ఆర్డినెన్సులు యిచ్చారని చెప్పడం మరీ తీవ్రమైన విషయం. ఇక్కడ హౌస్ నడుస్తున్నప్పుడు లెజ్లేటివ్ కౌన్సిల్‌ని ప్రోరోగ్‌చేసి ఆర్డినెన్స్‌లు యిస్యూ చేయడం అన్యాయం. అసెంబ్లీలో వారికి మెజారిటి పుంది. గడిపించుకోవచ్చు.

Ordinance making power is a rare power and it is a provisional power which must be exercised rarely and with certain circumspection.

కేవలం ఆర్డినెన్స్‌ల పవర్ యుటిలైజ్ చేయలేదు. కావాలని కౌన్సిల్‌ని ప్రోరోగ్‌చేసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు కనుక I am raising strong objection for laying these papers.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— తప్పైనా రూలింగ్ యివ్వాలి. లేక మంత్రిగారైనా చెప్పాలి. శాసనసభ జరుగుతున్నప్పుడు ఆర్డినెన్స్‌లను జారీ చేయవచ్చునా? కౌన్సిల్‌ని ప్రోరోగ్ చేయడం ఒక పొరపాటు. కౌన్సిల్ సంగతి తీసిపేయండి. Assembly is the continuous Session.

ఆర్డినెన్స్‌లు ఈ విధంగా జారీ చేయడం ఎంతవరకు సంప్రదాయము, ఎంతవరకు పద్ధతి ? ఎంతవరకు చట్టబద్ధము చెప్పాలి. What are the extraordinary circumstances that compelled the Government to re-issue the same ordinances, that also must be explained.

శ్రీ ఎన్. భాస్కరరావు :— అధ్యక్ష, మాట్లాడిన ఇద్దరూ సభ్యులూ చాలా సీనియర్ సభ్యులు. ఇట్లా తీసుకురావచ్చు అని వారికీ తెలుసు. రెండు హౌసెస్‌లో ప్రోరోగ్‌చేస్తే ఆర్డినెన్స్ తీసుకురావచ్చునని వారికి తెలుసు. కచుకనే తీసుకువచ్చాము పబ్లిక్ ఎంప్లాయిమెంట్ బిల్లుగురించి అందరకూ తెలుసు. కౌన్సిల్‌లో సెలక్ట్‌కమిటీకి పంపి రిజెక్ట్ చేశారు, 58 సంవత్సరాలను 55 సంవత్సరాలు రిటైర్‌మెంట్ ఏజ్ చేయడం గురించి. నేను ఆ సెలక్ట్ కమిటీకి చైర్‌మన్‌ను.

Majority of members have opposed and I dissented and it has come here.

ఆ బిల్లు యిక్కడకు వచ్చి పాస్ అయింది. సుప్రీంకోర్టు జడ్జిమెంటు రాలేదు. సంవత్సరంపైచిలుకు జడ్జిమెంటు రాకపోవడం మూడవసారి ఆర్డినెన్స్ ఇస్యూ చేయక

తప్పలేదు. ఆర్డినెన్స్‌లు ఇస్యూ చేయడానికి మాకుకూడా ఇష్టం ఉండదు. తప్పనిస్థి అయిన పరిస్థితులలోనే తీసుకువస్తున్నారు. మిగిలిన ఆర్డినెన్స్‌ల విషయంలోకూడా ఇంతే. మా పరిధిలోనే తీసుకువస్తున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— ఆర్డినెన్స్ ఇస్యూయింగ్ పవర్‌ను రేర్‌గా ఉప యోగించాలని రాజ్యాంగ బద్ధంగా చర్చించడం జరిగింది. రీఇస్యూ చేయడం తప్పు, అటువంటి పద్ధతులను అవలంభించవద్దు అని స్పీకర్స్ కాన్ఫరెన్స్‌లో చర్చించడం జరిగింది. దానిపై ఎన్నో రూలింగ్స్ కూడా ఉన్నాయి.

The Supreme Court is considering the matter and is yet give its judgement.

కాన్‌స్టిట్యూషనల్ లై కాదా అనేది ప్రధానంకాదు.

Whether it is morally, politically proper? This exercise of Ordinance making power in these conditions suffers gravely from gross impropriety.

అనే పాయింట్ ఉంది. ఇది రీఇస్యూ మాత్రమేకాదు. మేము అడగకుండానే మంత్రిగారు సగర్వంగా ఇది మూడవసారి అని చెప్పారు.

When a Minister develops perverse pride in wrong doing, the Opposition can do very little.

ఇక్కడ బేసిక్ పాయింట్ ఏమిటంటే మీరు కావాలని కాన్సిల్‌ను బ్లాక్‌మెయిల్ చేశారు. రీఇస్యూ చేసే అధికారం మీకు లేదని మేము చెప్పడం లేదు. కేంద్రంలో ఇటువంటి పని ఇది వరకు చేయలేదు.

Now, it is being question in a Court of Law. Even assuming without conceding that it is constitutionally correct, will the Minister appreciate the point that it is morally and politically obnoxious and outrageouos?

పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ విషయంలో సుప్రీంకోర్టు జడ్జిమెంటు రాలేదన్నారు. మిగి లిన అయిదు ఆర్డినెన్సులకు అర్జెన్సీ ఏమి వచ్చింది? మూడు నెలల తరువాత తెచ్చిన ఇబ్బంది ఏమివుంది? మే నెలలో ఆర్డినెన్స్‌లు తెచ్చి జూన్‌లో పాస్ చేసుకున్నా ఆగిపోయే పనులు ఏవీలేవుకదా?

It has developed singular lack of scruples in respect of exercise of ordinance making powers. If you take the House for granted, why do you allow the House to meet at all?

అన్ని ఒకేసారి పాస్‌చేస్తే సరిపోతుంది కదా.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఆంశ్యం అవు తున్నది. కాబట్టి రీఇస్యూ చేయవచ్చునని మంత్రిగారు అన్నారు. అది సరే, మిగి లిన వారికి ఏమి లొందర వచ్చింది. ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్‌లో.... .... Abolition of Village Officers' Post Bill has been referred to a Joint Select Committee.

సెలక్ట్ కమిటీ అభిప్రాయం తెలుసుకుని చేయవచ్చుకదా. లెజిస్లేషన్ విషయంలో the will of the Legislature is to elicit public opinion on a particular issue and you are going against the spirit of the Legislature. You are taking the House for granted.

చేసిన విమర్శనే చేయాలని మా ఉద్దేశ్యంకాదు. ప్రభుత్వం తప్పుదారిని పోతున్న ప్పుడు అది మంచి పద్ధతికాదు అని చెప్పవలసిన బాధ్యత మా మీద ఉంది. ఇది నాన్ కాంగ్రెస్‌పార్టీ కాబట్టి మరి గట్టిగా చెబుతున్నాము. మీరు వింటారోమోనన్న ఆశతో చెబుతున్నాము. బీహారులో ఇటువంటి ఆర్డినెన్సులు ఎన్నో రీఇస్యూ చేశారు కాబట్టి మేమూ చేస్తామని ఈ ప్రభుత్వం అంటే అక్కడి ముఖ్యమంత్రికి ఏ పరిస్థితి పట్టిందో అందరకూ తెలుసు. పబ్లిక్ ఇంటరెస్ట్ విషయాల్లో, వేక్సేటూరీకి విష యాలలో తప్ప ప్రతి దానికి ఆర్డినెన్సులు ఇస్యూ చేయడం సుంచిని కాదని స్పీకర్ డింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో వచ్చింది. బి. ని. సుబ్బారెడ్డిగారు రూలింగ్స్ పున్నాయి. ఇక ముందు అయినా ఇటువంటివి రాకుండా చూడండి.

(శ్రీ ఎమ్. కిషన్‌రావు :— ఆర్డినెన్స్ ఇస్యూచేసే అధికారం రాజ్యాంగరీత్యా ప్రభుత్వానికి వుంది. దానిని మాకుకూడా అంగీకరిస్తున్నాము. పదే పదే ఎందుకు ఇస్యూ చేస్తున్నారనే ప్రశ్న వుంది. కౌన్సిల్ రిజక్ట్ చేస్తున్నప్పుడు మళ్లీ తీసుకు రావలసిన అవసరం వున్నప్పుడు ఒక హౌస్‌ను ప్రొరోగ్‌చేసి తీసుకురావలసి వస్తున్నది. ఇటువంటి పరిస్థితి ఉందనే ఉద్దేశ్యంతోనే, సరైన చట్టాలు తీసుకరావా లనే ఉద్దేశ్యంతోనే, ఇటువంటి రెక్టిఫికల్ ఇచ్చినందుకు, కాన్‌స్టిట్యూషనల్ ఇచ్చినందుకు అధిగమించడానికి కావలసినచర్యలు తీసుకోటానికి ఈ ప్రభుత్వం బాధ్యత వహించ వలసివుంది. కౌన్సిల్‌ను ఎబాలిష్ చెయ్యాలన్న తీర్మానాన్ని ఆ సభ్యులుకూడా సమర్థించారు. ప్రభుత్వం సదుద్దేశ్యంతోనే ఆర్డినెన్స్‌లు తీసుకువస్తున్నది తప్ప కావన సభను కించపరచే ఉద్దేశ్యంతో తీసుకురావడంలేదని, అలాంటి భావం తెలుగుదేశ ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఆర్డినెన్సులు ఎందుకు ఇస్యూ చేస్తున్నారో కిషన్‌రావుగారు చెప్పారు. Do you now that the Assembly or Council is going to reject the same.

సింగరేణి కాలరీస్ విషయానికి సంబంధించి ఆర్డినెన్స్ ఇస్యూ చేశాము. దీనికి ఏమి

లొందర వుంది ? నందుగొందులుండగా రాజమార్గమేల, నందు గొందులనుండే పోదామురా అన్నట్లుగా వుంది.

నేను అనేది ఏమిటంటే, మీరు అలవాటు పడుతున్నారు, అది మీ ఆరోగ్యానికి మంచిది కాదు, దేశ ఆరోగ్యానికి రాష్ట్ర ఆరోగ్యానికి మంచిది కాదని చెబితే ఆ పాయింటును పదలిపెట్టి రెండవ పాయింటుకు పోతున్నారు చీఫ్ విప్‌గారు.

శ్రీ ఎం. రామకృష్ణారావు :— ఏదైనా మంచివని చేసినా సక్రమమైనటువంటి పద్ధతిలో చేయకపోతే చెడు ఫలితాలు వస్తాయి. వారి పుద్దేశ్యం మంచిదే అయినా నచైన పద్ధతిలో చేయకుండా తప్పుదు పద్ధతిలో చేస్తే చెడుఫలితాలు వస్తాయి. ఒక పేజ్ విషయములో చెప్పారు. మిగతా 5 ఆర్డినెన్స్‌లను అసెంబ్లీ సెషనులో వుండగా తీసుకురావలసిన అవసరం ఏమి వచ్చింది అనేది చీఫ్‌విప్‌గారు చెప్పలేదు. ఆర్డినెన్స్‌లు తీసుకువచ్చే పద్ధతి ప్రజాస్వామ్య విరుద్ధం. ఆర్డినెన్స్‌లు తీసుకురావడానికి చట్టములో వుంది అన్నా ఎ. మహాపాత్రగారు అసెంబ్లీ జరుగుతూ వుంటే వారికి సంబంధించిన ప్రశ్న జరుగుతూవుంటే యిక్కడ పండపండా బయట వుండడం జరుగుతున్నది. దానికి రూలు అవసరం లేదా ? దానికి అసెంబ్లీలో పుర్నటువంటి నార్మ్స్ అవసరం లేదు. అవసరమైనదానికి హక్కు వుంది అంటున్నాము. దాధ్యతను పడలిపెట్టి హక్కును వినియోగించుకోవాలనే పద్ధతి మంచిది కాదు. ప్రభుత్వానికి హక్కులు పున్నవి, బాధ్యతలు పున్నవి. హక్కును వినియోగించుకొని బాధ్యతను విస్మరించడం మంచిది కాదు. ప్రజాస్వామ్య పద్ధతిలో యిది మంచిది కాదని చెబుతున్నాను.

శ్రీ ఎస్. భాస్కరరావు :— రాజ్యాంగములోని ఆర్టికల్ 213 క్రింద ఆర్డినెన్స్ తీసుకురావచ్చు ఎక్‌స్ట్రార్డనరీ సిట్యుయేషన్‌లో. అవసరం ఎంతోవుంటే తప్ప తీసుకురాకూడదనే గౌరవ సభ్యుల అభిప్రాయముతో ఏకీభవిస్తున్నాను. తపురు చూస్తున్నారు అధ్యక్ష.

We are forced to issue and re-issue the ordinance.

అలాంటి పరిస్థితులలో గత్యంతరం లేని సమస్య వుత్పన్నం అయినప్పుడు దానిని ఫేస్ చేయడానికి యిష్యూ చేసిన ఆర్డినెన్స్ యిది. కాబట్టి హౌస్‌ను కించపరచడం కాదని మనవి చేస్తున్నాను. అక్కడ హౌస్ ప్రొరోగ్ అయిన తరువాత We are issuing the ordinance.

ఎక్సిడింగ్ యూజ్ యిన్ ఆర్డరు అని మనవి చేస్తున్నాను. నన్ను యిది ప్రవేశపెట్టడానికి పర్మిషను యివ్వమని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. రామకృష్ణారావు :— మిగతా బిల్స్ సంగతి చెప్పమనండి.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— ఎంప్లాయిమెంటు యాక్టు విషయంలో మీరు ఖచ్చితమైనటువంటి విధాన నిర్ణయం తీసుకున్నారు కాబట్టి దానిని నిభాయించుకోడానికి చేస్తున్నారంటే అర్థం వుంది అది సుప్రీంకోర్టులో వుంది. ఎంటర్‌టేన్‌మెంటు టాక్స్, విలేజ్ ఆఫీసర్సు పోస్టువిషయం, వీటి అన్నింటి విషయంలో తీసుకురావడానికి యిప్పుడు ఏ ప్రమాదం వచ్చింది ?

What is the urgency ?

శ్రీ ఎన్. భాస్కరరావు :— విలేజ్ ఆఫీసర్సు విషయంకూడ సుప్రీంకోర్టులో వుంది.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— అది పెంటనే తేలేది కాదు.

They have given permission ro appoint village assistants. కౌన్సిల్ పోనంతవరకు బ్లాక్ నియమించడానికి దానికి కాలపరిమితి వుంది. ఆ కాలపరిమితి పూర్తికాకముందే సుప్రీంకోర్టు జడ్జిమెంటు వచ్చే పరిస్థితి లేదు. ఎంటర్‌టేన్‌మెంటు టాక్స్‌కు సంబంధించి ఆర్డర్సు ఏమంది ?

శ్రీ సిహెచ్. వెంకట రామ జోగయ్య :— గతములో ముఖ్యమంత్రిగారు ప్రామిస్ చేశారు. సాధ్యమైనంతవరకు ఆర్డర్సు వుంటే తప్ప ఆర్డినెన్స్‌లు తీసుకురామని, ఎంటర్‌టేన్‌టాక్స్‌కు సంబంధించి మిగతావాటికి సంబంధించి రీ యిస్యూ చేసినవి తప్ప కొత్తవి కాదు. పరిస్థితులు ఏమిటిఅనేది తపకు తెలుసు. ఎంటర్‌టేన్‌మెంటు టాక్స్‌ది ఎంత తొందరగా చేస్తే అంత తొందరగా ప్రభుత్వానికి లాభం వుంది. దానిని రివైజ్ చేశాము. ఒరిజనల్‌గా వచ్చిన దానిలో మార్పు వచ్చింది. 20-3-84 నుండి అమలులోకి వచ్చింది. దానివల్ల ఎవేజన్ లేకుండా పోతుంది. లాభం కలుగుతుంది.

శ్రీ కె. పి. రెడ్డియ్య :— రిపైర్‌మెంటు ఏక్‌గురించి వచ్చిన ఆర్డినెన్స్‌ను కౌన్సిలు తిరగదోడింది....

శ్రీ ఎన్. భాస్కరరావు :— ఇది సెటిల్డ్ లా. కొత్త పాయింట్సు వుంటే చెప్పవచ్చు.

శ్రీ కె. వి. రెడ్డియ్య :— ఇలాంటి ప్రధానమైన సమస్యలు గురించి ప్రజాస్వామ్య పద్ధతిలో చెప్తామనుకున్నప్పుడు కౌన్సిల్‌లో వున్న అపోజీషన్ లీడర్సును యిక్కడ వున్న అపోజిషను లీడర్సును పిలిచి రౌండు టేబుల్ కాన్ఫరెన్సు పెట్టి డిస్కస్ చేసి చేయకుండా మీ మూర్ఖత్వముతో యిది తీసుకువచ్చి యిటాచెస్తామంటే సంప్రదాయము కాదు. తప్పు చేశారు గాబట్టి బాధ్యత వహించాలి. re : copies of Ordinance (No. 9 and 10 of 1984)

Sri N. Bhaskara Rao : Sir. with your permission, I beg to lay on the Table a copy in each of the following Ordinance, as required under sub-clause (a) of clause (2) of article 213 of the Constitution of India :

1. The Andhra Pradesh Entertainment Tax (Amendment) Ordinance, 1984, (Andhra Pradesh Ordinance No, 9 of 1984).

2. The Andhra Pradesh Public Employment (Regulation of Age of Superanuation) Ordinance, 1984 (Andhra Pradesh Ordinance No. 19 of 1984).

re : copies of the Ordinances. (No. 7 and 8 of 1984)

.....

Sri P. Mahendranath : Sir, I beg to lay on the Table a copy in each of the following Ordinances as required under sub-clause (a) of clause (2) of article 213 of the Constitution of India :

1. The Andhra Pradesh Abolition ot Posts of Part-time Village Officers Second Ordinance. 1984 (Audhra Pradesh Ordinance No. 7 of 1984).

2. The Andhra Pradesh District (Formation) Second Amendment Ordinance, 1984 (Andhra Pradesh Ordinance No. 8 of 1984).

re : Copy of the A. P. Paymeni of Salaries and Removal of Disqualifications (Amendment) Ordinance, 1984.

——

Sri Ch. Venkatarama Jogaiah : Sir, I beg to lay on the Table, a copy of the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Ordinance, 1984 (Andhra Pradesh Ordinance No. 11 of 1984) as required under sub-clause (a) of clause (2) of artide 213 of the Constitution of India.

Mr. Speaker : Papers laid on the table.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి:— ఇప్పుడు యీ రిమూవల్ ఆఫ్ డిస్‌క్వాలిఫికేషన్సు ఆర్డినెన్స్‌కు అర్జెన్సీ ఏమి వచ్చింది ? రీయిస్యూ చేయకపోతే ఏమి పోయేది ?

శ్రీ పి హెచ్. వెంకట రామజోగయ్య : రీయిస్యూ చేశాము అంతే తప్ప, మాకు సంబంధించినంతవరకు అర్జన్సీ వుంటే తప్ప తీసుకురావడం జరగదని మనవి చేస్తున్నాను.

The Andhra Pradesh Urban Areas Police Bill, 1984 (Introduced)

Annual Financial Statement (Budget) For 1984-85 Demands for Grants

Police Administration
Jails Administration
Stationery and Printing Department
Fire Services
Treasury and Accounts Administration
Pensions
Loans to Government Servants and other Miscellaneous Loans
Administration of Justice.

GOVERNMENT BILL

THE ANDHRA PRADESH URBAN AREAS POLICE BILL, 1984

Sri N. Bhaskara Rao : Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Urban Areas Police Bill, 1984."

Mr. Speaker : Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Urban Areas Police Bill, 1984."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1984-85 DEMANDS FOR GRANTS

Police Administration
Jails Administration
Stationery and Printing Department
Fire Services
Treasury and Accounts Administration
Pensions
Loans to Government Servants and other Miscellaneous Loans
Administration of Justice

శ్రీ కె. వి. రెడ్డయ్య :— అధ్యక్ష, యీ ఫిగర్స్ మీద చాలామంది సభ్యులు మాట్లాడినారు. దీనిని నేను కాదనడంలేదు. కాని యీ రాష్ట్రంలో జరిగివచ్చినటువంటి కొన్ని విషయాలు మాత్రం తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావదలచుకున్నాను.

ఇప్పటికి యీ లా అండ్ ఆర్డరు బాగావుందని, డెకాయిటీస్ కేసులు కాని మర్డర్ కేసులు కాని చాలా తక్కువ ఉన్నాయని యీ డిమాండ్స్ బుక్‌లో చెప్పినారు. ఇది చాలా సత్యదూరం. నేను గ్రామీణ వాసిని కనుక గ్రామాలలో జరిగేటటువంటి కొన్ని విషయాలు నాకు తెలుసు. ఇక్కడున్నటువంటి విషయాలే కాకుండా జిల్లాల్లో జరిగేటటువంటి దురాగతాలు పీడిత వర్గాన్ని ఉన్నత సమాజం యేవిధంగా పీడిస్తున్నది, వారికి పోలీసు యే విధంగా రక్షణ కల్పిస్తున్నది. కొన్ని విషయాలు గవర్నమెంటు దృష్టికి తీసుకురావలసివుంది. ముఖ్యంగా యీ జిల్లాల్లో లా అండ్ ఆర్డరు యెప్పుడు బాగుంటుందని అంటే

"When there is order, from the Government side, the law and order would be alright. When there is no discipline and when there is interference in the day to-day administration we can say that the law and order will not be good through out the State."

నేను కొన్ని విషయాలు చెబుతున్నాను. మా జిల్లాలో హరిజనులను కాని బి. సి. వారిని కాని, మైనారిటీస్‌ను కాని, పోలీసువారికి యే విధంగా యిన్‌స్ట్రక్షన్స్ యిస్తున్నారో కాని తెలుగుదేశం కార్యకర్తలుకాని యింకా పేరే వారు కాని వెస్టెడ్ యింట్రెస్ట్‌గా యే విధంగా చేస్తున్నారంటే, మా నియోజకవర్గం ఉయ్యూరులో మేడూరు అనే గ్రామములో కొన్ని పాత కక్షలు పెట్టుకొని హరిజనులలో యిరుపురి మధ్య తగాదాపెట్టి, పూర్వం రాజులు మనుష్యులకు కత్తులు యిచ్చి ఒకరినొకరిని కొట్టుకోమనే అలవాటు ఉండేది, అదే పిధంగా యిక్కడ కూడా ఒకరినొకరిని కొట్టుకోమని 15 కిలోలు కారం వప్లయి చేసిన ఉదంతం అక్కడ పోలీసు స్టేషన్‌కు తీసుకొని వెడితే ఫీనికి యిజువు యేమిటని యీ కేసును రిజిష్టరు చేసుకోకుండా ఉన్న విషయం ఉంది. నేను, కొంతమంది లెజిస్లేటర్స్ ద్వారా యీ విషయం డి.జి.పి. గారి దృష్టికి తీసుకువచ్చిన తర్వాత యిప్పుడు వారిమీదనే మరల మా యింట్ల మీదికి దొమ్మీకి వచ్చినారని వేరే కేసు పెడితే రిజిష్టరు చేసుకున్న ఉదంతాలు ఉన్నాయి. ఈవిధంగా ప్రతి గ్రామానికి ప్రతి జిల్లాకు ప్రాకిపోతే లా అండ్ ఆర్డరు సమస్యను

Police Administration
Jails Administration
Stationery and Printing Department
Fire Services
Treasury and Acbount Administration
Pensions
Loans to Government Servants and
othe Miscellaneous Loans
Administration of Justice.

సవ్యంగా చేయలేరు. కనుక నేను కోరేదేమిటంటే యేదైనా ఒక విషయం పోలీసు స్టేషన్‌కు నేను కాని యే పార్టీ వారయినాకాని తీసుకవస్తే ఆ కేసు నిజానిజాలు తెలుసుకొని అక్కడికక్కడే చేయండి. కాని సమాజపరంగా వచ్చేటటువంటి ఘర్షణలో అనవసరంగా జోక్యం చేసుకోకుండా దానికి తగు జాగ్రత్త తీసుకొని చేయాలి. ఇక పోలీసుస్టేషన్స్ విషయానికివస్తే,మనము యెంత దౌర్భాగ్యపరిస్థితికి వచ్చినాపుంటే బ్రిటీష్‌వారుపెట్టిన కొన్ని పద్ధతులు కాని పరేమైనా క్కాని ప్రజల మనస్సులో ముద్రపడి వాటినుంచి వెనక్కు పోవడానికి పైంటిఫిక్ అండర్‌స్టాండింగు అర్థం చేసుకొనకుండా యీ సమాజాన్ని వెనక్కు నెట్టిన ఉదంతాలు మనకు బాగా తెలుసు. మనము యెన్నో కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాము. పోలీసు స్టేషన్‌కు యెవరో దాతలు రూ. 30,000, డబ్బులు యిస్తే అ దాత పేరున పోలీసు స్టేషను కట్టి వారి పేరుగ బోర్డులు ప్రదర్శించడం వలన, ప్రజలు చూసి ఆ పోలీసు స్టేషన్ ఫలానా పుల్లయ్యది రెడ్డిగారిది అని వారి మనస్సులలో యీ ముద్ర పడడం, అక్కడుండటంవంటి ఆఫీసర్స్‌కూడా దానికి రెడ్డిగారు డబ్బు యిచ్చినారు కాబట్టి యెవ్వడూ కూడా యీ న్యాయం విషయంలో ఆఫీసర్స్ కాని, పోలీసువారు కాని రెడ్డిగారిపరంగానే న్యాయం చేయడం అనేది దురాచారం. పోలీసు స్టేషను రూ. 30,000 రూ. 40,000 లు పెట్టి కట్టలేని దుస్థితి యీ గవర్నమెంటుకు కాని, యే గవర్నమెంటుకు కాని వచ్చిందంటే అది మంచిదికాదు. మా ఉయ్యూరు సుగర్‌ఫ్యాక్టరీ పేరుపెట్టి అక్కడ పోలీసుస్టేషను కట్టినారు. ఈ విధంగా అయితే రేపు వచ్చే ఫలితాలు యెట్లావుంటాయో ఆలోచించాలి. వందలాది కార్మికులు ఆ మేనేజ్‌మెంట్ క్రింద వారి హక్కులు కాలరాచే పరిస్థితిఉంది. కనుక ఎక్కడయినా అటువంటి పేర్లుపెట్టి పోలీసుస్టేషన్స్ పెట్టినారో, వాటిని వెంటనే రద్దుచేసి, వారికి డబ్బు యెక్కువ పుంటే దానిని యే హాస్పిటల్‌కో లేకపోతే ఎడ్యుకేషన్‌కు యివ్వమనండి. మా ఉయ్యూరు ఫ్యాక్టరీవద్ద ఒక గంటసేపు నిలబడితే దాని పొల్యూషను కంట్రోలు చేయకపోగా ఆ రైతులకు యివ్వవలసిన సరియైన రేటు కూడా యివ్వకుండా, యిటువంటి పోలీస్‌స్టేషన్స్‌కు వీరోరు.40,000లు రూ.50,000లు వారు యిచ్చి ప్రజానీకాన్ని మోసంచేసి మినిష్టరు అక్కడకు వచ్చినప్పుడు వాని

ఎయిర్‌కండీషన్ రూములో పెట్టి యీ విధంగా వైతులను అన్యాయం చేసినసంఘటనలు ఉన్నాయి. వాపు చేయదలచుకుంటే రోళ్లు ఉన్నాయి, పుటగుదొడ్లుఉన్నాయి, యీ సౌకర్యాలు లేక ప్రజానీకం చాలా బాధపడుతున్నారు. కనుక ఈ విధంగా దబ్బులుతీసుకొనివారి పేరున పోలీసుస్టేషన్లు కట్టడం మంచిది కాదు. కనుక ఆ పేర్లు యెక్కడున్నా తీసివేయాలి. తదుపరి యింటులో ఆఫీసర్స్ సంఖ్యను పెంచుతున్నారు కాని మనకు పోలీసుకానిస్టేబుల్స్ చాల తక్కువగాఉన్నారు.అందులో మన రాష్ట్రంలో లక్షలమంది నిరుద్యోగులుగా ఉన్నారు. నాది ఒక సూచన. అదేదిటుంటే మనకు పారాపోలీసు ఫోర్సును ఒకదానిని క్రియేట్‌చేసి వారికి మినిమమ్ రూ. 300 లు ఇచ్చి యీ 5 లక్షలమందికి అన్నిటిలో ట్రయినింగ్ యిచ్చి, పి.డబ్ల్యు.డి.లో కాని, ఎలక్ట్రిసిటీలో కాని, హాస్పిటల్స్‌లో కాని చిన్న ట్రయినింగు యిచ్చి మీకు కావలసినప్పుడు లా అండ్ ఆర్డరులో ఉపయోగించుకొని, అవసరం లేనప్పుడు నాగార్జునసాగర్‌కు కాని, తెలుగుగంగకు కాని. శ్రీశైలంకు కాని, వారికి తర్ఫీదు యిచ్చినట్లయితే 50 వర్సంటు టార్గెట్ టైము తక్కువలో యిటువంటి ప్రాజెక్టు అన్నిటినీ పూర్తిచేయడానికి అవకాశం ఉంది. నిరుద్యోగ సమస్యకూడా కొంత తీర్చగల్గుతారు. దీనికి ఒక రూ. 10 కోట్లు ప్రొవిజన్ పెట్టి,యిచెక్కడా లేదు కనుక దీనిని దృష్టిలో పెట్టుకుంటారని ఆశిస్తున్నాను. మీరేవో స్కీములు పెట్టినాము. పోలీస్‌స్టేషన్స్ 964 వరకు ఉన్నటువంటివి 1990 వరకు కట్టగలమన్నారు. ఇది 30 సంవత్సరములనుంచి జరుగుతున్న కథ. అవి 1990 దాకా పూర్తి చేయలేనప్పుడు అందులో 1200 మండలాల ఆఫీసులు మీరేవిధంగా పెట్టగలరు ? దీనికికూడా మీరు సైంటిఫిక్‌గా ఒక అవగాహనకు రావాలి.

11-30a.m. మీరు ఈ నేర ప్రవృత్తిని తగ్గించడానికి ఏమి చర్యలుతీసుకున్నారో ఇందులో చెప్పలేదు. 10 పోలీసు స్టేషన్లనో, 10 పోలీసు ఆఫీసర్లనో, లేక 100 మంది పోలీసు కానిస్టేబుల్స్‌నో కల్పిస్తామని అన్నారు. అయితే దీని ఉత్పన్నానికి కారణం ఏమి? దానికి ప్రభుత్వ పరంగా తగ్గించడానికి, హిందూ ముస్లింల సఖ్యతను పెంచడానికి, పీడిత ప్రజానీకములో నేర ప్రవృత్తిని తగ్గించడానికి మీరు కలుగజేసిన సదు

Police Administration
Jails Administration
Stationery and Printing Department
Fire Services
Treasury and Accounts Administration
Pensions
Loans to Government Servants and
other Miscellaneous Loans
Administration of Justice.

పాయాలేమో ఇందులో చూపలేదు. నేనొక ఎనాలిసిస్ తయారు చేశాను. గ్రామాలలో ఎవరయితే క్రిమినల్స్ వున్నారో, వారందరూ చాలావరకు పెద్దవాళ్లే వున్నారు. వీళ్లు 20 పర్సెంటుపుంటే, మిగతావాళ్ళు 80 పర్సెంటు ఎస్. సి., ఎస్. టి., బి. సి. మైనారిటీ కమ్యూనిటీస్ వున్నారు. దీనికి కారణం ఏమి? నేను కొన్ని కేసులుకూడా చూచాను. ఆ కేసులన్నీ వెస్టెడ్ ఇంటరెస్ట్‌వున్న పెద్ద వాళ్ళవే. కాని క్రిమినల్స్ చిన్నవాళ్లు. దీనికి కారణం ఏమి? ఈ విషయాన్ని మీరు రీసెర్చ్‌సెల్‌కు యివ్వండి. నా నియోజకవర్గంలో కొన్ని గ్రామాలున్నాయి. ఇష్టడొక తగాదా చల్లపల్లిలో జరిగింది. ఒక పెద్ద ఆయనను చంపడానికి, ఆ పెద్దాయన చిన్న ఆయనను ఉపయోగిస్తాడు. ఇది యథార్థము. వేలాది సంవత్సరాలుగా, సామాజికపరంగా ఇది జరుగుతూ వస్తున్నది. దీనికి ఆన్సర్ చెప్పవలసివుంది. పెద్దాయన ఎ.సి. రూములో కూర్చొని కోర్టుకు డబ్బులు ఇస్తాడు. కాని శిక్ష అనుభవించుటకు చిన్నవాళ్లే పంపిస్తాడు. ఈ నిధమైన సాంఘిక దురాచారాన్ని అరికట్టడానికి ప్రభుత్వము ఏమి చేస్తున్నది. ఇది అందరికీ తెలుసు. గ్రామాలలో ఇటువంటి ఇన్‌స్టిగేటర్స్ పెద్దలోగాని, రాజకీయ నాయకులలోగాని, ఆఫీసర్లలోగాని ఎవరయితే వున్నారో, వాళ్ళను ఏనాడయినా ఒకనాడు ఈ సంఘము అండమాన్లకు పంపకుండా వుండరని మనవి చేస్తున్నాను. రెండవది విద్యార్థులలో అసంతృప్తిగాని, స్ట్రయిక్‌గాని, అణచాలంటే ఒకటే మార్గము. నేనొకటి వుయ్యూరులో మా కాలేజీలో ఇంప్లిమెంట్ చేసి చెబుకున్నాను. మన పార్టీలన్ని ఒక ఓటింగ్ తీసుకొండి. చిన్నపిల్లలు, విద్యార్థులు లేత వనికందులు వాళ్ళను ఏ పార్టీ నాయకుడుగాని, ఎలెక్షన్స్‌లో ప్రచారానికిగాని డేటుడే అపెయిర్స్‌లోగాని, తీసుకోకుండా వుంటే ఈ మార్గము పొలిటికల్ డిసిప్లిన్‌వుంటే పిల్లల వచుపులు బాగుపడతాయి. వాళ్లు దేశానికి భావిపౌరులు. అపుడే వాళ్ల తల్లిదండ్రులమీద గౌరవం చదువు, టీచర్లమీద గౌరవించడం జరుగుతుంది. వాళ్ళ మనోప్రవృత్తిని మార్చిన వారమవుతాము. మనము ఇన్‌స్టిగేట్ చేయకుండా, ఒక లా తీసుకొనివచ్చి, any instigator should be punished under the special law, దాన్ని అమలు చేసుకోవలసిందిగా కోరుతున్నాను. నక్సలైట్ల గురించి పత్ర చాలా

రోజులు చ్చించింది. నాకు తుపాకి కావలెనని, రైఫిల్ కావలెనని ఒక చెస్ట్ జర్మన్‌ది కావలెనంటే, మరొకరు అమెరికాది కావలెనని అన్నారు. ఎక్కడకు ఇవి? దీనికి పరిష్కార మార్గము పిస్టల్‌తో అపుతుందా? దానికి కారణంఏమి? నగ్గట్లు తయారు అవడానికి కారణంఏమి? దానికి పొలిటికల్‌గా రాజకీయ పరంగా, సామాజిక పరంగా ఆన్సర్ కనుగొనవలెనని కోరుతున్నాను. కాని సమాజంలోవున్న ప్రతివారికి ఒక గన్‌యిస్తే, వాళ్ళమీద ఉపయోగపడదు. వీళ్ళలో వీళ్ళకే ఉపయోగపడుతుంది. కాని చాలా జాగ్రత్తగా వుండాలని మనవి చేస్తున్నాను. నగ్గట్లగా విద్యార్థులుమారే పరిస్థితులు సంఘములో చాలా ఉన్నాయి. దాన్ని మీరు తగ్గించాలి. భద్రాచలం ఏరియాగాని, అరకు ఏరియాగాని, తదితర ఏజెన్సీ ఏరియాలలోగాని There is a Presidential Order, specifically mentioned that no citizen of this country except tribals should possess any property in that notified area, అనేదివుంది కదా. బాగావుంది. అలాంటప్పుడు పునరుందరం పెద్దలంకదా. 6 కోట్ల ప్రజలతో ఓట్లు వేయించుకొన్నారు. 6 లక్షల మందిని ఎవరు సర్వ్ చేస్తున్నారు. ఆరు లక్షల మంది ఎవరు? మంత్రులు, రాజకీయ నాయకులు ఉద్యోగస్థులు ఈ ఆరు లక్షల జనాభా సమాజములో వున్నాయన్ని, డెమొక్రాటిక్‌గా పునరుము పెట్టుకొన్నాము. అలాంటి అర్థరు వున్నపుడు, చెర్ల, వెంకటాపురం, భద్రాచలం, ఏజెన్సీ ఏరియాలలో ఎవరయితే ఆ అస్త్రలకు కామందులో, వాళ్ళందరూ ఈనాడు చిప్పలు పట్టుకొని ఎంగిలి మెతుకులకు, ఎవరయితే వాళ్ళ పొలాలను లాక్కున్నారో, వాళ్ళ పొలాల్లో కూలీగా చేస్తున్నారు. లాక్కొన్నవాళ్ళు కోట్లు సంపాదించుకొన్నారు. ఈనాడు వీళ్ళను దొంగలుగా, క్రిమినల్స్‌గా చూస్తున్నారు. ప్రజాస్వామికంగా ఎన్నుకోబడిన ఈ ప్రభుత్వము వారికి రక్షణ ఏమి ఇస్తున్నది? రాజకీయ నాయకులకు, అన్ని పార్టీలకు చెప్పారే. మీరు ఈ ఎక్స్‌ప్లాయిటేషన్ అరికట్టలేక పోయారే. నేను విద్యార్థిదశలో వున్నపుడు ఇలాంటివి చూచి సహించలేకపోయాను. గన్ చేతపట్టుకొని అడవిలోకి వెళ్ళే లేత మనసులమీద ప్రయోగాలు చేస్తారా మీరు? ఈనాడు అట్టడుగునవున్న ప్రజానీకం కమ్యూనిస్ట్ పార్టీని నమ్ముకొనివుంది. ఆ న్యాయకులకు 30 సంవత్సరాలమండి అండదండలుగా వున్నారు, అయితే వారి

Police Administration
Jails Administration
Stationery and Printing Department
Fire Services
Treasury and Accounts Administration
Pensions
Loans to Government Servants and
other Miscellaneous Loans
Administration of Justice.

లీడరు హ్యూడల్స్‌తో కలుసుకొన్న వ్యవస్థనుచూచి, ఈ పిల్లకాయలు, గన్ వదులుకొని అడవులకు పోయారు. ఇది అందరికి తెలుసు.

శ్రీ బి. హెచ్. భూపతిరావు :— అధ్యక్ష, తీవ్రమైన అబ్జెక్షన్ .... బెల్ ....

శ్రీ కె. పి. రెడ్డయ్య :— మిమ్ములను నమ్ముకొన్న పీడత ప్రజానీకాన్ని వమ్ముజేసి, మీ లీడర్ హ్యూడల్స్‌తో కలిసి వున్నారు. దానియొక్క వరమార్థం, మీ పరిస్థితులు మీరే గుర్తుపడతాను. వీటిన్నిటికి పరిష్కారమార్గము కనిపెట్టాలి. ఆర్థిక మంత్రిగారు నేను చెప్పకుండానే, వారికి మాదో జ్ఞానసేత్రము వుందికమక, నా మనస్సులోనివి కనుగొని, పరిష్కార మార్గము చూస్తారని, ఆంధ్రరాష్ట్రమయొక్క బాగోగులను గురించి మీకు మర్యాద పూర్వకముగా మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. హెచ్. భూపతిరావు :— అధ్యక్ష, రెడ్డియ్యగారు ఏమన్నారంటే, కమ్యూనిస్టు పార్టీ నాయకులు హ్యూడల్స్‌తో కలిసిగుండువల్ల పిల్లకాయలు చెడ్డిపోయి తుపాకులు చేత పట్టుకొని, బజార్ల పాలవుతున్నారని వారియొక్క ఉపన్యాసము లాస్ట్‌లోని సారాంశము,

శ్రీ కె. పి. రెడ్డయ్య :— నేను కాంగ్రెసులో వున్నాను. ఎపుడయినా నేను ప్లోరును క్రాస్ చేస్తె ఇటువంటి సమాజంలో అన్నీ చెల్లుతున్నాయి. వెళ్ళవని ఎందుకు చెల్లకూడదు? అనేది నేను ప్రశ్నించినాను. అంతేగాని వారిమీద దుర్వుద్దేశము ఏమీ కాదు. వారంటే నాకు చాలా భక్తి.

మిష్టర్ స్పీకర్ ఇన్ ది చైర్ :— .... బెల్ ....

శ్రీ బి. హెచ్. భూపతిరావు :— నన్ను ఒక పార్టీ ప్రాముఖ్యంగా మాట్లాడనివ్వండి. మేము ఏ ముష్టివా నాయకునికో అమ్ముడుపోయేవాళ్ళం అయితే, ఇంకులోనో, అందులోనో వుండేవాళ్ళం. ఇక్కడ 5-6 మాట్లాడే పనిలేదు అని రెడ్డయ్యగారికి గుర్తు చేస్తున్నాను.

శ్రీ కొత్త రాజిరెడ్డి :— అధ్యక్ష, గౌరవనీయులైన సభ్యులు బూట్లవాల విషయం మాట్లాడారు. వారి విషయం యిక్కడ యిప్పుడు మాట్లాడటం సముంజసం కాదని వారు తెలుసుకుంటే బాగుంటుంది. ఇపుడు రక్షకదళం విషయంలో పెద్దలు సవిస్తరంగా వివరించారు. దేశంలో జనాభా పెరుగుతున్నా యీ రక్షక దళం పెరుగు దల లేదని చెబుతున్నారు. ఈ రక్షకదళం పెరగడం లేదు. అట్లాగే పోలీసు స్టేషన్లు పెరగడంలేదు. 100 సంవత్సరాలక్రితము బ్రిటీష్‌పరిపాలనలో ఏ చట్టాలు ఉన్నాయో ఆ చట్టాలే ఉన్నాయి కాని నూతన చట్టాలు అమలుజరిగి మార్పు రాలేదు. అట్లాగే 30 సంవత్సరాల క్రితము ఎన్ని పోలీసు స్టేషన్లు ఉన్నాయో, ఎంతమంది కానిస్టేబుల్స్ ఉన్నారో అదే సంఖ్యలో యిపుడు అవి ఉంటున్నాయి. ఇక పోలీసు ఆఫీసర్లు కరప్షన్ విషయంలో కూడా చాలామంది కరప్షన్ చేస్తున్నారని చెబుతున్నారు ఈ కరప్షన్ డిపార్టుమెంటుతో ఉన్న హై ఆఫీసరు చేస్తాడు. ఒక పోలీసు ఆఫీసరు 22,000 రూపాయలు కరప్షన్ క్రింద తీసుకున్న విషయం నేను క్రితము ఎసెంబ్లీలో చెప్పాను. దానిమీద అసిస్టెంటు ఎస్. పి. ఎంక్వయిరీ చేసి విచారణ జరిపితే అందులో అతనికి శిక్ష పడక మరొక పోలీసు ఆఫీసరును ఎంక్వయిరీకి పేయించి అతనిని నిర్దోషిగా తేల్చారు. డిపార్టుమెంటులలో జరిగే యీ నేరాలు యీ విధంగా జరుగుతున్న కుంభకోణాలు కప్పిపుచ్చుకుంటూ ఉంటే ఎన్ని చట్టాలు చేసినా ఏమి లాభం ? తరువాత జిల్లాలలో కానిస్టేబుల్స్‌గా ప్రమోషన్ అయినవారు ఎస్. ఐ. లు అవుతున్నారు కాబట్టి వారు చట్టరీత్యా కేసులు చేయతేకపోతున్నారు. కరీంనగర్‌లో ఎన్నో చోట్ల అరాచకాలు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాలో 100కు 70 వంతుల మంది ఎస్. ఐ. లుగా ఉన్నారు. ఇది ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే స్టాఫ్ లేదు అంటున్నారు. సర్కిలు ఇన్‌స్పెక్టరుకు జీపులు లేవు. ఇతర వాహనాలు లేవు. కొన్ని చోట్ల చాలా దూరంగా పోలీసుస్టేషన్లు ఉంటాయి. ఇటువంటి అసౌకర్యాలు ఉన్నపుడు ఏ విధంగా పోలీసు ఆఫీసర్లు ఇపుడు కరీంనగర్‌లో, వరంగల్, అదిలాబాదు జిల్లాలలో తీవ్రవాదులు క్రమక్రమంగా పెరుగుతున్నారు. వీరివల్ల అక్కడ జిల్లాలోని ప్రజలకు దినదినం కష్టంగాఉంటోంది. ఈ విషయంలో అధికారులను అడిగితే

పోలీసువారు ఏమి చెబుతున్నారంటే మేము ఎంతో కష్టపడి తీవ్రవాదులను అరెస్టు చేస్తే రిమాండులో పెడితే జైల్లో వేయిస్తే తెల్లారేకల్లా జైలునుంచి, కోర్టునుంచి వాడు బయటకు వస్తున్నాడు. తిరిగి అతను అడివిప్రాంతాలలోకి పోతున్నాడు. ఈ విధంగా పర్డర్సు చేసినవారిని, ఎంటెప్ట్ టు పర్డర్ కేసులు విషయంలోనూ కష్టపడి అరెస్టు చేస్తే కోర్టుద్వారా అతను రిలీజుఅపుతున్నాడు. పైగా తీవ్రవాదులచేతిలో ఆయుధాలు ఉంటున్నాయి. మేము కష్టపడి ఏమిచేసినా ప్రయోజనం లేకపోతుందని పోలీసు అధికారులు అంటున్నారు. అందువల్లఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలోమాదిరిగా, బీహారు మాదిరిగా ఆయుధాలు చేతిలో పెట్టుకున్నవారికి వెపను 27 క్రింద బెయిలు యివ్వని విధంగా ఏ ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చారో అదే విధంగా యిక్కడ కూడా ఒక ఆర్డినెన్స్ తీసుకురావాలి. అలాచేయకపోతే యీ తీవ్రవాదుల ఆరాచకాలను అరికట్టలేము ఈ తీవ్రవాదుల ఆరాచకాలవల్ల గ్రామాలలోని రైతులు, పేద ప్రజలు కరెంటు మోటార్లు, ఇంజన్లు పాడుచేస్తూ తీవ్రవాదులపంటూ ఆవారాలు, గూండాలు గ్రామీణ ప్రాంతాలలో అగ్నిగుండాలను సృష్టిస్తున్నారు. ఈ పరిస్థితులలో రక్షకభటం ఎక్కడ వుంది ? ఇపుడు యీ కాలేజీలలోనూ, హైస్కూల్సులోను ఉన్న హాస్టల్సు తీవ్రవాదుల స్థావరాలుగా మారుతున్నాయి. అందుతోను కాలేజిలెక్చరర్సు, ఉపాధ్యాయులు కూడా ముఖ్యపాత్ర వహిస్తున్నపుడు యీ ప్రభుత్వం ఏమి చేస్తున్నది ? చట్ట వ్యతిరేకంగా విద్యార్థులను ప్రజలను రెచ్చగొట్టేవారిని చట్టగీత్యా ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు ? వారిని జైల్లో పడ్తే యిటువంటివి జరిగేవికాదు. హాస్టల్స్‌లో చదివే వారు 100కి ఇద్దరు విద్యార్థులుకూడా పరీక్షలలో పాస్ కావడంలేదు. ఎస్.సి., ఎస్.టి.. బి.సి. లుగా హాస్టల్సులో జేరి వారు విద్యాభ్యాసము చేస్తున్నారా ? ఆ పేద, వెనుక బడిన విద్యార్థులను యీ హాస్టల్సువల్ల ఎమైనా ఉపయోగము జరుగుతోందా ? లేక యీ హాస్టల్సుపెట్టి తీవ్రవాదులను పోషించినట్లుగా వాటిని ఉపయోగించుకుంటున్నారా? ఇపుడు ఈ రక్షకదళం అంటే దేవ వ్యాప్తంగా భక్షకదళంగా జనుకరుతున్నారు. కాని యిప్పుడు గవర్నమెంటులో అందరుగా పనిచేసేవానికి కూడా 600 జీతం ఉన్నపుడు ఎస్. ఐ. స్థాయివారికి జీతం ఎంత ఉండాలి ? ఉద్యోగులు పెరిగారు కాని వారి జీతాలు పెరగలేదు. జీతాలు తక్కువ ఉన్నాయి కాబట్టి వారు యీ రాష్ట్రాన్ని

దోచుకుంటున్నారు. ఇది ప్రభుత్వానికి తెలియదా ? 24 గంటలూ రాత్రింబవళ్లు పని దోపేవారికి జీతాలు ఎక్కువచేసి, వసతులు ఎక్కువ చేయాలి. ఇందులో కొరతఉంది కాబట్టే రక్షకదళం పని రాష్ట్రంలో సరిగా పనిచేయడంలేదు. కానిస్టేబుల్స్‌నుంచి ప్రమోషన్‌మీద ఏస్. ఐ. లుగా పి. ఐ. లుగా చేస్తే వారు క్రింద పోస్టులలో చెడు అలవాటులు కలిగి ఉంటారు కాబట్టి పైపోస్టులలో కూడా అవే పనులు చేస్తారు. వారు పోలీసు ధర్మాన్ని కించపరచే విధంగా ప్రవర్తిస్తారు. కాబట్టి దానివల్ల ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వస్తున్నది. కాబట్టి యీ పోలీసు డిపార్టుమెంటును ఏ విధంగా బాగు పరచాలి అనేదానికి ప్రత్యేకంగా ఒక కమీషన్ వేయాలి. రామచంద్రారెడ్డిగారు కమీషనర్‌గా కరీంనగర్ వచ్చినపుడు కొన్ని ముఖ్య విషయాలు వారిదృష్టికి తీసుకువచ్చాము ఈ విషయంలో శాసన సభ్యులతోనూ, ప్రతిపక్ష సభ్యులతోనూ కలిపి ఒక కమిటీని వేసి దీనికి పరిష్కార మార్గం ఏ విధంగా చేయాలో చూస్తేనే యీ రక్షకదళం వాస్తవంగా ప్రజలను రక్షిస్తుంది. లేకపోతే యీ భక్షించే వర్గాన్ని తొలగదు. ఈవర్గాన్ని తొలగించడానికి ఆలోచించి వెంటనే ప్రభుత్వం ఒకనిర్ణయం తీసుకోవాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

*శ్రీ డి. నారాయణస్వామి (అనంతపూర్) :— అధ్యక్ష, న్యాయస్థానాలు, పోలీసు వ్యవస్థ మరియు పెన్షన్ విధానం గురించి నేను కొంత చెప్పదలచుకున్నాను. ముందుగా పెన్షను గురించి :-ఈ విషయంలో కొత్తగా సమస్య వచ్చింది. సుప్రీం కోర్టు ఈ మధ్యనే ఒక తీర్పు ఇచ్చింది. మామూలుగా పెన్షన్ బెనిఫిట్స్ ఇస్తారు. 1-4-1979లో లిబరలైజ్డ్ పెన్షన్ రూల్స్‌చేసి, అప్పటినుంచి ఆతర్వాత రిటైర్ అయిన వారికి ఇది వర్తిస్తుందన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ అదే పద్ధతిలో ఒక చట్టం చేసింది. ఆ చట్టంక్రింద ఉండేవారు డిఫెన్స్ పర్సనల్, సివిల్ పర్సనల్ సుప్రీం కోర్టులో రిట్ వేశారు. వీరంతా 1970, 72 ప్రాంతాలలో చేరినవారు. 1-4-1979 నుంచి రిటైర్ అయ్యేవారికి ఈ బెనిఫిట్స్ రావాలి అనడం అన్యాయమని, రిటైర్‌మెంటు తేదీతో నిమిత్తం లేకుండా? పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వాలని వారు రిట్ వేశారు. దానిపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చారు. తీర్పు కొద్దిగా ఉంది. నేను చదువుతాను. ఎందుకు చెబుతున్నానంటే పెన్షనర్లు, జీవోలు చాలా బాధ పడుతూ వైనాన్ని మంత్రి

గారిని? ముఖ్యమంత్రిగారిని కలిసి చెప్పాము. నేను కూడా వారికి రిప్రజంటేషన్ ఇచ్చాను. డబ్బులేదనే మిషతో వారు దాటవేశారు. డబ్బు ఉన్నా లేకపోయినా సుప్రీంకోర్టు డెసిషన్ అంటే అది చట్టం. ఇష్టమయినా లేకపోయినా ఒప్పుకోవలసిందే. ఆ ప్రకారంగా ఇవ్వకపోతే కోర్టుకి పోతారు. డిక్రీ తెచ్చుకుంటారు. అప్పుడైనా ప్రభుత్వం ఇవ్వవలసిందే కదా? అ మైము. ఎనర్జీ వృధా చేసినట్లు అవుతుంది కనుక మంచిది కాదు అని నేను చెప్పాను. అయినా మన్నించలేదు. కనుక ఈ అవకాశంతో వారికి నచ్చచెప్పాలని ఉంది. ఎందుకంటె సుప్రీంకోర్టు తీర్పు మంచిది. రీజనబుల్‌గా ఉంది. అనుమానాలకు తావులేదు. ఎంతో దీనస్థితిలో ఉన్న టీచర్లకూ, రచిత ఎలవెన్సు వర్తిస్తుంది అనే విషయం మంత్రిగారికి మనవి చేస్తున్నాను. వారంతా చెల్లుబడానికి మద్దతు ఇచ్చినవారు. ఈ ప్రభుత్వం తమకు న్యాయం చేయగలదని ఆశించారు. కోర్టు తీర్పు ఇచ్చినా చేయలేదని వారు బాధపడతారు. కనుక తిరిగి పరిశీలించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం సంతోషించవలసినది. కాని పాత పద్ధతిలోనే, అవే ప్రిస్క్రిప్షన్స్‌లో ఉంది. ఎక్కడా ఉత్తేజకరమైన ఏ మార్పు కనపడటం లేదు. ఎంతోమంది పి. ఎస్. ఎ. లు కూడా ఏమీ జరగడం లేదని, బ్యూరోక్రసి రూల్ చేస్తోందని అనుకుంటున్నారు. న్యాయమైన వి కూడా జరగడం లేదని మా తాపత్రయం. దీనిని చూస్తే ఎందుకు వచ్చామా అని పిస్తోంది. న్యాయాన్ని ప్రభుత్వమే చేయకపోతే ఎట్లా? దయచేసి రెండు నిమిషాలు టైం ఇవ్వండి. తీర్పు చదువుతాను. అది చాలా బాగుంది.

"With the expanding horizons of socio-economic justice, the Socialist Republic and Welfare State which the country endeavours to set up and the fact that the old man who retired when emoluments were comparatively low are exposed to vagaries of continuously rising prises, the falling value of the rupee consequent upon inflationary in-puts, by introducing an arbitrary eligibility criteria, "being in service and retiring subsequent to the specified date" for being eligible for the liberalised pension scheme and thereby dividing a homogeneous class, the classification not based on any discernible rational principle and being wholly unrelated to the objects sought to be achieved by grant of liberalised pension and the

eligibility criteria devised being thoughly arbitrarythe eligibility ior liberalised pension schome of "being in service on the specified date and retiring subsequent to that date" in the memoranda, violates art. 14 and is unconstitutional and liable to be struck down."

అని 1-4-1979 నుంచి ఇచ్చేది ఆర్బిట్రరీ స్ట్రిక్ తపున్ చేసి వెనుకనుంచి రిటైర్ అయినవారికి కూడా ఇవ్వాలని రూలింగ్ ఇచ్చారు. అది ఎంతో బాగుంది. కనుక పెన్షన్ మంత్రిగారు రిటైర్ చేసి టీచర్లకు మేలు చేయాలని కోరుతున్నాను. వారి కేదో రు. 100వస్తుంది. ఎంతో దీనస్థితిలో ఉన్నారు. కొంతమంది నన్ను కలిశారు. చిరిగిపోయిన చొక్కాలతో వారిని చూస్తుంటే ఎంతో బాధపేసింది. కనీసం వారిని కూడా బాగుచేయలేకపోతే తెలుగుదేశం ఎం.ఎల్.ఎ. అని చెప్పుకోవడానికే నాకు సిగ్గుగా ఉంది. కనుక ఆర్థికమంత్రిగారు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

ఇక రెండో విషయం. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, న్యాయస్థానాలగురించి. గాంధీ గారు చెప్పారు. ఏమంటే if lawyers and doctors are banished from society, people will be very happy.

కోర్టులు, పోలీసులను బానిష్ చేయగలిగితే దేశం బాగుపడుతుందనే ప్రవృత్తి ఉంది. కోర్టులు న్యాయం చేయవలసింది అన్యాయం చేస్తున్నాయి. పోలీసులు రక్షణ కల్పించే బదులు భక్షిస్తున్నారు. ఇది గమనించాలి. ఇది సహజమేనని అనుకుంటున్నాము. రాజిరెడ్డిగారు ఎంతో ఆవేదనతో మాట్లాడారు. ఎవరికైనా బాధకలుగుతుంది. మొన్న ఒక వ్యక్తిని కాల్చారు. అతను ఉప సర్పంచ్. అనువత్రిలో మందుకోసం వచ్చి రాత్రి పడుకుంటే కాల్చిచంపారు. అనవసరంగా ఇటువంటివి జరుగుతున్నాయి పోలీసు డిపార్ట్‌మెంటులోకూడ మంచివాళ్ళున్నారు. కాని ఎక్కడో కొంతమంది చేసే అవినీతి పనులు డిపార్ట్‌మెంటు అంతాప్రాకింది. దానిని ఏ రకంగా అరికట్టాలో అనేది ఆలోచించాలి. అవసరమైతే కొద్దిమందిని పెంచవచ్చను. డి.ఐ.జి.లు 18మంది ఉన్నారన్నారు. నేను లెక్కవేస్తే ఒక్కో డి.ఐ.జి.కి రోజుకి రెండు గంటలకన్నా పనిలేదు. క్రిందిస్థాయిలో ఉండే సిబ్బంది సంఖ్యను పెంచాలి. ఏదైనా ఒకపద్ధతి ప్రకారంగా చేయాలి. విజిలెన్స్ కమీషన్ వేశారు. అది పోలీసులకే కాక పరిపాలన అంతా వర్తిస్తుంది. ఎ.పి.బి. ఉంది. కానీ ఇవన్నీ ఉన్నా ఉపయోగం లేదుపేది.

For 1984-85 Demands for Grants
Police Administration
Jails Administration
Stationery and Printing Department
Fire Services
Treasury and Accounts Administration
Pensions
Loans to Government Servants and
other Miscellaneous Loans
Administration of Justice.

చేసినా బ్యూరోక్రసి చేసేది. దొంగతనం చేసిన మనిషి తప్పించుకోవడానికి ఎన్ని అవకాశాలు ఉన్నాయో, అవీ కల్పించారు. రిపోర్టు విజిలెన్స్‌కు పోతుంది. తరువాత ఎ. సి. బి. కి వస్తుంది. మళ్ళీ గవర్నమెంటుకు వస్తుంది. ఈ మూడు దశలలో ఆ వ్యక్తి ఏదో రకంగా తప్పించుకుంటాడు. అది వద్దని కాదు. దీనిని తీసేసి ఒకే ప్రాసిక్యూటింగు స్టాఫ్‌ను వేయాలి. ఒకేకోట విచారణ జరపాలి. పాతపద్ధతి తీసి వేయాలి. ఒక అప్పీలు పెడితే గవర్నమెంటుకు, కోర్టుకు ఉండాలి. ఆ రకంగా చేస్తే బందోబస్తుగా ఉంటుంది. అవినీతిని ఆ రకంగా నిర్మూలించవచ్చునని నేను మనవి చేస్తున్నాను. మంత్రులు గ్రుడ్డిగా సంతకాలు చేసే పద్ధతిని విడనాడాలి. క్రొత్త విధానాలలో నడవాలని కోరుతున్నాను. రీజనలిజం, కాస్టిజం అనేవి ప్రస్తుతం ఎక్కువగా ఉన్నాయి. వీటిని అధిగమించాలి. న్యాయం కోర్టుంద్వారా నిష్పక్షపాతంగా అందవలెనంటే, వీటిని అధిగమించవలసిన అవసరం ఎంతయినా ఉందని మనవి చేస్తున్నాను ఎట్లాఅంటే, ఆల్ ఇండియా జ్యుడిషియల్ సర్వీసు చేయాలి. ఒక రాష్ట్రంలో జడ్జిని మరొక రాష్ట్రానికి వేస్తే అక్కడంతా కొత్తవాతంటారు. అందరూ అతనిని దేవుడిలాగా చూస్తారు. న్యాయం నిష్పక్షపాతంగా ఉంటుంది. స్వల్పంలో అయితే జడి ఎంత మంచివాడైనా, ఏదో ఇబ్బంది వస్తుంది. కనుక ఆల్ ఇండియా జ్యుడిషియల్ సర్వీసుపెట్టాలి. హైకోర్టులో ప్రాక్టీసు చేస్తుంటారు. వారి జూనియర్‌పోతే స్టే ఇస్తారు అదే మరొకరు వెడితే లేదు. తెలిసే ఏవో మాట్లాడుతారు. చూడడానికే బాగుండదు. లేడీ ప్రెంచ్ ఎంతో గొడవగా ఉంటుంది. చాలా అసహ్యంగా ఉంటుంది. ఈ రకంగా ఎందుకు వచ్చిందా అనిపిస్తుంది.

Why can't the judges agree in their own interest to maintain and safeguard the inregrity of the Judiciary ? They must agree for this transfer. It is horrible that they are not agreeing. They must agree to be in Bombay or elsewhere. I have seen judges from Karnataka, Gujarat giving their judgements which are so fine and reflect the conscience of the man compared to other Judgements. To safeguard that ...

12-00 noon ఇక్కడ ఇంకొక విషయం. ఇప్పుడు సుప్రీంకోర్టుకు వస్తుంది. సుప్రీం కోర్టు జడ్జి చేసింది లా. ప్రతివాదిని బాధించవలసినదే. పార్లమెంటును కూడా అది బాధిస్తుంది. అలాంటప్పుడు ఈ సుప్రీంకోర్టు జడ్జెస్‌కు ఎట్లా చేయాలి?

I will go further. If necessary amend the constituion to form a Common Jndicial Service. Let an Australian Judge come here and let our Judge preside in Australia. Then we will have an impartial and independent judges. This is the view. Now regarding one third of the Judges should be transferred ఇప్పుడు ట్రాన్స్‌ఫర్స్ విషయంలో ఓన్లీ 1/3 ఆఫ్ది జడ్జెస్ షుడ్ బి ట్రాన్స్‌ఫర్డ్ అని కమీషన్ ఇచ్చింది.

Why ? Most of them can be transferred. I request that in this view of the matter some measures will be taken to see that the things or done better. Thank you.

شري محمد امان الله خان - جناب اسپيكر صاحب مطالبات زير تو بہت ہيں آپ نے مجھے گھڑي ہونے سے پہلے ہي کہے رہے ہيں کہ صرف 5 منٹ ميں تو صرف لا اينڈ آرڈر کي صورتحال پر بات کرنا چاہتے ہيں پوليس اڈمنسٹريشن پر يہ جو رپورٹ پيش کي گئي ہے صفحہ اول پر کہ چندرائن گٹہ کانسٹي ٹيونسي کے ضلع سے يہ لکھا ہوا ہے چندرائن گٹہ ميں الکشن

"A trivial election clash in a booth of Chandrayanagutta Assembly Constituency triggered large scale communal violence in the Old City...."

For 1984-85 Demands for Grants

PoliceAdministration -
Jails Administration
Stationery and Printing Department
Fire Services
Treasury and Acbount Administration
Pensions
Loans to Government Servants and
othe Miscellaneous Loans
Administration of Justice.

جلتہ چندرائن گٹہ میرا انتخابی حلقہ ہے پولنگ کی روز مجھے یہ نوٹیفکیشن کی گئی صرف 5 ارکان کے نام کے نوٹیفکیشن ہے۔ لیکن آج تک اس کی انکوائری نہیں ہوئی۔ ووٹنگ کرنے والے آزاد پھر رہے ہیں لیکن جنتا مجھ پر ہنستی ہے کہ ایم ایل اے ہوتے ہوئے بھی ہم ان کو گرفتار نہیں کرا سکتے۔ اس لئے میں یہ کہتا ہوں کہ ایسے واقعات پر مجسٹریل انکوائری ہونی چاہیئے۔ اس کے لئے ہم نے کئی بار مطالبہ کیا ہے۔ اس کے علاوہ میں یہ کہنا چاہتا ہوں کہ ہمارے حلقہ میں ایک مسجد ہے ابراہیمیہ مسجد اس کے بارے میں ہمارے ہندو بھائیوں کو بہت غلط فہمی ہوئی ہے۔ اس مسجد کے بارے میں یہ کہا جاتا ہے کہ اس کے نیچے ایک مندر ہے۔ اس کے بارے میں

دوسری طرف آپ یہ کہتے ہیں کہ نکسلائیٹ کو ہوا مل نہیں رہی ہے پورے آندھراپردیش میں اپکسٹریمیسٹ پر کنٹرول کر رہے ہیں لیکن گذشتہ 36 سال سے عوام جو بھگت رہے ہیں عوام نے 1983ء میں یہ سمجھ کر کہ گذشتہ گذشتہ حکومت عوام کے ساتھ انصاف نہیں کر رہی ہے نئی حکومت کو لانا چاہئے - لیکن آنے والی حکومت گذشتہ حکومت سے بد سے بدتر ہوتی جا رہی ہے - لاینڈ آرڈر کا مسئلہ سارے شہر حیدرآباد میں نہیں بلکہ سارے آندھراپردیش میں حالات بالکل خراب ہورہے ہیں - لاینڈ آرڈر شہر حیدرآباد کی صورتحال دیکھیئے گذشتہ بلی سمیتارامیا جو نکسلائیٹ کا لیڈر تھا وہ فرار ہوسکتا ہے لیکن اس کو پکڑا نہیں گیا - لوگوں کا کیوں ایسا نہیں ہورہا ہے ڈاکٹرس، انجینرس اور طلباء کیوں نکسلائیٹ بن رہے ہیں - آپکو سوچنا چاہئے الینیشن اور لاینڈ آرڈر کے تعلق سے - نوجوان نسل انجینرس ڈاکٹرس اور وکلاء کیوں نکسلائیٹ بن رہے ہیں - اس لئے کہ حکومت کرنے والے انکے ساتھ انصاف نہیں کرتے - آج شوفیدار سرکاری کی وجہ سے اسمبلی میں داخل ہوسکتے ہیں - لیکن وکلاء ڈاکٹرس وغیرہ کا کوئی مقام نہیں ہے - اس لئے انہیں نکسلائیٹ کی طاقت مل رہی ہے - نوجوان نسل جو ایکسٹریم کی طرف جارہے ہیں - انقلاب بندوق کے ذریعہ نہیں بلکہ بندوق کے ذریعہ لانا چاہتے ہیں - یہ نوجوانوں کے ذہنوں میں پھیل رہا ہے میں یہ گذارش کرنا چاہتا ہوں کہ جو رپورٹ دیئے ہیں ۔ ہر جم کے تعلق سے لکھا ہوا ہے ہر جم 1982ء کی بہ نسبت 1983ء میں کم ہوئے - آپ سوچ سے ہیں یہ کہنا چاہتا ہوں کہ حیدرآباد سٹی کی مثال دونگا کیا کے لائق کمشنر کا کارنامہ ہے -

For 1984-85 Demands for Grants
Police Administration
Jails Administration
Stationery and Printing Department
Fire Services
Treasury and Accounts Administration
Pensions
Loans to Government Servants and other Miscellaneous Loans
Administration of Justice.

CRIME UNDER IPC
in Hyderabad City

Total No. of cases	1982	1983	Increase or Decrease (+) or (—).
Total cognisable Offencec	6,157	6,293	+132
Murders	43	98	+ 55
Dacoities	12	19	+ 7
Robber es	59	72	+ 13
House breakings	893	1,052	+159
Cattle thefts	8	22	+ 14
Riotings	265	303	+ 38
Kidnaping and Abduction	48	50	+ 2
Rape cases	17	21	+ 4
Cheatings	329	310	— 19
Criminal breach of truest	75	78	+ 3
Countsrfiet Coins and Currency notes	— 13 in 1982 and 21 in 1983		+ 8
Hurt cases —	411	464	+ 53
Other IPC cases	1,165	1,447	+ 282

It is a shame on the police side.

کے ہیں آپ نے اپوزیشن کو نظرانداز کردیا - اس طریقہ سے آپ نے ایک
پولیس کمیشن قائم کیا جو ان میں ہے وہ ایک وظیفہ یاب آئی جی رام چندرن ہے
ہے افسوس ہوتا چاہئے وظیفہ ہونے کے بعد اس نے از-بیں-بس کچھ پبلک
پلیٹ فارم سے تقریر کی - آپ نے ایسے آدمی کو ان میں مقرر کیا ہے -
آپ بلخصوص حیدرآباد میں حال میں ان پر ظلم ہوا ہے کوئی حل نکالنا
چاہئے - مسز اندرا گاندھی کے پارلیمنٹ کے انتخابی حلقہ حلقہ میدک میں

آج ایسا معلوم ہوتا ہے کہ لاینڈ آرڈر کا کوئی مسئلہ ہی نہیں ہے کمشنر کو اسلئے ہٹانا نہیں چاہئے کیونکہ وہ کسی ذات کے ہیں بلکہ ذات کے جتنے بھی لوگ ہیں ان کو ہٹانے تیار نہیں ہیں۔ آپ نے ملکاپاٹ کے واقعہ کی وضاحت کی ہے۔ بڑی افسوس کی بات ہے کہ 11 آدمیوں کا قتل صرف ایک رات میں ہوا۔ شادی کی برات مسجد کے سامنے۔ اتنا بڑا ظلم ملکانوں پر نہیں ہوسکتا۔ حیدرآباد سٹی کے کمشنر مسٹر وجے راما راؤ کا کارنامہ ہے 11 ملکانوں کو ایک ہی رات میں قتل کیا گیا لیکن آج تک کسی کو بھی گرفتار نہیں کیا گیا۔ اسکے برخلاف ہم اسکی مذمت کرتے ہیں جو صنعت نگر کے کیس میں ہوا لیکن جو دو لڑکوں کا قتل ہوا آپ نے بھا رکس کو پولیس چھاؤنی بنا دیا۔ انکے رشتہداروں کو گرفتار کیا گیا انہیں مار پیٹ کی گئی۔ اسکے باوجود کہتے ہیں کہ لا اینڈ آرڈر بلکل کنٹرول میں ہیں۔ آپ نے آئی۔ جی۔ پی کو آئی جی اور منظفر علی ڈائرکٹر جنرل کے عہدوں میں اضافہ کیا آج 27 آئی جی اور ڈی جی جیسی بھی ہیں۔ ایک فاضل ممبر دوست نے کہا کہ وہ گھنٹے دو گھنٹے بیٹھکر بڑوں کو کھانے ہیں۔ لیکن پولیس کانسٹبل اور ہیڈ کانسٹبل کو اضافہ کیا جائے۔ آپ کو معلوم ہوگا کہ ریاست آندھراپردیش میں لوگوں کو پولیس اسٹیشن کی شکایت کرنے کیلئے موضع اور کھیڑوں سے تقریباً 10 میل سے آکر بولنا پڑتا ہے۔ آپ لہذا کانسٹبل اور ہیڈ کانسٹبلوں میں اضافہ کیجئے۔ آپ نے ایک ٹریفک ایڈوائزری کمیٹی بنائی اسمیں سارے ایم ایل اے صرف تلگو دیشم

For 1984-85 Demands for Grants
Police Administration
Jails Administration
Stationery and Printing Department
Fire Services
Treasury and Accounts Administration
Pensions
Loans to Government Servants and
other Miscellaneous Loans
Administration of Justice,

[illegible]

మీసాలాయన చెప్తే గడ్డపు అతనిని పట్టుకుపోయినట్లుగా ఉంది ఈ మాట

[illegible]

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు-2) :— అధ్యక్షా, దురదృష్ట మేమిటో కాని మొదటినుంచి కూడా పోలీసులకు, కోర్టులకు పోల్చుకుంటే కోర్టులకు చాలా అన్యాయం జరుగుతున్నది. ఈ నాడు తెలుగుదేశం గవర్నమెంటు వచ్చిన తరువాత అని కాదు, అంతకుముందు నుంచి అన్యాయం జరుగుతున్నది. ఈ బడ్జెట్‌ను రెండుగా చూస్తే దాదాపు 96.5 కోట్ల రూపాయలు పోలీసులకు అలాట్ చేస్తే, కోర్టులకు 15 కోట్ల రూపాయలు అలాట్ చేయడం జరిగింది. ఇంత న్యాయస్థానాలకే అన్యాయం

జరుగుతూ వున్నది. ప్రత్యేకత ఏమీ కాదు. ఈనాడు ఆర్థిక మంత్రిగారు అడ్వకేట్ అయినందువలన కొంత న్యాయస్థానాలకు న్యాయం చేకూర్చవలసిన అవసరం ఎంతో వున్నదని ఘనవి చేస్తున్నాను. కంపారిటివ్‌గా చూస్తే ఈ గుర్రపురేస్‌లో వున్న ఆఫీసర్లతో పోల్చుకున్నట్లయితే న్యాయస్థానాలలో వున్న జిల్లా జడ్జీలుగాని, హైకోర్టు జడ్జీలుగాని, లోయర్ కోర్టు మేజిస్ట్రేటులుగాని, మునిసిఫ్స్‌గాని, చాలా అన్యాయమైన జీవితం గడుపుతున్నారు. వాళ్లకు సరైన ఆదరణ ప్రభుత్వంనుంచి రావడంలేదని మనందరికీ తెలుసు. కార్పొరేషన్ వున్నట్లయితే ఆ కార్పొరేషన్ చైర్మన్‌గాని, చేంబర్‌నుగాని, ఒక జిల్లాకోర్టులోని జిల్లా జడ్జిగారి చేంబర్‌ను చూస్తే ఆ తేడా మనకు తెలుస్తుంది. జిల్లా జడ్జి చేంబర్స్‌కు వెళ్ళితే అసలు దాదాపు మనం కూర్చోవడానికి కుర్చీలుకూడా లేని దౌర్భాగ్య పరిస్థితి వుంది. అదే మనం ఏ దౌర్భాగ్య కార్పొరేషన్‌కో చెర్మ్ చైర్యన్‌గారి గదిచూస్తే దానికేమో ఎయిర్ కండీషన్, కార్లు ఇన్ని సదుపాయాలు మన అడ్మినిస్ట్రేషన్‌లో జరుగుతున్నవి. కాబట్టి ఇందులో మన జడ్జిన్ హ్యాండీ క్యాప్ అని అందరికీ తెలుసు. ప్రజలలో వెళ్ళడానికి వీలులేదు. ఎవ్వరినీ అడుక్కోడానికి వీలులేదు. వాళ్లు ఎలూఫ్‌గా వుండాలి. ఎందుచేతంటే న్యాయం చేస్తారని వాళ్ళకు రక్షణ యిచ్చే సొసైటీలు ఏ సెక్షన్‌లో లేవు. ప్రభుత్వం కూడా రాదు. కాబట్టి ఒక రకంగా కృంగి కృశించిపోతున్నారు. ఇందులో ముఖ్యంగా చేయవలసింది కోర్టు బిల్డింగ్‌లను ఇంప్రూవ్ చేయాలి. జడ్జిస్‌కు చేంబర్స్ ఇంప్రూవ్ చేయాలి. లైబ్రరీస్ చూస్తే చాలా దారుణమైన పరిస్థితులలో వున్నవి. ఇవి బార్ రూమ్స్ అని చెప్పడానికి వీలులేదు. దాదాపుగా మా ప్లీడర్స్ అంతా చెట్లక్రింద వుండవలసిన పరిస్థితి వస్తుంది. వాళ్ళకు బార్‌రూమ్స్‌కూడా లేవు. మొట్టమొదటినుంచి జడ్జెస్‌కు ఇళ్లు గురించి పెద్ద ప్రాబ్లమ్‌గా వుంది. వాళ్ళకు ప్రత్యేకంగా క్వార్టర్స్ కట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇప్పుడు గవర్నమెంటు వారు కొన్ని క్వార్టర్స్ కట్టిస్తున్నారు. పెన్షన్యావాళ్ళ ఆదాయం మీద ఆధారపడి ఈ లీగల్ ఆఫీసర్స్‌కు వాటిని అలాట్ చేస్తున్నారు. వాళ్ళకు ప్రత్యేకమైన క్వార్టర్స్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడవలసి వస్తున్నది. అది వెంటనే చేయవలసిన అవసరం వున్నది. పైగా ఇప్పుడు ఈ పెద్ద కోర్టులను మనం ఇచ్చాము. ఇవ్వాళనికూడా ప్రయత్నము చేస్తున్నాము

